fb.com/vaartha
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
రాజమహేంద్రవరం
16-3-2024 శనివారం
సంపుటి: 30 సంచిక: 45
పేజీలు: 12 వెల: 6.50
epaper.vaartha.com WWW.VAARTHA.COM
Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

## ఇంధన, పారిశ్రామిక రంగాలలో ఏపికి
# జాతీయ గుర్తింపు



### విద్యుత్ పంపిణీలో తగ్గిన నష్టాలు
### విశాఖ జిఐసితో రూ.13.11లక్షల కోట్ల పెట్టుబడులు
### విశాఖలో ఇన్ఫోసిస్ అభివృద్ధి కేంద్రం
### ఐటిలో భారీగా పెట్టుబడులు: సిఎం జగన్

**విజయవాడ, మార్చి15,ప్రభాతవార్త:** ఇంధన, పారిశ్రామిక రంగాల్లో గత అయిదేళ్ళ కాలంలో ఆంధ్రప్రదేశ్ జాతీయస్థాయిలో గుర్తింపు పొందే దిశలో కార్యచరణ చేపట్టిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.విద్యుత్తు ప్రసార, పంపిణీ నష్టాలు గణనీయంగా తగ్గాయని వివరించారు.2019లో తాము అధికారాన్ని చేపట్టిన దగ్గర నుంచి ఇప్పటి వరకు 311కిపైగా భారీ పరిశ్రమలు స్థాపించి 1.30లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో ఇంధన రంగం,పారిశ్రామిక రంగాల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు,భవిష్యత్తు కార్యచరణ తదితరంశాలపై సీఎం జగన్ ఉన్నత అధికార యంత్రాంగంతో ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ సుస్థిర భవిష్యత్తు కోసం హరిత శక్తి ఉత్పత్తిని ప్రోత్స హించడం కోసం తమ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునరుత్పాదక ఇంధన ఎగుమతి విధానం- 2020, ఎపీ పంప్డ్ స్టోరేజీ ప్రమోషన్ పాలసీ-2022,ఎపీ హరితశక్తి,హరిత అమ్మోనియా ప్రమోషన్ పాలసీ-2023లను ప్రకటించింది.వీటి ద్వారా విద్యుత్తు ఉత్పాదక శక్తిని గణనీయంగా పెంచడానికి వీలు లభిం చిందన్నారు. పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టు కోసం అనుకూల ప్రదేశాలను గుర్తించడంలో.మన రాష్ట్రంలో దేశంలోనే ముందంజన ఉందన్నారు.ఆర్ధికాభివృద్ధి కీలక సూచిక అయిన విద్యుత్తు తలసరి వినియోగం 2019-20ఆర్ధిక సంవత్సరంలో 1,203 యూనిట్లు ఉండగా.డిసెంబర్ 2023 నాటికి 1400లకు పెరిగింది.విద్యుత్తు ప్రసార,పంపిణీ నష్టాలు 13శాతం నుండి 9.27 శాతానికి తగ్గాయన్నారు. మన రాష్ట్రంలో విద్యుత్తు గ్రిడ్‌ను మరింత సమర్ధవం తంగా నిర్వహించేందుకు మా ప్రభుత్వం వినియోగదారులకు ఎలాం టి అదనపు ఖర్చులేకుండా స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు.యూనిట్ కేవలం రూ.2.49ల ఆకర్షణీయమైన రేటుతో సంవత్సరానికి 7వేల మెగావాట్ల విద్యుత్తు తయారీ కోసం సోలార్ఎనర్జీ కార్పోరేషన్ >>2

## ఎన్నికల బాండ్ల పథకం అతిపెద్ద కుంభకోణం: మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ, మార్చి 15:** ఎన్నికల సంఘం బయటపెట్టిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలు బిజెపి అనుసరిస్తోన్న అవినీతి వ్యూహాలను బహిర్గతం చేస్తున్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. స్వతంత్ర భారతంలో ఇది అతిపెద్ద కుంభకోణమని, దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందంతో విచారణ చేయించాలని డిమాండ్ చేసింది. అప్పటివరకు కాషాయ పార్టీకి చెందిన బ్యాంక్ ఖాతాలను నిలిపివేయాలని పేర్కొంది. రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబాల్ స్పందిస్తూ ఎన్నికల బాండ్ల ముసుగులో చోటుచేసుకున్న అవినీతి కార్యకలాపాలపై న్యాయస్థానం నియమించిన అధికారులతో విచారణ జరిపించాలన్నారు. అవినీతికి పాల్పడం, పాల్పడనివ్వం అని ప్రధాని చెబుతారు. కానీ ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి నిధులను ఎలా సేకరిస్తోందనే విషయం సుప్రీంకోర్టు బయటపెట్టింది. బిజెపి 50 శాతం విరాళాలు పొందగా, కాంగ్రెస్‌కు 11 శాతం వచ్చినట్లు ఎస్‌బిఐ ఇచ్చిన సమాచారంతో వెల్లడయింది. బడా వ్యాపారవేత్తలు అంత మొత్తంలో ఆ పార్టీకి నిధులు ఎలా సమకూర్చారు? విరాళాలు ఇచ్చిన వారిలో ఎక్కువగా ఇడి, ఐటిల దాడులను ఎదుర్కొన్నవారే అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే పేర్కొన్నారు. కాంగ్రెస్ బ్యాంక్ ఖాతాలను నిలిపివేయడాన్ని ప్రస్తావిస్తూ ఎన్నికలకు తాము ఎలా వెళ్లాలని ప్రశ్నించారు. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపి రూ.కోట్లు సేకరించిందని, వారికిరూ.6000కోట్లువిరాళంగారావడం అనుమానాలను రేకెత్తిస్తోందన్నారు.








శుక్రవారం అమరావతిలో సీఎం జగన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ముద్రగడ పద్మనాభం

# వైఎస్సార్సీలో చేరిన ముద్రగడ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:** సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి,కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం మజిలీ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముద్రగడను సాదరంగా ఆహ్వానించి,కండువా కప్పి తమ పార్టీలోకిఆహ్వానించారు.ముద్రగడ తనయుడు గిరి కూడా తండ్రితో పాటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు,ముద్రగడ తమ పార్టీలోకి రావడం పట్ల సీఎం జగన్ సంతోషాన్ని వ్యక్తం చేసారు.ఆయన రాజకీయ అనుభవం పార్టీకి ఎంతో అవసరమన్నారు,ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.ఎన్నికల్లో జగన్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.పార్టీనేత ఆదేశాలకు అనుగుణంగా అడుగులు వేస్తానన్నారు.రాజకీయాలు,సామాజిక వర్గాలకతీతంగా సీఎం జగన్ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను వర్తింపచేయడం ప్రశంసనీయమన్నారు.ఆయన కృషిలో తాను భాగస్వామినవుతానన్నారు.ప్రజలందరి సంక్షేమాన్ని కాంక్షించే సీఎం జగన్ మనకుండటం ప్రజల అదృష్టమన్నారు.తాను ఏ నిర్ణయమైన ఆలోచించి తీసుకుంటానన్నారు.తనకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాలన్పించిందన్నారు. కాపులకు మంచి జరగాలంటే ఈ పార్టీ వలనే సాధ్యమన్నారు.కాపుల సమగ్రాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని వైకాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు.గత కొద్ది నెలలుగా ముద్రగడ ఏ పార్టీలోకి వెళ్తారనే చర్చ ఏపీలో ఉత్కంఠగా సాగింది.మొదట ఆయన జనసేనలో చేరతారని భావించినా,ఆయన ఆ పార్టీలో చేరడం లేదని స్పష్టం చేసారు.అనంతర రాజకీయ పరిణామాల్లో ముద్రగడ వైకాంగ్రెస్ పార్టీలో చేరతానని స్పష్టం చేసారు.గురువారమే వాస్తవానికి ఆయన భారీ ర్యాలీగా బయలుదేరి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీలో చేరతానని ప్రకటించారు.ర్యాలీకి తగిన అనుమతులు లభించడం కష్టమనే భావనతో ఆయన ఒక్కడినే వచ్చి సీఎం జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరతానని ప్రకటించారు.అన్నట్లుగానే నేడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.సీఎం జగన్‌కు తాను పార్టీలో చేరడానికి ముందు ముద్రగడ పుష్పగుచ్ఛాన్ని ఇచ్చి అభినందించారు. ఈ చేరిక కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రాంతీయ సమన్వయకర్త ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జ్ కురసాల కన్నబాబు,ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముద్రగడను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల రంగంలో దింపుతుందా,ఇతర పార్టీ కార్యక్రమాలకు వినియోగించుకుంటుందో స్పష్టత రావాల్సి ఉందన్నారు.ఇప్పటికే సీఎం అవకాశం ఇస్తే ఎన్నికల బరిలో దిగుతానని స్పష్టం చేసారు.

# ఎపికి జాతీయ గుర్తింపు

>> ఆఫ్ ఇండియాతో మన రాష్ట్రం ఒప్పందం కుదుర్చుకుంది.కృష్ణపట్టణంలోని దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్‌స్టేషన్‌లోని 800 మెగావాట్ల 2వ దశ యూనిట్‌ని,ఇబ్రహీంపట్టణంలోని నార్ల తాతారావు థర్మల్ పవర్ స్టేషన్‌లోని 800ల మెగావాట్ల 5వదశ యూనిట్‌ని స్టేషన్‌కి అంకితమిచ్చినట్లు తెలిపారు.పారిశ్రామికంగా మనం అనుహ్యంగా పలు దేశ,విదేశాల కంపెనీల ఒప్పందాలు కుదుర్చుకున్నాం,వందల సంఖ్యలో మెగా పరిశ్రమలు అందుబాటులోకి వచ్చాయన్నారు. మార్చి 2023 లో జరిగిన ప్రపంచపెట్టుబడిదారుల సదస్సు ఫలితంగా రూ.13.11లక్షల కోట్లు విలువైన పెట్టుబడుల రాష్ట్రానికి రాబోతున్నాయి.ఇందుకుగాను 386 ఒప్పందాలు జరిగాయన్నారు. తద్వారా 6.7లక్షల మందికి అదనపు ఉద్యోగాలు లభిస్తాయి.2019 నుండి 2003 వరకు, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఏక గవాక్ష విధానం ద్వారా 56,645 దరఖాస్తులు స్వీకరించబడగా, వాటిలో 54,292 దరఖాస్తులు అంటే 98.83శాతం నిర్దిశసమయంలో ఆమోదించ బడ్డాయన్నారు.వీటితో పాటు సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు రూ.5995కోట్లు పెట్టుబడితో ఉత్పత్తులను మొదలుపెట్టడం జరిగిందన్నారు. దీనివలన 13,67,618 మందికిఉపాధి లభించిందన్నారు.ఎంఎస్ఎంఇలకు పలుపారిశ్రామిక ప్రోత్సాహక ప్యాకేజిని పొడిగించడం జరిగిందన్నారు.సూక్ష్మ,చిన్న పారిశ్రామిక వేత్తల క్లస్టర్ల అభివృద్ధి కార్యక్రమం క్రింద 55కొత్త క్లస్టర్ గుర్తించబడ్డాయి.ఈ పథకం ద్వారా 37,400 మందికి ఉపాధి అవకాశాలతో పాటు 6సాధారణ సౌకర్య కేంద్రాలకు(కామన్ ఫెసిలిటీస్ సెంటర్) కేంద్ర ప్రభుత్వం యొక్క తుది ఆమోదంలభించిందన్నారు. మూడు మౌలికసదుపాయాల అభివృద్ధిప్రాజెక్టులు పూర్తయ్యాయి. 15,144 మందికి ఉపాధికల్పనా సామర్థ్యాన్ని కలిగిన మరో18ప్రాజెక్టులు ప్రస్తుతం అమలు దశలో ఉన్నాయన్నారు. సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు సహా పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించడంకోసం విశాఖ-చెన్నయ్ పారిశ్రామిక కారిడార్‌లవంటి ప్రధాన పారిశ్రామిక కారిడార్ ప్రాజెక్టులను త్వరితగతిన అభివృద్ధిచేయడానికి ప్రభుత్వంపనిచేస్తోంది.పెట్టుబడులను ప్రోత్సహించడానికి ఏపీ సమాచార సాంకేతికపాలసీ 202-24,ఆంధ్రప్రదేశ్ ఎల్రక్టానిక్ 2021-24పాలసీ అమలు చేస్తున్నామన్నారు.

## వలంటీర్లను సత్కరించడం చట్టవిరుద్ధం కాదు..

### పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:**వలంటీర్ల సేవలను సీఎం జగన్ కొనియాడటం వారిని సత్కరించడం.ఆ సందర్భంలో చేసిన ప్రసంగం చట్టవిరుద్ధమంటూ దాఖలైన ఒక పిల్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. ముఖ్యమంత్రి తన ప్రసంగంలో గత ప్రభుత్వంలో ఏర్పాటైన జన్మభూమి కమిటీలతో ప్రస్తుతం తెచ్చిన వాలంటీర్ వ్యవస్థను పోల్చడాన్ని తాము ఎలా తప్పుపట్టగలమని హైకోర్టు ప్రశ్నించింది. పల్నాడు జిల్లాలో ఇటీవల నిర్వహించిన గ్రామ,వార్డు వాలంటీర్ల అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రతిపక్షనేత చంద్రబాబును విమర్శిస్తూ ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాన్ని చట్టవిరుద్ధమని ప్రకటించాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్‌ను) ఏపీ హైకోర్టు కొట్టేసింది. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని చట్టవిరుద్ధంగా ప్రకటించమేమిటని ప్రశ్నించింది. వాలంటీర్ వ్యవస్థను జన్మభూమి కమిటీలతో పోల్చకూడదని లేదంటారా? మంచి చేసిన వాళ్లను సన్మానించకూడదా అని ప్రశ్నించింది. ఈ కార్యక్రమానికి ఖర్చు చేసిన సొమ్మును ముఖ్యమంత్రి నుంచి వసూలు చేయాలని ఎలా కోరుతారని తీవ్రంగా మండిపడింది. వాలంటీర్ల వ్యవస్థను ఎన్నికల్లో పాలుపంచుకోవాలా?వద్దా అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయించాలన్నారు. ఆ పని కోర్టుది కాదని హైకోర్టు స్పష్టంచేసింది.అందులో జోక్యం చేసుకోలేమని చెప్పింది. వాలంటీర్ల ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిందని సీఈసీ తరపు న్యాయవాది అవినాష్‌దేశాయ్ హైకోర్టుకు తెలిపారు.పోలింగ్ ఏజెంట్లుగా కూడా వ్యవహరించడానికి వీలు లేదని చెప్పినట్లు చెప్పారు. ఈ విషయంలో స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. వాలంటీర్ల విషయంలో ఈసీ స్పష్టమైన నిర్ణయం తీసు కున్నందున ఈ వ్యాజ్యంలో విచారించడానికి ఏమీ లేదని పిల్‌ను హైకోర్టు కొట్టివేసింది.

# ఇప్పటికీ మారని డిఎంకె: ప్రధాని మోడీ ఆగ్రహం

**చెన్నై, మార్చి 15:** తమిళనాడుకు డిఎంకె, కాంగ్రెస్ ఇండియా కూటమి ఎప్పటికీ అభివృద్ధి చెందిన రాష్ట్రంగా మార్చలేవని కన్యాకుమారిలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. మహిళలతో ఎలా అనుచితంగా ప్రవర్తించాలో కాంగ్రెస్, డిఎంకెలకు మాత్రమే తెలుసు. డిఎంకె మహిళల పేరుతో రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. జయలలితకు డిఎంకె నేతలు ఏంచేశారో అందరికీ గుర్తుంది. మహిళల పట్ల వారి వైఖరి ఇప్పటికీ అలాగే ఉంది. తమిళనాడులో మహిళలపై నేరాలు పెరిగాయి. మేము పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చినప్పుడు కాంగ్రెస్, డిఎంకె మద్దతు ఇవ్వలేదు. తమిళనాడు ఓడరేవు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని తెలిపారు. మా ప్రభుత్వం మత్స్యకారుల సం క్షేమం కోసం కూడా కృషి చేస్తోంది. ఆధునిక ఫిషింగ్ బోట్‌లకు ఆర్థిక సహాయం అందించడం నుంచి వాటిని కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకం పరిధిలోకి తీసుకురావడం వరకు మేము వారి సంరక్షణను తీసుకున్నామని మోడీ వెల్లడించారు.




శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు

# ఏపిపిఎస్సీ అక్రమాల్లో జగనే తొలి ముద్దాయి

ప్రతిష్టాత్మక సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు

హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలి?

సవాంగ్, సీతారామాంజనేయులు, ధనుంజయ్‌రెడ్డిపై విచారణ చేపట్టాలి

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో చంద్రబాబు ఆగ్రహం

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీపీఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ముద్దాయి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ఆరోపించారు. ప్రతిష్టాత్మక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లోని అక్రమాలతో విద్యార్థుల కలలను ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడినదేకాకుండా, హైకోర్టుకు తప్పుడు అఫిడవిట్ ఇచ్చిన అధికారులను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీపీఎస్సీ గౌతమ్ సవాంగ్,సీతారామాంజనేయులుతో పాటు, ధనుంజయ్‌రెడ్డి పైనా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై సిబిఐ విచారణ చేయాలన్నారు. ఏపీపీఎస్సీలోని అక్రమాలపై ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. ఏపీపీఎస్సీలో చోటుచేసుకున్న అక్రమాలపై 5కోట్ల మంది ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. దుర్మార్గుల పాలనలో ఎంత బరితెగింపు ఉంటుందో ఇదొక ఉదాహరణ అని అన్నారు. రాష్ట్ర యువతకు జరుగుతున్న అన్యాయం చూస్తుంటే బాధ, ఆవేదన కలుగుతున్నాయని చంద్రబాబు వ్యాఖ్యానించారు. యువత ఆశలు చంపి, జీవితాలను నాశం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి దుర్మార్గులను ఏండేసినా తప్పులేదన్నారు. తెలియక తప్పు చేస్తే..క్షమించవచ్చని, కానీ కావాలని యువత గొంతు నులిమే క్రూర మృగాలను క్షమించకూడదన్నారు.పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఎంపికై ప్రజలకు సేవా చేయాలన్నది కొందరి కల అని అన్నారు. పేదరిక వ్యవస్థ నిర్మూలన కోసం పనిచేయాలననది వారి ఆలోచన, అన్నిశాఖలకు సంబంధించిన ముఖ్యమైన పోస్టులు, ఇక్కడ నియామకాలు చేస్తారని, ఏపీపీఎస్సీ చైర్మన్‌గా నియామించదగినది నీతి, నిజాయితీ, సమర్థత ఉన్న వారిలో తీసుకుంటామని చెప్పారు.. నియామకాల్లో రాజీ పడితే బోర్డు నాశనం అవుతుందని అన్నారు.. నాడుచైర్మన్‌గా ఉన్న ఉదయ్‌భాస్కర్ ఎవరో కూడా నాకు తెలిదని, సమర్థులు ఎవరో వెదగట్టి మంచి వ్యక్తిని తీసుకున్నామని చంద్రబాబు గుర్తుచేశారు.

**వైసిపి కార్యాలయంలో ఏపిపిఎస్సీ:** గౌతమ్ సవాంగ్... ఒక టెయింటెడ్ క్యారెక్టర్ అధికారి అని, నాడు రాజధాని ప్రాంతానికి నేను వెళ్తుంటే నాపై రాళ్లు, చెప్పులు వేయించారని అన్నారు. కోపంతో కొందరు వచ్చి నిరసన తెలిపారు అని చెప్పిన దుర్మార్గుడు ఈ గౌతమ్ సవాంగ్ అని ఒక డిజిపి స్థాయిగా నాడు అనే మాటేనా ఇది అని అన్నారు. డిజిగా తప్పించాక ఏపిపిఎస్సీ చైర్మన్‌గా నియామించబడ్డారని తెలిపారు. ఏపిపిఎస్సీని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారని అన్నారు. . ఇది వైసిపి కార్యాలయమా? జీవి సుధాకర్‌రెడ్డి అనంతపురం జిల్లాకుచెందిన వైకాపానేత, జగన్ తాత రాజారెడ్డి అన్న ప్రభుదాస్ మనుమడు సుధీర్ అని అన్నారు. ఇతనే అక్రమాలకు సూత్రధారి అని చెప్పారు.

గౌతమ్ సవాంగ్ వచ్చాక.. 2021 డిసెంబర్ , 2022 ఫిబ్రవరిలో జరిగిన మాన్యువల్ వాల్యూయేషన్ ఫలితాలుతొక్కిపెట్టి, నచ్చిన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నారని అన్నారు. మొదటిసారి చేసిన వాల్యూయేషన్ వివరాలు దాచిపెట్టి, రెండోసారి వాల్యుయేషన్ చేయాలని గౌతమ్‌సవాంగ్ ప్రభుత్వానికి రిక మెండ్ చేశారని అన్నారు. ఇది ఏపిపిఎస్సీ రూల్ నెంబర్ 3(9)కి వ్యతిరేకం అన్నారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:15/03/24

DAY - SINGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 269371
2nd Prize Rs.7000/- 33054
3rd Prize Rs.3500/-
03971 06481 07949 10983 29268
30741 30947 40349 49572 89853
4th Prize Rs.200/-
2661 3321 4220 4245 4890 5356 6823
8342 8894 9099
5th Prize Rs.100/-
0634 0663 0750 0934 2379 4066 5352
8619 8962 9110
6th Prize Rs.50/-
0071 1372 2372 4169 5381 7203 8474
0205 1429 2500 4221 5854 7288 8537
0232 1435 2514 4307 5934 7464 8688
0297 1484 2538 4319 6015 7468 9112
0619 1514 3418 4357 6196 7492 9161
0633 1541 3478 4367 6414 7616 9327
0650 1660 3488 4501 6473 7645 9500
0667 1663 3563 4735 6510 7674 9654
0672 1688 3565 4810 6656 7822 9872
0728 1698 3572 4818 6777 7829 9996
0781 1719 3711 4850 6956 7918
0782 1793 3842 4868 6971 8166
0888 1910 4042 4893 7092 8359
0943 2082 4050 5171 7126 8399
1063 2114 4127 5269 7194 8409

DAY - KUIL SERIES Dr No:230
1st Prize Rs.100000/- 664712
2nd Prize Rs.7000/- 97067
3rd Prize Rs.3500/-
07848 21232 34227 36122 38711
48045 71573 81441 87494 88916
4th Prize Rs.200/-
0686 1148 1486 2918 3306 3906 5773
8975 9147 9303
5th Prize Rs.100/-
0484 1056 1473 2226 3640 3844 6564
6596 7050 7425
6th Prize Rs.50/-
0297 1436 4136 5478 6908 7790 9502
0335 1562 4223 5688 6941 7904 9515
0423 1710 4287 5910 6949 8474 9534
0535 1965 4355 6302 7071 8591 9538
0674 2320 4467 6326 7077 8593 9595
0804 2532 4473 6364 7094 8608 9682
0891 2549 4521 6402 7182 8738 9704
0952 2969 4581 6520 7344 8772 9887
1034 3045 4585 6658 7395 8831 9920
1111 3087 4669 6664 7514 8833 9955
1119 3113 4741 6745 7545 8849
1171 3780 4823 6756 7605 9162
1229 3897 4904 6826 7608 9227
1310 4028 4906 6837 7714 9294
1333 4067 5154 6888 7772 9327

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:15/03/24

DAY - ROSA SERIES Dr No:230
1st Prize Rs.100000/- 728647
2nd Prize Rs.7000/- 50560
3rd Prize Rs.3500/-
35647 36884 42628 46274 47731
68351 71820 80938 92827 96058
4th Prize Rs.200/-
1673 3231 3681 4769 6236 7159 7758
8289 9563 9787
5th Prize Rs.100/-
0048 2108 2709 3953 4426 5832 5873
6407 8342 8744
6th Prize Rs.50/-
0083 1914 3926 5215 6326 7599 8719
0113 2121 3968 5219 6357 7671 8833
0143 2207 4006 5422 6390 7704 8880
0288 2352 4040 5481 6772 7723 9218
0346 2354 4047 5597 6802 7779 9270
0424 2358 4059 5598 6860 7782 9294
0630 2673 4289 5651 6913 7851 9548
0659 2898 4324 5736 6958 7934 9561
0709 3484 4329 5942 6974 7952 9953
0845 3486 4450 5956 7085 8179 9959
0977 3602 4857 5957 7089 8250
1210 3694 4946 5985 7388 8354
1244 3762 5074 6015 7515 8412
1269 3901 5092 6244 7556 8575
1894 3917 5158 6270 7582 8598

DAY - DEAR SERIES Dr No:230
1st Prize Rs.100000/- 485469
2nd Prize Rs.7000/- 23683
3rd Prize Rs.3500/-
08796 24170 27437 29706 62013
64067 66235 79172 87898 89852
4th Prize Rs.200/-
0318 1112 3234 3380 3581 3839 4638
6701 7864 8219
5th Prize Rs.100/-
0597 0674 3052 3377 5686 6332 8306
8316 9320 9539
6th Prize Rs.50/-
0081 0979 2406 4364 6571 8149 9474
0111 1108 2571 4781 6589 8157 9552
0163 1154 2590 4824 6604 8192 9592
0224 1317 2769 5033 6650 8199 9650
0265 1332 2836 5065 6695 8231 9742
0313 1407 2856 5324 6977 8336 9818
0379 1436 2922 5421 7406 8447 9834
0407 1447 3039 5601 7477 8458 9850
0410 1504 3112 5653 7592 8893 9945
0492 1839 3197 5682 7621 8911 9949
0740 2077 3304 5709 7743 9129
0780 2086 3378 5777 7854 9180
0842 2249 3474 5807 7969 9249
0845 2294 3714 6403 7992 9376
0885 2378 3840 6561 8134 9440

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:15/03/24

DAY - THANGAM SERIES Dr No:230
1st Prize Rs.100000/- 138318
2nd Prize Rs.7000/- 63951
3rd Prize Rs.3500/-
10672 11755 32483 37303 54297
54629 65341 71113 81179 98838
4th Prize Rs.200/-
1436 2467 3453 3976 4039 5298 5625
7122 7280 8974
5th Prize Rs.100/-
0225 0602 0804 2615 3058 3821 4179
5176 5204 6253
6th Prize Rs.50/-
0148 1150 2391 4502 6061 7794 9187
0168 1280 2696 4537 6164 7982 9203
0280 1539 2989 4604 6223 8124 9315
0415 1592 3106 4628 6515 8319 9326
0481 1638 3193 4809 6772 8373 9520
0487 1687 3367 4835 6784 8459 9721
0496 1706 3401 4861 6791 8639 9757
0661 1793 3568 4914 6832 8790 9858
0670 2018 3571 5071 7039 8836 9864
0818 2081 3583 5101 7075 8911 9943
0866 2119 3738 5394 7235 8913
0962 2172 4028 5446 7321 8921
0997 2259 4080 5611 7358 8988
1049 2364 4305 5795 7517 9069
1086 2375 4479 5892 7553 9078

DAY - VAIRAM SERIES Dr No:89
1st Prize Rs.50000/- 396566
2nd Prize Rs.7000/- 63411
3rd Prize Rs.3500/-
04259 26199 33607 36725 44914
51425 55210 68928 91325 95816
4th Prize Rs.200/-
0753 3068 3506 3773 4740 7228 7470
7739 8325 9965
5th Prize Rs.100/-
0435 2134 2321 4554 4637 5078 5324
8198 8890 9397
6th Prize Rs.50/-
0043 1969 3586 5019 7107 8285 9612
0264 2168 3760 5156 7236 8588 9622
0690 2205 3761 5256 7285 8673 9628
0735 2495 3832 5362 7308 8826 9665
0743 2636 3897 5446 7523 8834 9751
0886 2837 3923 5904 7531 8839 9791
1020 2880 4078 6012 7555 9013 9799
1060 2883 4194 6104 7610 9187 9840
1207 3101 4256 6244 7733 9271 9910
1298 3122 4261 6329 7746 9366 9972
1449 3154 4438 6377 7778 9396
1640 3242 4683 6567 7933 9487
1670 3267 4782 6933 8046 9488
1743 3459 4933 6987 8248 9497
1942 3562 4975 7059 8278 9547

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:15/03/24

DAY - NALLANERAM SERIES Dr No:230
1st Prize Rs.50000/- 514263
2nd Prize Rs.7000/- 00281
3rd Prize Rs.3500/-
14193 14375 39767 43777 55939
63956 69201 77739 81341 84673
4th Prize Rs.200/-
0150 0594 1563 1659 2859 3197 3955
5240 8533 8996
5th Prize Rs.100/-
0072 3593 3642 4146 4675 4751 5823
7110 7278 9271
6th Prize Rs.50/-
0116 2199 3687 5060 6108 7454 8668
0132 2366 3695 5199 6240 7456 8801
0362 2474 3726 5212 6310 7494 8851
0468 2545 3793 5234 6520 7508 8916
0474 2557 3825 5261 6547 7614 9063
0501 2649 3833 5342 6746 7793 9103
0675 2863 3928 5441 6754 7879 9260
1045 2936 3945 5476 6882 7926 9269
1093 3019 3999 5692 7030 8060 9592
1368 3023 4093 5818 7099 8160 9922
1611 3062 4160 5943 7331 8337
1739 3310 4190 5994 7340 8473
1840 3332 4194 6049 7359 8537
1842 3337 4509 6069 7361 8540
1843 3555 4868 6078 7383 8559

DAY - MANI SERIES Dr No:89
1st Prize Rs.50000/- 952785
2nd Prize Rs.7000/- 50668
3rd Prize Rs.3500/-
10125 10723 30136 34054 39028
45561 51291 58470 74445 90548
4th Prize Rs.200/-
1194 2381 3988 7196 7546 7637 7997
8246 8391 9157
5th Prize Rs.100/-
1673 3303 5888 5906 6479 6715 7506
8929 9762 9907
6th Prize Rs.50/-
0088 0983 2122 3672 5910 7430 8722
0110 1015 2194 3799 6009 7452 8801
0193 1058 2350 4021 6541 7490 8811
0234 1238 2602 4080 6583 7508 8846
0291 1311 2775 4250 6596 7531 8856
0326 1366 2782 4345 6726 7700 8895
0460 1402 3047 4384 6924 7925 8991
0603 1429 3087 4407 6961 7926 9235
0666 1469 3142 4877 7046 7932 9310
0704 1630 3182 5305 7190 7936 9824
0735 1828 3348 5308 7222 8227
0736 1852 3392 5544 7234 8288
0789 1885 3411 5591 7266 8372
0850 2114 3555 5679 7275 8409
0862 2117 3624 5899 7323 8712

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:15/03/24

DAY - KUMARAN SERIES Dr No:230
1st Prize Rs.50000/- 823864
2nd Prize Rs.7000/- 47318
3rd Prize Rs.3500/-
00000 06678 14648 23551 24343
55645 63034 74332 83073 88796
4th Prize Rs.200/-
0844 1011 1533 3174 5931 6286 7113
7301 7442 9622
5th Prize Rs.100/-
1227 2341 2914 4632 4860 5997 6510
8253 9103 9751
6th Prize Rs.50/-
0163 1588 3355 5060 6649 7855 9122
0527 1736 3531 5090 6662 7870 9290
0606 2017 3583 5190 6727 7928 9318
0737 2039 3663 5252 6799 8079 9377
0781 2047 3820 5269 7175 8255 9393
0782 2154 3831 5288 7230 8273 9605
0800 2591 3914 5376 7350 8416 9667
0814 2606 4207 5387 7385 8468 9673
0950 2612 4245 5426 7421 8507 9708
1010 2748 4661 5701 7433 8651 9982
1112 2765 4796 5705 7448 8672
1126 2770 4855 5793 7580 8813
1295 2806 4942 6082 7612 8913
1359 2929 4996 6097 7630 8921
1566 3349 5034 6302 7854 9085

DAY - VISHNU SERIES Dr No:230
1st Prize Rs.50000/- 738748
2nd Prize Rs.7000/- 62903
3rd Prize Rs.3500/-
02378 02931 04116 07246 12294
22896 42224 55931 58728 93606
4th Prize Rs.200/-
1381 1510 1653 3160 3974 4463 4529
5569 7337 7459
5th Prize Rs.100/-
2555 4896 4897 4954 5633 7285 8130
8267 9058 9659
6th Prize Rs.50/-
0077 1243 2603 3527 5269 7309 8820
0192 1506 2634 3578 5380 7416 8822
0286 1525 2648 3593 5424 7443 8960
0677 1650 2668 3765 6207 7475 9066
0699 1897 2699 3894 6338 7555 9118
0715 1995 3007 4111 6363 7684 9194
0727 2059 3072 4173 6372 7746 9197
0775 2231 3089 4237 6483 7911 9232
0792 2247 3108 4391 6584 8057 9507
0837 2263 3129 4470 6787 8159 9668
0961 2304 3165 4875 7091 8315
1025 2369 3277 5067 7151 8388
1041 2373 3333 5127 7162 8396
1092 2416 3341 5133 7222 8399
1123 2581 3502 5196 7296 8412

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:15/03/24

SWARNALAXMI SERIES Dr No:230
1st Prize Rs.50000/- 929509
2nd Prize Rs.7000/- 53802
3rd Prize Rs.3500/-
18842 29765 31359 42683 53271
64399 75973 86470 97264 97507
4th Prize Rs.200/-
0367 1601 2807 3070 4917 6603 7214
7603 8185 8486
5th Prize Rs.100/-
1253 1589 2476 2584 2896 4134 5208
6124 8743 9626
6th Prize Rs.50/-
0386 1780 3118 4494 5831 7082 8560
0417 1862 3205 4562 5840 7142 9184
0432 1967 3314 4767 5860 7166 9264
0467 1993 3381 4847 5887 7316 9320
0822 2077 3393 5028 6176 7429 9453
0836 2233 3764 5185 6326 7482 9454
0873 2294 3781 5225 6521 7640 9528
0903 2387 3849 5271 6575 7885 9588
0935 2512 3860 5303 6727 7891 9836
1030 2540 3909 5333 6749 7897 9933
1255 2687 3921 5533 6814 8095
1441 2859 3973 5561 6820 8175
1563 2881 4302 5625 6873 8200
1703 2916 4421 5699 6962 8339
1740 3044 4472 5734 7077 8505

DAY - LION SERIES Dr No:89
1st Prize Rs.50000/- 728950
2nd Prize Rs.7000/- 96231
3rd Prize Rs.3500/-
17190 17810 28260 39520 41500
52758 63214 74171 85489 96793
4th Prize Rs.200/-
1705 1847 2523 2549 3397 5389 5509
6622 8791 9041
5th Prize Rs.100/-
1489 1929 3468 3603 3605 3913 4415
4453 4582 9898
6th Prize Rs.50/-
0042 1471 2450 3170 4490 6280 8406
0120 1661 2497 3279 4561 6475 8450
0132 1683 2563 3284 4571 6524 8589
0282 1689 2683 3300 4724 6536 8974
0297 1695 2737 3363 4743 6584 9238
0309 1892 2772 3515 4776 6939 9348
0370 1984 2835 3656 4828 7073 9395
0429 2033 2843 3780 4930 7285 9454
0444 2048 2923 3873 4972 7287 9571
0472 2230 3053 3986 5068 7604 9882
0714 2313 3061 4018 5386 8039
0725 2336 3064 4151 5404 8073
0767 2345 3116 4210 6045 8168
1103 2436 3157 4321 6097 8213
1139 2444 3163 4349 6256 8334

# ఏపిపిఎస్సిలో రూ.150 కోట్ల కుంభకోణం

## ప్రభుత్వంపై ధ్వజమెత్తిన టిడిపి నేత శ్రీరాం తాతయ్య

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతిపరుల పాలనలో ఏపిపిఎస్సి ఉద్యోగాలను సంతలో పశువులను అమ్మినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకుందని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బాధ్యత వహించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) డిమాండ్‌చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన కార్యాలయంలో టిడిపి నాయకులతో కలిసి రాజగోపాల్ మాట్లాడుతూ ఏపిపిఎస్సిలో భారీ ఎత్తున రూ.150 కోట్ల కుంభకోణం జరిగిందని విరుచుకుపడ్డారు. గ్రూప్ 1 మెయిన్స్‌లో జగన్మోహనరెడ్డి ప్రభుత్వ అక్రమాలు హైకోర్టులో బహిర్గతమయ్యాయన్నారు. ఒక్కొక్క డిప్యూటి కలెక్టర్ పోస్ట్ రూ.2.50 కోట్లు, ఒక్కో డిఎస్‌పి పోస్ట్ రూ.1.50 కోట్ల వంతున అమ్ముకున్నారని ఆరోపించారు. ఉద్యోగాలకు రేటుకట్టి జగన్‌రెడ్డి అండ్ కో బృందం అవినీతికి తెగబడ్డారని ధ్వజమెత్తారు. ఏపిపిఎస్సి గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణ, మూల్యాంకనంలో ప్రభుత్వ పెద్దల వైఫల్యాలు, కుట్రలకు నిరుద్యోగ యువత బలయ్యారని విచారం వ్యక్తంచేశారు. డిజిటల్ మూల్యాంకనం, మాన్యువల్ మూల్యాంకనం అంటూ మోసపూరిత చర్యలతో రాజకీయ మూల్యాంకనలకు పాల్పడ్డారన్నారు. తమ వారిని పోస్టింగ్స్‌లో కూర్చోబెట్టుకునేందుకు గ్రూప్ 1 పోస్టులను అమ్ముకుని అర్హులైన వారికి అన్యాయం చేశారన్నారు. ఏపిపిఎస్సిని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చి అక్రమాలకు తెగబడ్డారన్నారు. హైకోర్టును సైతం మూల్యాంకనం విషయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయటం విస్మయం కలిగిస్తుందన్నారు. అక్రమాల వెనుక ఉన్న సర్వీస్ కమిషన్ పెద్దల పాత్రను నిగ్గుతేల్చాని, సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు. ఏపిపిఎస్సి చైర్మన్‌గా ఉన్న గౌతమ్ సవాంగ్, సంస్థకార్యదర్శిగా పనిచేసిన మరో ఐపిఎస్ అధికారి సీతారామాంజనేయులపై కేసు నమోదుచేసి తక్షణమే సస్పెండ్ చేసి విచారణ జరుపాలన్నారు. సిబిఐ విచారణ జరిపితే అధికారులతోపాటు ఈ అవినీతిలో భాగస్వాములైన రాజకీయ పెద్దల బండారం కూడా బయటకు వస్తుందన్నారు. జాబ్ క్యాలెండర్ లేక, ప్రైవేట్ సెక్టార్‌లో ఉద్యోగాలు రాక తీవ్ర నిరాశలోవున్న యువత ఈ అక్రమాలతో పూర్తిగా నిస్పృహలోకి వెళ్ళే ప్రమాదం ఉందన్నారు. లక్షల మంది విద్యార్థులు ఏండ్ల తరబడి పడిన కష్టాన్ని వారి ఆశలను జగన్మోహనరెడ్డి ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. కాగా సమావేశంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, ఇర్రి నరసింహారావు, పెంటేల పూర్ణచంద్రరావు, సెట్యా, దుర్గా, గాలం శ్రీను, చిలుకూరి కార్తీక్, బసవయ్య, లోకల్ సాయి, తాళ్ళూరి వెంకటేష్, ప్రొద్దుటూరి నిహార్, శివ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు-225, మరో నలుగురు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:**భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 225 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా నలుగురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,32,321కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,97,726మంది కోలుకోగా 1078మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,517కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా,80,27,241మంది వరకు కోలుకున్నారు.1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది.అందులో 68,45,461మంది కోలుకున్నారు.72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది.అందులో 40,55,493మంది కోలుకున్నారు.40,398మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.అందులో 35,73,488మంది కోలుకున్నారు. 38,086మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,709మందికి కరోనా సోకింది.21,21,923మంది కోలుకున్నారు.23,722మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,27,493కి చేరింది.అందులో 21,05,898మంది కోలుకున్నారు. 21,558మంది మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో 20,41,816మందికి కరోనా సోకగా, అందులో 20,14,987మంది డిశ్చార్ అయ్యారు. 26,677 మంది మరణించారు.

## వారం - వర్జ్యం

తేది: 16-03-2024,శనివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్ల పక్షం
సప్తమి రా 9:39 , రోహిణి సా 4:05
వ,ఉ 08:06 -9:41, 2) రా 9:50-11:29,
దు:ఉ 06:24 - 08:00,
శుభసమయం ఉ.7:35-8:00,
రాహుకాలం - ఉ . 09:00-10:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:**గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.వస్త్ర వ్యాపారం బాగుంటాయి.

**వృషభ:**కోర్టు వ్యవహారాలు అనుకూలంగామారుతాయి.ప్రయోగాలు విజయవంతం అవుతాయి.

**మిథునం:**పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం:** దూరప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.వస్తు లాభం.

**సింహం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికిఅనుకూలంగా ఉంది. కొత్త పెట్టుబడులు లాభిస్తాయి.

**కన్య:** ముఖ్యమైన పనులలో ఎదురైనా ఆటంకాలు కొంత వరకు తగ్గుతాయి. వస్త్ర లాభం.

**తుల :** నూతన ప్రయత్నాలలో తొందరపాటు వద్దు. పొగడ్తలకు పొంగిపోవద్దు.

**వృశ్చికం:**భూవివాదాలు పరిష్కరించుకుంటారు. క్రయవిక్రయాలలో లాభాలు.

**ధనుస్సు:** బాధ్యతలు సమర్థవంతంగా నెరవేరుస్తారు.కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**మకరం :**.కొత్త గృహం,ఉద్యోగానికి అనుకూలమైన కాలం.ప్రయాణాలలో అసౌకర్యం.

**కుంభం:**కొత్త మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు. సూటిగా నడుచుకుంటారు.

**మీనం :**సోదరులతో ఏర్పడిన ఆస్తి వివాదాలు, పరిపరిష్కారమై లబ్ధి పొందుతారు. కార్య జయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్



ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేసి, పోలీసు వాహనాల్లో తరలిస్తున్న చిత్రం

## ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తం

### - అడ్డుకున్న పోలీసులు - టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత, విద్యార్థి సంఘ నేతల అరెస్టు - కృష్ణలంక పోలీసు స్టేషన్‌కు తరలింపు

**అమరావతి, మార్చి15, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 ఉద్యోగాల అవకతవకల్లో రూ.150 కోట్ల కుంభకోణాన్ని బయటపెట్టాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎంవి ప్రణవ్ గోపాల్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు ఆధ్వరనయంలో నిరుద్యోగ, విద్యార్థి సంఘాలు విజయవాలోని ఎపిపిఎస్సీ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం ముట్టడిని అడ్డుకున్న పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేసి విజయవాడ కృష్ణలంక పోలీసుస్టేషన్‌కు తరలించారు.. వైపిపి ప్రభుత్వం నిరుద్యోగులపాలిట శాపంలా మారిందని, జగన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు..పోలీసులు టిఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత నాయకుల మధ్య వాగ్వాదం, ఒకింత ఉద్రిక్తత చోటుచేసుకుంది.. ఎంవి ప్రణవ్ గోపాల్, శ్రీరాం చినబాబు టిడిపి శ్రేణులతో పోలీసులు ఒకింత దురుసుగా ప్రవర్తించారు. పైగా పోలీసులు వారిపై దాడిచేశారని ఖండించారు..ఈ తరుణంల పలువురు గాయపడ్డారు.

## టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైఎస్సార్సీ నేతలు

### - సాదరంగా ఆహ్వానించిన లోకేష్



శుక్రవారం లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన యర్రగొండపాలెం వైసిపి నేతలు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసిపి నేతలు టిడిపిలో చేశారు. శుక్రవారం ఉండవల్లిలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో వైసిపికిచెందిన పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు పార్టీలో చేరారు. వీరికి పసుపుకండువాలు కప్పి లోకేష్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉంచి, పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని లోకేష్ తెలిపారు.. యర్రగొండపాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమ వద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు. పార్టీలో చేరిన వారిలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్‌లు చిన్నపురెడ్డి రమణారెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, మాజీసర్పంచ్ మాగులూరి సామేలు, ఎఎంసి మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బోళ్ల పోలిరెడ్డి తదితరులు ఉన్నారు.

## మాజీ మంత్రి గుమ్మనూరు పట్ల తీవ్ర అసంతృప్తి

### నియోజకవర్గంలో ఏకమవుతున్న టిడిపి ఆశావహులు

**గుత్తి, మార్చి 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ అధిష్టానం పట్ల పత్రికల్లో ప్రచురించడానికి వీలుకాని భాషాజాల ప్రయోగంపై తీవ్ర విమర్శలు గుప్పించిన, వైకాపా మాజీ మంత్రి, ప్రస్తుతం టిడిపిలో చేరిన గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గం సీటు ఆశించడం పట్ల పార్టీ వర్గాల్లో తీవ్రస్థాయిలో అసంతృప్తి పెల్లుబుకుతోంది. బెంజ్ మంత్రి, పేకాట మంత్రి, ఒక కంపెనీకి కేటాయించిన 200 ఎకరాలు తన కుటుంబీకుల పేరుపై కబ్జా చేసిన మంత్రి అంటూ గతంలో రాష్ట్రస్థాయిలో టిడిపి నేతలు విమర్శించారు. ఈ మేరకు ఆయన వ్యవహారశైలి పట్ల తగు చర్యలు తీసుకుంటామని ఆయన పేరును రెడ్‌బుక్‌లో నోట్ చేసుకున్నామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించిన నేపథ్యంలో జయరాంకు ఈ రీతిన ప్రాధాన్యత కల్పిస్తారని తేదేపా వర్గాలు ప్రశ్నిస్తున్నాయి. ఒకవైపు ఐవిఆర్ సర్వే చేపట్టడంతో పాటు ప్రసార మాధ్యమాల్లో జయరాం తాను తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించుకోవడంతో పార్టీ వర్గాల్లో మింగుడుపడడంలేదు. 2019 నుండి ప్రతిపక్షంలో వుంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నియోజకవర్గం ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్, పిజెఆర్ ట్రస్ట్ చైర్మన్ పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్, పార్టీ డాక్టర్ సెల్ విభాగం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందుతో పాటు పలువురు తటస్తులు అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో అనూహ్యంగా జయరాం పేరు తెరపైకి రావడంతో ఆశావాహులకు మింగుడుపడడంలేదు.

## దక్షిణ కైలాసంలో వేద సభ

**శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో శుక్రవారం భారీ ఎత్తున వేదసభను ఏర్పాటు చేశారు. ధూర్జటి కళాప్రాంగణంలో ఈ సభను నిర్వహించారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి ప్రత్యేంగా వేదపండితుల్ని రపించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ వేద సభలను ఏర్పాటు చేసి నిర్వహించారు. ఆలయానికి చెందిన వేద పండితులు అలయ పౌరోహితులు అర్ధగిరి సారధ్యంలో ఈ వేదసభకు సంబంధించి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరావులు అనుమతించారు. మహా శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని శివప్రసాద్ శర్మ ఇఓతో చర్చించారు. మహాశివరాత్రి తరువాత ఏర్పాటు చేయటం ఇదే మొదటి సారి. ఇఓగా నాగేశ్వరరావు బాధ్యతలు స్వీకరించిన తరువాత ఎన్నో సంస్కరణలు, ఎన్నో ధార్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. ధూర్జటి కళాప్రాంగణంలో వేద పండితులు వేదాల్ని పఠిస్తుండగా సభలో పాల్గొన్న వారు తన్మయత్వంతో ఆలకించారు. కొత్త ధర్మకర్తల మండలి, కొత్త ఇఓ పర్యవేక్షణలో విజయవంతంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా 'వేద సభను' ఏర్పాటు చేయటం పట్ల పలువురు అభినందించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంచే నిర్వహింపబడుతున్న వేద సభలో పాల్గొన్న మూడు రాష్ట్రాల వేదపండితులు

**విశ్వశాంతికే వేదసభ:శివప్రసాద్ శర్మ :** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో శివరాత్రి తరువాత వేద సభను నిర్వహించాలని ఇఓకు సూచించిన ఆలయ వేదపండితులు హెచ్‌వి శివప్రసాద్‌శర్మ వేదసభకు సంబంధించి వివరిస్తూ ఇది లోకకళ్యాణార్థం, లోక విశ్వశాంతి కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో రాహుకేతుదోష నివారణ పూజలు విశేషంగా జరుగుతున్నాయి. కాబట్టి ఇలాంటి సభలతో ఉపశమనం ఉంటుందన్నారు. దేశం, రాష్ట్రం, జిల్లా, మన ఊరు సుభిక్షంగా ఉండాలనే మహోన్నత లక్ష్యంతో ఆలయం తరఫున ఏర్పాటు చేశామన్నారు. 13 రోజుల పాటు ఈ దివ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం ఆలయంలో ఉత్సవర్లకు శాంతి హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద సభను ఏర్పాటు చేయటం అదృష్టమన్నారు. ఋగ్వేదం, శుక్ల యజుర్వేదం, కృష్ణ యజుర్వేదం సామవేదం, అధర్వణ వేదం, వేద స్వస్తి, ఆశీర్వాదం నిర్వహించారు. ఈ వేద సభకు శివప్రసాద్‌శర్మ, హేమంత్‌కుమార్, సంఘమేశ్వరశాస్త్రి, దేవస్థానం వేద పండితులు, శ్రీశైలం, విజయవాడ, అన్నవరం, సింహచలం, అన్నవరం, కాణిపాకం వచ్చిన నుంచి 60 మంది వేదపండితుల్ని రప్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ నాగేశ్వర రావు దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దంపతులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## సీమలో తిరిగే గుల్బర్గా-బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 15 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటకలోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య రైల్వే శాఖ తాజాగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

**బెంగుళూరు నుంచి :** ధర్మవరంకు చైర్ కార్ చార్జీ ధర రూ.465లు, క ఆగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.685లు, అనంతపురంకు చైర్ కార్ చార్జీధర రూ.521లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1.092లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.637లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌చార్జీ ధర రూ.1,327లు, మంత్రాలయం రోడ్‌కు చైర్‌కార్ చార్జీ ధర రూ.748లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,559లు, రాయచూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.787లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,652లు, యాద్గీర్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.893లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,854లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,009లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీధర రూ.2110లు (వీటికి అదనంగా రిజర్వేషన్, సూపర్ ఫాస్ట్, జిఎస్‌టి, కెటరింగ్ చార్జీలు అదనం)గుల్బర్గా- బెంగుళూరు-గుల్బర్గాల మధ్యలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నిలిచే స్టేషన్‌లకు కేటరింగ్ సరీ ్వసులతో కలిపి నిర్ణయించిన చార్జీల వివరాలు సైతం ఇలా ఉన్నాయి.

**గుంతకల్లు రైల్వే డి విజన్ పరిధిలోని రాయచూరు నుంచి :** మంత్రాలయం రోడ్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.380లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.705లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.605లు, కాగా ఎగ్జికూ ఊయటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,085లు, అనంతపురం చైర్‌కార్ చార్జీ ధర రూ.720లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,315లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,270లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,300లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీధర రూ.725లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,235లు.

**మంత్రాలయం రోడ్ నుంచి :** గుంతకల్లుకు చైర్‌కార్ చార్జిధర రూ.550లు ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.980లు, అనంతపురంకు చైర్‌కార్‌చార్జీ ధర రూ.665లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,215లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,205లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,095లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జి ధర రూ.1,230లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,160లు, గుల్బర్గాకు చైర్‌కార్‌చార్జి ధర రూ.780లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,335లు, గుంతకల్లు నుంచి అనంతపురంకు చైర్‌కార్ చార్జి ధర రూ.545లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.545లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.965లు.

## టిడిపిలో పెత్తందారులదే పై చేయి

### - మాజీ మంత్రి, టిడిపి నేత పీతల సుజాత

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీలో పెత్తందారులదే పై చేయిగా ఉందని మాజీ మంత్రి పీతల సుజాత తీవ్ర ఆరోపణ చేసారు. ఇంత కాలం పార్టీని నమ్ముకున్నందుకు చంద్రబాబు ప్రతిఫలంగా తీరని రీతిలో అవమానపరిచారన్నారు. ఆ మేరకు పీతల సుజాత మీడియాకు వీడియోను విడుదల చేసారు. డబ్బులేదనే సాకుతో సీట్లు ఇవ్వరా అని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల వారికి, ఎన్ఆర్ ఐలకు సీట్లు ఇస్తున్నారన్నారు. చంద్రబాబును కలవ డానికి కుడా అవకాశం ఇవ్వడం లేదంటూ మండిపడ్డారు. టీడీపీలోని కొందరు పెత్తందార్లు దళితులను అవమానిస్తున్నారన్నారు. టీడీపీలో పరిణామాలు తనను తీవ్రంగా కలిచివేసాయని ఆవేదన వ్యక్తం చేసారు. తాను 20 ఏళ్ళగా టీడీపీలో సీటు ఇవ్వలేదన్నారు. పశ్చిమ గోదావరిలో ఒక్క మాల వ్యక్తికి సీటు ఇవ్వక పోవడం అన్యాయమన్నారు. మా కుటుంబం 1982 నుండి టీడీపీలోనే ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మేము పనిచేస్తే సీట్లేమో ఎన్ఆర్ఐలకు ఇస్తున్నారు.

## రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు. ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ బాబ్జి సంక్రమణ వ్యాధును వైద్యరంగం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆస్పత్రి నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరు మెడికల్ కాలేజీలను నూతనంగా అందుబాటులోనికి తీసుకురానుందని పేర్కొన్నారు. ఏఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు. వైద్యం, ఔషధాలు ఆస్పత్రుల ప్రమేయం అవసరం లేని ఒక వ్యక్తి కూడా ఈ భూమిపై లేరని వివరించారు. ఆరోగ్య విభణిలో ఉన ్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌లు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే కృత్రిమ మేధస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న శ్రీవేంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు. గత కొద్దికాలంలో సిమ్స్‌లో జరిగిన కిడ్ని, కాలేయ, గుండె పరికరాల మార్పిడి ఆపరేషన్ అని పేర్కొనా ్నరు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుండి 140పరిశోధన పత్రాలు వచ్చాయని వివరించారు.

## ముగిసిన శివరాత్రి బ్రహ్మోత్సవాలు

**శ్రీకాళహస్తి, మార్చి 15 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుడు, కైలాసనాధుడు, భోళాశంకరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు గురువారం రాత్రి పల్లకి సేవతో ముగిసాయి. ధర్మకర్తల మండలి, అధికారుల పర్యవేక్షణలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై భక్తులు, స్థానికులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. దీనికి తోడు ఈ సారి ధర్మకర్తల మండలి అధికారులు పలు సంస్కరణలు మార్పులు చేర్పులు చేసారు. ముఖ్యంగా దూర్జటి ప్రాంగణం, శివరాత్రి పర్వదినాన పలు సంస్కరణలు సత్ఫలితాలనిచ్చాయి. అంతేకాక ఉత్సవాలు ప్రారంభానికి ముందు నెల రోజుల నుంచి ఓ వైపు ధర్మకర్తల మండలి మరో వైపు అధికారులు నభూతో నభవిష్యత్తు ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటనలు చేశారు. బడ్జెట్‌ను కూడా పెంచుకుంటామని కాసులతో సంబంధం లేకుండా ఉత్సవాల్ని నిర్వహిస్తామని ప్రకటించటంతో భక్తులు ఎంతో సంబరపడ్డారు. అయితే ఆచరణలో వివిధ శాఖలు అధికారుల మధ్య సమన్వయ లోపం శాపంగా మారింది. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన సుదర్శనం, సత్వర దర్శనం చేయిస్తామని ప్రకటించిన అధికారులు, ధర్మకర్తల మండలి సమన్వయలోపంతో ఇక్కట్ల దర్శనంగా మారింది. ముఖ్యంగా నాయకులు స్వామి గర్భగుడి ముందుతిష్టవేయటంతో విమర్శలు ఎదుర్కొక తప్పలేదు. చక్కటి ప్రణాళికలు రూపొందించుకున్న అధికారులు, ఆచరణలో అమలు చేయలేకపోయారు. ఇక ఉచిత దర్శనం లక్ష్యం మంచిదే కానీ ఆచరణలో దిశ దెశ లేకుండా విమర్శలు ఎదుర్కొవాల్సి వచ్చింది. మహాశివరాత్రి పర్వదినాన ఎవ్వరైనా సరే తమ ఇష్టదైవం ముల్లోకాల్ని మహేశ్వరుని సుదర్శనం చేసుకోవాలని భావిస్తారు.

## రాష్ట్ర వైద్య విధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలు




**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి 15,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ వైద్యవిధానంలో విప్లవాత్మకమైన సంస్కరణలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ కె.బాబ్జి అన్నారు. ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ట్రెండ్స్ అండ్ ఆపర్చునిటీస్ ఇన్ హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్" అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈ సదస్సుకు డైరెక్టర్, విభాగాధిపతి డాక్టర్ భట్టు నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్యవక్తగా పాల్గొన్న డాక్టర్ బాబ్జి సంక్రమణ వ్యాధును వైద్యరంగం సమర్థవంతంగా ఎదుర్కొంటూనే అసంక్రమణ వ్యాధుల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆస్పత్రి నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆరు మెడికల్ కాలేజీలను నూతనంగా అందుబాటులోనికి తీసుకురానుందని పేర్కొన్నారు. ఏఎన్‌యు విసి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ హెల్త్‌కేర్ వ్యాపారం రానున్న కాలంలో బహుముఖంగా విస్తరించి ఉందని పేర్కొన్నారు. వైద్యం, ఔషధాలు ఆస్పత్రుల ప్రమేయం అవసరం లేని ఒక వ్యక్తి కూడా ఈ భూమిపై లేరని వివరించారు. ఆరోగ్య విభణిలో ఉన ్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంబిఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్‌లు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే కృత్రిమ మేధస్సు శరవేగంగా విస్తృతి చెందుతుందని అది వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులతోపాటు అవకాశాలను కల్పిస్తుందని పేర్కొన్నారు. విశిష్ట అతిధిగా పాల్గొన్న శ్రీవేంకటేశ్వర హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం వాడుకోని రంగమే నేడు లేదని పారిశ్రామిక వ్యాపార రంగాలు సాంకేతిక పరిజ్ఞానంతో పెనవేసుకున్నాయని పేర్కొన్నారు. గత కొద్దికాలంలో సిమ్స్‌లో జరిగిన కిడ్ని, కాలేయ, గుండె పరికరాల మార్పిడి ఆపరేషన్ అని పేర్కొనా ్నరు. సదస్సు డైరెక్టర్ డాక్టర్ బట్టు నాగరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సుకు దేశం నలుమూలల నుండి 140పరిశోధన పత్రాలు వచ్చాయని వివరించారు.

## తిరుమల సమాచారం

### వేసవిలో గోవిందుని ఆలయంపై పొగమంచు



**తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** సహజంగా శీతాకాలంలో తిరుమలకొండపై చలి వాతావరణంలో పొంగమంచు కమ్మేయడం కనిపిస్తుంది. భారీ వర్షాలు కురిసిన రోజుల్లో ఈ పొగమంచు కొండంతా వ్యాపిస్తుంది. అయితే అందుకు భిన్నంగా వేసవికాలంలో ...మండుతున్న ఎండలతో అల్లాడిపోతున్న భక్తులకు శుక్రవారం ఉదయం 6గంటల సమయంలో తిరుమల ఆలయంపై, పరిసరాల్లో పొగమంచు కమ్మేసింది. ఈ కమనీయ దృశ్యాన్ని భక్తులు తమతమ సెల్‌ఫోన్‌లలో చిత్రీకరించారు.

### అందరికీ మంచి జరగాలని ప్రార్థించాం!

#### - తిరుమలలో ప్రముఖులు



**తిరుమల,మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ప్రజలకు మంచి జరగాలని, దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు ప్రజలపై మెండుగా ఉండాలని ఆకాంక్షించినట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. శుక్రవారం ఉదయం ప్రోటోకాల్ విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కేంద్ర వ్యవసాయమంత్రి కైలాస్‌చౌదరి, తెలంగాణా మాజీ ఎమ్మెల్యే రఘునందనరావు, రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, బిగ్‌బాస్ అశ్వినిశ్రీ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనంచేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సీమలో తిరిగే గుల్బర్గా-బెంగళూరు వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు చార్జీలు

**గుంతకల్లు రైల్వే, మార్చి 15 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల మీదుగా, కర్ణాటకలోని గుల్బర్గా-బెంగుళూరు-గుల్బర్గాల మధ్య రైల్వే శాఖ తాజాగా ప్రవేశ పెట్టిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన చార్జీల వివరాలు ఇలా ఉన్నాయి.

**బెంగుళూరు నుంచి :** ధర్మవరంకు చైర్ కార్ చార్జీ ధర రూ.465లు, క ఆగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.685లు, అనంతపురంకు చైర్ కార్ చార్జీధర రూ.521లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1.092లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.637లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్‌చార్జీ ధర రూ.1,327లు, మంత్రాలయం రోడ్‌కు చైర్‌కార్ చార్జీ ధర రూ.748లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,559లు, రాయచూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.787లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,652లు, యాద్గీర్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.893లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,854లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,009లు, కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీధర రూ.2110లు (వీటికి అదనంగా రిజర్వేషన్, సూపర్ ఫాస్ట్, జిఎస్‌టి, కెటరింగ్ చార్జీలు అదనం)గుల్బర్గా- బెంగుళూరు-గుల్బర్గాల మధ్యలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ నిలిచే స్టేషన్‌లకు కేటరింగ్ సరీ ్వసులతో కలిపి నిర్ణయించిన చార్జీల వివరాలు సైతం ఇలా ఉన్నాయి.

**గుంతకల్లు రైల్వే డి విజన్ పరిధిలోని రాయచూరు నుంచి :** మంత్రాలయం రోడ్‌కు చైర్ కార్ చార్జీ ధర రూ.380లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.705లు, గుంతకల్లు చైర్‌కార్ చార్జీ ధర రూ.605లు, కాగా ఎగ్జికూ ఊయటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,085లు, అనంతపురం చైర్‌కార్ చార్జీ ధర రూ.720లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,315లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,270లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,300లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,270లు, గుల్బర్గాకు చైర్‌కార్ చార్జీధర రూ.725లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.1,235లు.

**మంత్రాలయం రోడ్ నుంచి :** గుంతకల్లుకు చైర్‌కార్ చార్జిధర రూ.550లు ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.980లు, అనంతపురంకు చైర్‌కార్‌చార్జీ ధర రూ.665లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,215లు, యలహంకకు చైర్‌కార్ చార్జీ ధర రూ.1,205లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,095లు, బెంగుళూరుకు చైర్‌కార్ చార్జి ధర రూ.1,230లు, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జీ ధర రూ.2,160లు, గుల్బర్గాకు చైర్‌కార్‌చార్జి ధర రూ.780లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.1,335లు, గుంతకల్లు నుంచి అనంతపురంకు చైర్‌కార్ చార్జి ధర రూ.545లు కాగా, ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.545లు కాగా ఎగ్జిక్యూటివ్ క్లాస్ చార్జి ధర రూ.965లు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
అటవీ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
సంఖ్య : 834/2023/టి.ఓ. తేది: 14.03.2024
డివిజనల్ అటవీశాఖాధికారి, రంపచోడవరం డివిజన్, రంపచోడవరం పరిధిలో గల 2023-24 సం॥నకు సంబంధించిన డివిజనల్ అటవీశాఖ అధికారి వారి నివాస భవనము నిర్మించుట కొరకు ఇ-టెండర్లు కోరబడుచున్నవి. పని విలువ: రూ.60,00,000/-. టెండరు డాక్యుమెంటు డౌన్‌లోడ్ తేది: 18.03.2024, ఉ.11.00గం. నుండి. వివరాలు: https://apeprocurement.gov.in ఫోన్.9491453850.
సం/-.డివిజనల్ అటవీశాఖాధికారి, రంపచోడవరం డివిజన్, రంపచోడవరం.
DIPR.No.13489/CL/Advt/1/1/2022-23 తేది:15.03.2024

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
NOTICE INVITING TENDER (NIT) - REQUEST FOR PROPOSAL (RFP)
GVMC desires to invite RFP for "Proposal for Selection of Agency to setup a Project Management Unit (PMU) for AMRUT 2.0 and other projects of water supply and waste water sectors of GVMC". The details can be downloaded from website of www.tender.apeprocurement.gov.in.
1. Tender Notice No:49/2023-24/CE(GVMC)/SE(P-II,WSM)/EE(PD-I&IV)/Dt:15-03-2024
2. Download starting date: 16/03/2024@5:00 PM
3. Download ending date: 12/04/2024 @ 3:00 PM
4. Last date of submission of bids:12/04/2024@ 4:00 PM
For more details contact: E-mail:eepd3gvmc2014@gmail.com, Mobile No. 9848308824.
Sd/- Commissioner, GVMC

వార్త

వ్యక్తులు ఇతరుల బోధన ద్వారా కంటే తమ కష్టాల ద్వారానే ఎక్కువ నేర్చుకుంటారు.

-వివేకానందుడు

# పార్టీలకు చెంపపెట్టు!

ఏ దేశంలో అయినా సరే రాజకీయ పార్టీలు అందులోనూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు సమాజంలోని వివిధ ప్రముఖులు, సంస్థలు, పారిశ్రామిక సంస్థలనుంచి విరాళాలు అందుతుంటాయన్నది జగమెరిగిన సత్యం. అయితే ఎవరికి ఎంతమొత్తం విరాళాలు అందించారన్నది ఇప్పటి వరకూ గోప్యంగానే సాగింది. ఎన్నికల సంఘానికి ఈ పార్టీలు అందించే అఫిడవిట్లలో కూడా కేవలం ఆడిట్ రిపోర్టులు మాత్రమే ఉంటాయి. అందువల్ల ఏ రాజకీయ పార్టీకి ఎంతమేర విరాళాలు ఏరూపంలో అందుతున్నాయి? ఎలాంటి వ్యక్తులనుంచి అందుతున్నాయి? పారిశ్రామికవేత్తలు ఉన్నారా? కార్పొరేట్ దిగ్గజాలనుంచి ఎంత మేర ఏ రాజకీయ పార్టీకి అందుతున్నది అన్న వివరాలు ఇప్పటివరకూ అత్యంత గోప్యంగానే సాగాయి. సుప్రీం కోర్టు జారీచేసిన ఉత్తర్వులతో ఇప్పుడు ఎలక్టోరల్ బాండ్ల వ్యవస్థలో కొంతమేర పారదర్శకత వచ్చిందని అంగీకరించాలి. అసలు ఈ వ్యవస్థనే రద్దుచేయాలని అందువల్ల ఎన్నికల బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని పరస్పర స్వార్థప్రయోజనాలకోసం ఈ విరాళాలు అందుతాయని, వీటిని రాజకీయ పార్టీలకు ఇవ్వడంద్వారా ఆ సంస్థలు, వ్యక్తులు అనుచిత లబ్ధిపొందడానికేనని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ వంటి సమాజాభ్యుదయ సంస్థలు, వ్యక్తులు దాఖలుచేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంతోనే ఈమొత్తం వ్యవహారం ఇప్పుడు బాహ్యప్రపంచానికి తెలిసింది. ఎన్నికల బాండ్లజారీ వ్యవస్థ అమలుకు వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకూ 11,671 కోట్లు విరాళాలుగా రాజకీయ పార్టీలు అందుకున్నాయి. ఒక లాటరీ కింగ్ ఒక్కడే 1358 కోట్ల మేర బాండ్లుకొనుగోలు చేసారంటే ఈ వ్యవస్థ ఎంతగా వేళ్లూనుకుపోయిందో అర్థంచేసుకోవచ్చు. తెలుగురాష్ట్రాల్లో ప్రముఖ నిర్మాణ సంస్థగా వెలుగొందుతున్న దిగ్గజం కూడా 966 కోట్లరూపాయలమేర బాండ్లు కొనుగోలు చేసింది. జాతీయ పార్టీలతోపాటు ప్రాంతీయ పార్టీలకు సైతం ఈనిధులు అందుతున్నాయి. ఎందుకోసం అంటే అనుచిత లబ్ధికోసమేనని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయ స్థాయిలో వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించిన పారిశ్రామిక దిగ్గజాలు సైతం ఈ బాండ్లను కొనుగోలుచేసాయి. ఒక్క బిజెపికే ఈ మొత్తంలో 6061 కోట్లు అందడటం, ఆ తర్వాత టిఎంసికి 1610 కోట్లు, కాంగ్రెస్ పార్టీకి 1422 కోట్లు మొత్తంగా అందాయంటే ఏస్థాయిలో రాజకీయ పార్టీల విరాళాలకు డిమాండ్‌పెరిగిందో అర్థం అవుతుంది. ఇక ప్రాంతీయపార్టీలుగా బిజెడికి 776 కోట్లు, డిఎంకె 639కోట్లు, శివసేనకు 158 కోట్లు తెలంగాణ లోని బిఆర్ఎస్‌కు 1215 కోట్లు, వైఎస్ఆర్‌సికి 337 కోట్లు, టిడిపి 219 కోట్లు, ఇటీవలి కాలంలోప్రజల్లోకి చొచ్చుకునిపోతున్న జనసేనకు 21కోట్లవరకూ వచ్చాయంటే ఈపార్టీలకు ఉన్న పలుకుబడి అవగతం అవుతున్నది. ఇప్పటివరకూ పారదర్శకత లేని ఈ వ్యవస్థకు సుప్రీం హుకుంతో ఒక్కసారిగా వ్యవస్థ ఉలిక్కిపడింది. సుదీర్ఘ కాలంపాటు విచారణసాగిన ఈకేసులో అసలు ఈ బాండ్ల వ్యవస్థ రాజ్యాంగ విరుద్ధమని చెల్లనేరదని అంతేకాకుండా తీసుకున్న విరాళాల వివరాలను ప్రజలకు తెలుసుకునే హక్కుసైతం ఉందని సుప్రీంచేసిన వ్యాఖ్యలు దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత శక్తివంతం చేసినట్లుగా ఉన్నాయి. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఏర్పడిన రాజకీయ పార్టీల్లో అత్యధికంగా కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీలు, సోషలిస్టు పార్టీలు మాత్రమే ఉన్నాయి. వాటికి విరాళాలు సేకరించడం అనేది ఒక సిద్ధాంతంగా ఉండేదికాదు. రాను రాను వాణిజ్య కార్యకలాపాలకు కేంద్రంగా మారుతున్న రాజకీయ పార్టీలకు నిధులు, విరాళాలు కూడాఅత్యధికంగా అందుతున్నాయి. తద్వారా అధికారంలోకి వచ్చిన తర్వాత తమపై ఎలాంటి కేసులు, విచారణలు, దర్యాప్తులు ఉండకుండా జాగ్రత్తపడేందుకు కొంత అయితే, ప్రభుత్వపరంగా తమకు అందే సదుపాయాలన్నింటిలోను ఎలాంటి అడ్డంకులు లేకుండా నిరాఘాటంగా కొనసాగించుకునేందుకు మరికొందరు ఈ విరాళాలను ఇస్తున్నారు. విరాళాల రూపంలో ఇస్తున్న ఈవ్యవస్థను మరింత గోప్యంగా ఉంచేందుకుగాను ఎన్డీయేలోనే బీజం పడింది. అప్పటి కేంద్ర ఆర్థికమంత్రిగా ఉన్న అరుణ్‌జైట్లీ ఆధ్వర్యంలో రూపకల్పన చేసిన ఎలక్టోరల్ బాండ్లు పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల పేర్లను రహస్యంగా ఉంచేందుకు దోహదపడింది. సమాచార హక్కుచట్టం కింద దరఖాస్తు చేసినా కూడా సమాధానాలు వచ్చేవిధంగా లేని ఈ బాండ్ల వ్యవస్థ ఇకపై చెల్లనేరదన్న తీర్పు రాజకీయ పార్టీలకు ఒకవిధంగా షాక్ వంటిదే. 2017లో ప్రారంభించిన ఈవ్యవస్థకు ప్రభుత్వ రంగంలో ఉన్న ఒక్కభారతీయ స్టేట్ బ్యాంకునే అధీకృత ఏజెన్సీగా ప్రభుత్వం నియమించింది. సార్వత్రికఎన్నికలకు సిద్ధంఅవుతున్న తరుణంలో సుప్రీంతీర్పుతో బాహ్యప్రపంచానికి ఈ బాండ్ల వ్యవస్థగురించి తెలిసింది. ఎన్నికలప్పుడు ప్రచారానికి చేసేవ్యయాలు, నిర్వహణ, పార్టీ సమావేశాల వ్యయాలు వంటివాటికి వీటికి ఖర్చుచేస్తామని చెపుతున్న పార్టీలు సొంతభవనాలు కూడా అత్యాధునిక వ్యవస్థలతో నిర్మించుకుంటున్నాయి. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే ఎక్కువమొత్తం విరాళాలు అందుతుంటాయి. అందులోనూ ఎన్డీయే కూటమిలో బిజెపికి గతంలో ఎన్నడూలేనంతగా విరాళాలు అందాయంటే వాటిలో పారిశ్రామికవేత్త ప్రయోజనాలే అత్యధికంగా ఉన్నాయన్నది తెలిసిందే. నిన్నమొన్నటివరకూ మీనమేషాలు లెక్కించిన ఎన్నికల సంఘం ఎట్టకేలకు తన వెబ్‌సైట్‌లో పొందుపరచడంతో ఈ మొత్తం బయటపడింది. మొత్తం మీద ఏళ్లతరబడి గోప్యంగా కొనసాగుతున్న ఈ వ్యవస్థకు సుప్రీంకోర్టు తన తీర్పుతో చెక్‌పెట్టినట్లయింది.

మనిషికి మనసును మించిన మహాశత్రువు వేరొకరు లేరు. అందుకే మనస్సును జయిస్తే ప్రపంచాన్ని జయించవచ్చు.



గురునానక్

వారసత్వంగా సంక్రమించిన దానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



డార్విన్

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయుల అక్రమ బదలీలు ఆపాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో ఉపాధ్యాయులకు అక్రమంగా సిఫార్సు బదలీలు చేపడుతోంది. ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు పోరాడి సాధించుకున్న కౌన్సిలింగ్ విధానానికి తూట్లు పొడుస్తూ అక్రమంగా ఉపాధ్యాయ బదలీలకు ప్రభుత్వం పాల్పడుతోంది. ఈ విద్యాసంవత్సరం రేషనలైజేషన్ ఫలితంగా ఉపాధ్యాయులు తమ పోస్టులు కోల్పోయారు. దాని ఫలితంగా పని సర్దుబాటు పేరుతో సూదర ప్రాంతాలకు ప్రభుత్వం ఉపాధ్యాయులను బలవంతంగా పంపించింది. పోస్టులు కోల్పోయి పనిసర్దుబాటుతో ఉన్నఉపాధ్యాయులు తమకు అనుకూలంగా ఉన్న స్కూళ్లుబదలీ అవుతామా దూరంగా ఉండే స్కూళ్లకు బదలీ అవుతామా అనే ఆందోళనలో ఉన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తమకు కావలసిన వారికి అక్రమ బదలీలు చేస్తూ కౌన్సిలింగ్ విధానానికి విఘాతం కలిగిస్తుంది. అవి కూడా పట్టణ ప్రాంతాలలో అధిక ఇంటి అద్దె అలవెన్సు లభించే ప్రాంతాలకు ఈ బదలీలను చేస్తున్నది. ఈ బదలీ సిఫార్సు ఆపాలి.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

## ప్లాస్టిక్‌ను నియంత్రించాలి

రోజురోజుకు వాతావరణంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటానికిఎక్కడికక్కడ పెచ్చరిల్లుతున్న ప్లాస్టిక్‌వ్యర్థాలే కారణం. ప్లాస్టిక్ వ్యర్థాల మీద ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు సమరాన్ని ప్రకటించాలి. ప్లాస్టిక్ కవర్లు, పెట్టెలు, ప్యాకింగ్ వంటి వాటిని నియంత్రించడానికి గట్టి చర్యలు చేపట్టాలి. పనికిరాని ప్లాస్టిక్‌వస్తువుల పునర్వినియోగంపై ప్రజల్లో అవగాహనపెంచడానికి అవగాహనకార్యక్రమాలు నిర్వహించాలి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగులకు ప్రతి వంద నియమాకాల్లోఐదుశాతం రిజర్వేషన్‌సౌకర్యం కల్పించాలి. మహిళలపేరఇచ్చే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వికలాంగుల భార్యల పేరును వికలాంగుల కుటుంబాలకు ప్రాధాన్యత కల్పించాలి. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో ప్రతి నియోజకవర్గంలో 3500ఇండ్లను మంజూరు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో అర్హులైన ప్రతి వికలాంగుడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి.

-రాపాక రవీందర్, జనగామ

## నిధులు కేటాయించాలి

తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పలు యూనివర్సిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. కేటాయిస్తున్న నిధులు సరిపోక, రెగ్యులర్ ఫ్యాకల్టీ లేకవిశ్వవిద్యాలయాలు విలవిల్లాడుతున్నాయి. కొన్ని వర్సిటీల్లో ఇంచార్జి వీసిలతో, కాంట్రాక్టు అధ్యాపకులతో నెట్టుకొచ్చేస్తున్నారు. రెండు రాష్ట్రప్రభుత్వాలు యూనివర్సిటీల సమస్యలు పరిష్కారం చేసి వాటిని అభివృద్ధి దిశగా నడిపించాలని అశేష విద్యార్థి లోకం కోరుతోంది. అధ్యాపకుల నియామకాలు చేపట్టకపోవడం, రిసెర్చ్‌గ్రాంట్స్ విడుదల చేయకపోవడంతో పరిశోధనలు పక్కదారిపట్టాయి. అభివృద్ధి, నాణ్యతలేక ప్రమాణాలు దిగజారిపోయి ర్యాంకింగ్‌లో పడిపోతున్నాయి. ఫలితంగా క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో కూడా మన ఉన్నత విద్యాసంస్థలు క్రమంగావెనుకబడిపోతుండడం దురదృష్టకరం. పేదవర్గాల విద్యార్థులను పరిశోధనలు చేయడానికి ప్రోత్సహించాలి. నేషనల్ ఫెలోషిప్స్ రానివిద్యార్థులకు నెలకు రూ. 25వేల పీజీ విద్యార్థులకు నెలకు ఐదు వేలు ఫెలోషిప్ ఇవ్వాలి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## నీటి కొరతను అధిగమించాలి

ఎండాకాలం మొదలై అప్పుడే నీటి సమస్యలు మొదలయ్యాయి. పంటలు ఎండిపోతున్నాయి. తెలంగాణకు అపారమైన సంపద అయిన 46531 చెరువులు కాకతీయుల జల సంకల్పంతో మొదలైన ఈబృహత్తర వారసత్వాన్ని మోస్తూ ప్రారంభించిన చెరువుల పూడికతీత ద్వారా దాదాపు30వేల చెరువులు పూర్తి అయినవి. కాబట్టి వాటిని నింపండి. తెలంగాణకు ఉండే ప్రత్యేకతచెరువులు కూడా20నుండి 25టిఎంసిల సామర్థ్యంతో ఉండేవి. కాబట్టి వాటిని నింపితే వేల ఎకరాల సాగు సాధ్యం అవుతుంది. ముఖ్యంగా ఇవ్వాల దక్షిణ తెలంగాణ ఎండిపోయే పరిస్థితి ఉన్నది. నీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

## అతిక్రమిస్తున్న రూల్స్

ట్రాఫిక్‌రూల్స్ బహు బాగుగా ప్రకటించారు. అందరూ చదువుకుంటేనే ఉన్నారు. మరి చాలా మంది ఎందుకు పాటించడం లేదు అంటే అది మళ్లీ సరిగ్గా పోలీసు శాఖ వారు దాన్ని కచ్చితంగా అమలు పరచలేకపోతున్నారు. ప్రతిచోట అనవసర యూటర్న్‌లు పెట్టేసిచేతులు దులుపేసుకుంటున్నారు. మాల్స్ దగ్గర పార్కింగ్ వరెస్ట్‌గా తయారైంది. ఈ అవకతవలకపై దృష్టిపెట్టి అప్పుడు ట్రాఫిక్ కంట్రోల్ చేస్తే మంచిది.

-జి. సీతారామయ్య, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు **e-mail: editpage@vaartha.com**

# ఎన్నాళ్లీ కంచి గరుడ సేవ?

**పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండా మోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీ పరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు.**

**దామెర్ల సాయిబాబ**

కూడు, గుడ్డ అడక్కపోతే బిడ్డను సాకినట్లు సాకుతాం' అన్నట్లుగా ఉంది కార్యకర్తల పట్ల రాజకీయ పార్టీల వైఖరి. ధర్నాలంటారు, రాస్తారోకోలు అంటారు. పార్టీ జిల్లా స్థాయి సమావేశాలంటారు, కార్యకర్తల మీటింగ్‌లంటారు, శిక్షణ తరగతులంటారు. పార్టీ విధానాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలంటారు. బహిరంగ సభలకు జనాన్ని తరలించుకురావాలంటారు. ఇలా ఒక్కటేమిటి యేడాది పొడవునా ఏదో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తూనే ఉంటారు. పైకి ఏమనలేకపోయినా, జీతం భత్యంలేని ఈ కంచి గరుడ సేవ ఇంకెన్నాళ్లు అనుకునే వారిసంఖ్య ఎక్కువైపోతున్నది. ముఖ్యంగా దిగువశ్రేణి నాయకులకు ఆర్థికభారం ఎలా భరించాలన్నది సమస్యగా పరిణమిస్తున్నది. కొందరు కార్యకర్తలు ఇళ్లు ఒల్లూ గుల్లచేసుకొంటున్నారు. అయినా ఏ నాటికైనా తమ సేవలను గుర్తించలేకపోతారా? ఏదో పదవి రాకుండాపోతుందా? అనే ఆశతో కొందరు ఈ రాజకీయ యజ్ఞంలో పోరాటం చేస్తూనే ఉన్నారు. గతంలో ఇలా రాజకీయ కార్యకర్తలుగా జీవనం ప్రారంభించినవారెందరో సర్పంచులుగా, సమితి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేలుగా, పార్లమెంటు సభ్యులుగా, కేంద్రమంత్రులుగా ముఖ్యమంత్రులుగా కూడా ఎదిగినవారెందరో ఉన్నారు. కాంగ్రెస్‌పార్టీ విడిపోయి ఇందిరా కాంగ్రెస్ ఏర్పడినప్పుడు కార్యకర్తలే నాయకత్వం వహించి పెద్దపెద్ద పదవులకు ఎదిగారు. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీ ఆవిర్భావంతో నూతన నాయకులు పుట్టుకొచ్చారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ ఆనాడు వెనుకబడిన తరగతుల వర్గాల నుంచి ఎందరినో నాయకులుగా తీర్చి దిద్దింది. అలా నాయకులుగా ఎదిగినవారెందరో అటు పాలనలోనూ, ఇటు ప్రజాభిమానం పొందడంలోనూ గుర్తింపు కలిగిన స్థానం పొందగలిగారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఎందరో కార్యకర్తలు మంత్రులుగా, పార్లమెంటు సభ్యులుగా ఎదిగారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఎందరో కార్యకర్తలు దశాబ్దాల తరబడి పార్టీ జెండాలు మోస్తూ నాయకత్వం ఇచ్చిన ఆదేశాలను తు.చ తప్పకుండా పాటిస్తూ అవిరామంగా కృషిచేస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు తమ సేవను గుర్తించకపోతారా అనేది వారిలో ఉన్న తపన, ఆరాటం, ఆశ. కానీ పరిస్థితులు మారిపోయాయి. యువతకు ప్రాధాన్యత అంటే కుమారులనో, అల్లుళ్లనో నాయకుల ముందు పెడుతున్నారు. మహిళలు అంటే కుమార్తెలనో, భార్యల పేర్లో చెబుతున్నారు. రాజకీయ వారసులు రానురాను ఎక్కువైపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య కార్యకర్తలకు భవిష్యత్తులో కూడా కనుచూపు మేరలో అవకాశాలు కన్పించడం లేదు. పెద్ద పెద్ద పదవుల సంగతి దేవుడెరుగు గ్రామ, మండల స్థాయి పదవులకు కూడా ఈ సంప్రదాయం విస్తరిస్తున్నది. అందరికి పదవులు ఇవ్వడం అనేది సాధ్యమయ్యేపనికాదనేది వాస్తవం కావచ్చు. అసలు ప్రజాసేవ, ప్రజాభిమానం వంటి కొలమానంతో పదవులు ఎంపికచేసే రోజులకు కాలం చెల్లిపోయింది. గెలుపు గుర్రాలకోసమే అన్వేషణ. ఆర్థిక స్తోమత ఉందా? ఖర్చు పెట్టగలిగే శక్తి ఉందా? కులబలం ఏమిటి? ఏ నాయకుడికి తోకగా, బాకాగా, బంటుగా వ్యవహరిస్తున్నారనే చూస్తున్నారు తప్పప్రజలకు, పార్టీకి అంకిత భావంతో పని చేసే వారిని పట్టించుకునే రోజులు పోయాయి. రాజకీయమే ఒక వ్యాపారంగా రూపుదాల్చింది. పెట్టుబడులు పెట్టడం, ఎన్నికల్లో గెలవడం, తిరిగి రాబట్టుకోవడం, మళ్లీ పెట్టుబడి ఇలా ఒక విషవలయంగా మారింది. ఆర్థిక, అంగబలం ఉన్నవారు మాత్రమే ఈ విషవలయంలోకి రాగలుగుతున్నారు. సామాన్యులెవరూ ఆవైపు కన్నెత్తిచూసే ధైర్యం చేయలేకపోతున్నారు. ప్రజలతో సంబంధం లేనివారునేరుగా మంత్రులైపోతున్నారు. ఇక్కడా, అక్కడా అని కాదు. దేశవ్యాప్తంగా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. వార్డు మెంబర్‌గా కూడాపోటీ చేసి గెలవలేనివారు రాజ్యసభ సభ్యులుగా ఎదిగి ఢిల్లీ రాజకీయాల్లో చక్రం తిప్పుతున్నారు. ఇదేదో కొత్త విషయంకాదు. అందరికి తెలిసిందే. కానీ ఈ సంప్రదాయం రానురాను శృతిమించిపోతున్నది. రాత్రికిరాత్రే పార్టీలు మార్చే సంప్రదాయం పెరిగిపోతున్నది. ప్రత్యర్థిపార్టీలోఉండి విమర్శలు కురిపించి తెల్లవారేసరికి పార్టీమార్చి అధికారంవైపు మొగ్గచూపుతున్నారు. ఈశిక్షణలు, సిద్ధాంతాలు, మేనిఫెస్టోలుఎందుకు అనే అనుమానాలు రాకతప్పదు. ఒకవేళ పార్టీ సిద్ధాంతాలను, క్రమశిక్షణ, ప్రజాసేవల గురించి శిక్షణ ఇవ్వాల్సి వస్తే ముందుగా పదవులు వెలగబెడుతూ, పార్టీపరువు, ప్రతిష్టను బజారున పెడుతున్న పెద్దలకు ఇవ్వాలి. పార్టీలోనే ఉంటూ గోతులు తవ్వే నాయకులకు ఇవ్వాలి. అవకాశం రాకపోతే కప్పదాట్లకు సిద్ధపడే నేతలకు ఇవ్వాలి. కానీ ఎన్ని శిక్షణలు ఇచ్చినా, ఎన్ని నిబంధనలు పెట్టుకున్నా పాటించేవారే లేకుండాపోతున్నారు. దశాబ్దాలపాటు రాజకీయాల్లో ఉండి ప్రజాభిమానం చూరగొని ఎన్నికైన సీనియర్ నేతలుకూడా కప్పదాట్లకు పాల్పడుతుండడం అత్యంత దురదృష్టకరం. కొందరు నేతలు తమవ్యాపారాల రక్షణ, విస్తరణ కోసం, మరికొందరు వారసులపై వాత్సల్యంతో వారిని ఎన్నికల్లో దింపేందుకు తమ వంతుకృషి చేస్తున్నారు. ఇలా రకరకాల కారణాలతో పార్టీలు మార్పిడికి తెగబడుతున్నారు. ఇక సభ్యత్వ కార్యక్రమం అంటూ కార్యకర్తలతో అన్ని పార్టీలు చేయిస్తున్నారు. వాస్తవంగానే ఎంత మంది ప్రజలు పార్టీ సిద్ధాంతాలను అర్థం చేసుకొని మనస్ఫూర్తిగా విశ్వసించి ఆకర్షితులై సభ్యత్వం తీసుకుంటున్నారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే అర్థం అవుతుంది. ఈ సభ్యత్వరుసుము ఎవరు కడుతున్నారు? నిజంగా పార్టీలో చేరుతున్నవారే కడుతున్నారా? వారి పేర్లపై మరెవరైనా కడుతున్నారా? తదితర అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించగలిగితే ఎన్నో వాస్తవాలు తెలుస్తాయి. ఈ పార్టీ, ఆపార్టీ అని కాదు. అన్ని పార్టీల్లోనూ దాదాపు ఇదేపరిస్థితి నెలకొనిఉంది. ఇక క్రమశిక్షణఅన్నది చాలాపార్టీలు ఏనాడో మరిచిపోయాయి. అంతర్గత ప్రజాస్వామ్యానికి అది సంకేతమని సర్దిచెప్పుకుంటున్నా క్రమశిక్షణ నేతిబీరకాయలోని నీతిచందంగా మారిపోయింది. ఒక్కవిషయం పార్టీకి నష్టం తెచ్చేవారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా మనవాడే కదా అని సర్దుకుపోతే మళ్లీ మళ్లీ ఇవి జరుగుతూనే ఉంటాయి. పార్టీ ప్రజల్లో చులకన అవుతుంది. ఇంటి దీపం అని ముద్దుపెట్టుకుంటే మూతి కాలక తప్పదనే విషయం విస్మరించకూడదు. క్రమశిక్షణ విషయంలో విఫలమై ప్రజలకు దూరమైనపార్టీలు, నేతలు ఎందరో ఉన్నారు. ప్రజల్లో ఎంతోచైతన్యం వచ్చింది. ప్రతినాయకుడిపార్టీని కదలికలు ప్రవర్తన చర్యలు ప్రజలు వెయ్యికళ్లతో గమనిస్తున్నారు. ముఖ్యంగా కష్టం కలిగినప్పుడు పార్టీని వదిలివెళ్లి, ఇష్టం వచ్చినప్పుడు తిరిగి రావొచ్చనే దుస్సంప్రదాయానికి అడ్డుకట్ట వేయాలి. అధికారంలో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించి ఆర్థికంగా స్థిరపడి అధికారం కోల్పోగానే అంతవరకు తాము విమర్శించిన, వ్యతిరేకించిన పార్టీలోకి దూకేది కార్యకర్తలుకాదు కొందరు నేతలే. తాజాగా దేశంలో జరుగబోతున్న ఎన్నికల సందర్భంగా ఈ పార్టీమార్పులు ఏ స్థాయిలో జరుగుతున్నాయో ప్రత్యేకంగా చర్చించాల్సిన పని లేదు. పేర్లురాసి ఇబ్బంది పెట్టడం ఎందుకుకానీ వారెవరో? వారి చరిత్రఏమిటో ప్రజలకు తెలియందేమీకాదు. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు ఆలోచించాలి. పార్టీని నమ్ముకొని కార్యకర్తలుగా ఏళ్లతరబడి జెండామోస్తూ పార్టీకి, ప్రజలకు సేవ చేస్తున్న కార్యకర్తలను విస్మరించడం ఏ కోణంలో చూసినా ధర్మంకాదు. కనీసం మార్కెట్ కమిటీలు, అలాగే దేవాలయాల ధర్మకర్తల మండళ్లు, కార్పొరేషన్ల ఛైర్మన్‌ల తదితర పదవుల ఎంపికల్లోనూ ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత ఇవ్వాలి. అలాంటి పదవులకు కూడా కప్పదాట్లకు పాల్పడినవారినో, వారసులనో అందలమెక్కిస్తే నిజమైన కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో ఒక్కసారి పెద్దలు విజ్ఞతతో ఆలోచించాలి. కార్యకర్తల్లో నిరాశానిస్పృహలు పెరిగి దూరమైతే పార్టీపరిస్థితి ఏమవుతుందో పెద్దలకు తెలియంది కాదు. కార్యకర్తలులేని పార్టీ పునాదులు లేని భవనంలాగా ఎప్పటికైనా కూలిపోయి కనుమరుగుకాక తప్పదు. •

ఒక్క మాట

# పౌరసత్వ చట్టం అమలు సబబే!

**కనుమ ఎల్లారెడ్డి**

ఇటీవల భారతీయ జనతాపార్టీ తీసుకువచ్చిన పౌరసత్వ చట్టం తీసుకువచ్చింది. తరతరాలుగా పాక్, బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో మైనారిటీలు చాలా బాధలకు గురవుతున్నారు. వారి స్వేచ్ఛకు ఆటంకం కలుగుతోంది. హక్కులు అనుభవించలేకపోతున్నారు. ఈ దిశలో భారత్ వారిని అక్కున చేర్చుకోవటంలో తప్పేముంది. మానవతా దృక్పథంతోనే బిజెపి ఈచట్టం చేసింది. వాళ్లు ఆయాదేశాలలో అణచివేయబడుతున్నారు. వారి బాధలు, ఇక్కట్లు చూడలేక వాళ్లకు భారత పౌరసత్వం ఇవ్వడానికి చట్టంచేసింది. అలాగే ఈ చట్టంలో మహమ్మదీయులకు కూడా అవకాశం కల్పించి ఉంటే బాగుండేది. వాళ్లు భారత పౌరసత్వం తీసుకోవచ్చు అనిచెబుతూ ఈ చట్టంలో వాళ్లని తప్పించడం ఒకటే లోపం. ఏదో కారణాల వలన ఆయా దేశాలకు వెళ్లిన క్రైస్తవులు, బౌద్ధులు, పార్శీలు, హిందువులు తిరిగి భారత్‌లో కలవటం, భారత్‌లో ఉండే మతసహనం, స్వేచ్ఛ వారికినచ్చి భారత పౌరసత్వం పొందుతున్నారు. ఇది కేంద్ర ప్రభుత్వం గమనించే వారికి న్యాయం చేసింది. ముస్లిం వాళ్ల మత స్వేచ్ఛకు అనుగుణంగానే ఆయా దేశాలలో ఉన్నవారు వారికి వచ్చినముప్పేమీ లేదు. ముఖ్యంగా హిందువులు, క్రైస్తవులు, వివక్షకు గురవుతున్నారు. హిందూ లేదా క్రైస్తవ అమ్మాయిలను బలవంతంగా వివాహం చేసుకోవడం, ఎత్తుకుపోవడం వివిధ ప్రసార, ప్రచార మాధ్యమాలలో చూస్తున్నదే. పాక్‌లో గతంలో ఒకే హిందువు డానిష్ కనేరియా మాత్రమే క్రికెట్‌లో ఉన్నాడు. తరువాత మరో హిందువు కాని, క్రైస్తవుడు కాని లేరు. ఆ బాటలోనే బంగ్లా, అఫ్ఘానిస్థాన్ దేశాలలో ఒక్క హిందువు కాని క్రైస్తవుడు కాని కనపడరు. పాక్‌లో ఈ మధ్యకాలంలో ఎవరూ అగుపడటం లేదు. అంటే వాళ్లలో ప్రతిభ ఉన్నా, అక్కడి ప్రభుత్వాలు అడ్డుకుంటున్నాయి. భారత్‌లో అటువంటిది ఏమీలేదు. అన్నిమతాల వారికి ప్రతిభ ఉంటే వెలుగులోకి వస్తున్నారు. వారిని ప్రోత్సహిస్తున్నారు. క్రీడలలో మనం ఇది చూస్తున్నదే. ఆటలలోనే ఈ విధంగా చిన్నచూపు ఉంటే, ఇక వారి హక్కులకు అక్కడి దేశాలు ఏ మాత్రం విలువ, గౌరవం ఇస్తున్నాయి. భారత్‌లో హిందువు కాని, ముస్లిం కాని, క్రైస్తవులు కానీ ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోవడం లేదు. మతస్వేచ్ఛ, మత సహనం, సామరస్యం ఇక్కడ ప్రధానం. అన్ని మతాల వాళ్లు కలిసి ఉంటారు. వారి వారి ప్రార్థనా స్థలాలకు కూడా వెళతారు. అదే ఆయా దేశాలలో ఇటువంటి సహనం లేదు. కొన్ని కట్టుబాట్లతో వాళ్ల ఇష్టాయిష్టాలను హరించి వేశారు. అది తాళలేకనే చాలా మంది భారత్‌వైపు చూశారు. భారత్‌లోకి వచ్చారు. ఇదంతా కేంద్ర ప్రభుత్వం గమనించి వారి ప్రయోజనాలను కాపాడాలి. వారి హక్కులకు భంగం వాటిల్లకూడదని వారికి భారత్‌లో ఉండటానికి, ఆస్తులు కొనుగోలు చేయడానికి, స్థిరనివాసం ఏర్పరచుకోవడానికి బిజెపి ప్రభుత్వం పౌరసత్వం చట్టంతెచ్చింది. ఇందులో భయపడవలసిన విషయం ఏముంది? మన భారతీయులు ఎంతో మంది ప్రస్తుతం వివిధ దేశాలలో పౌరసత్వం కోసం ఎదురుచూస్తున్నారు. వారికి పౌరసత్వం రావాలి అంటే కొన్ని యేళ్లుపడుతుంది. కాని మనదేశంలో నిర్దిష్టంగా కొన్ని సంవత్సరాలు నివాసం ఉంటే వారికి భారతపౌరసత్వంఇస్తున్నారు. అటువంటిదే ఈ సిటిజన్ అమ్మెండ్‌మెంట్ యాక్ట్ (సిఎఎ). ఇది ఎన్నికల స్టంట్ అని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. అది వాటికి మామూలే. వివిధ సంస్కరణలు చేయమంటారు. చేస్తే గగ్గోలు పెడతారు. 370 ఆర్టికల్‌పై అదే విధంగానే విమర్శ. కాని ప్రజాప్రయోజనాల దృష్ట్యా బిజెపి విమర్శలు సహించి, అమలు చేసింది. ప్రతి దానికి అడ్డు చెప్పడం కొన్నిపార్టీలకు అలవాటే. ఏదిఏమైనా పౌరసత్వ చట్టం వీగిపోదు. •

# సమాజ గతికి చోదకశక్తి పుస్తక పఠనమే!

**డాక్టర్ నీలం సంపత్**

కాలం వాయువేగ, మనోవేగాలను మించిన వేగంతో మారుతోంది. సమాచార సేకరణ కోసం, విజ్ఞాన సముపార్జన కోసం, వ్యక్తిత్వ వికాసం కోసం, తమ జీవిత లక్ష్యాల సాధన కోసం ఎంపిక చేసుకున్న మార్గాల్లో విజయవంతంగా పయనించడానికి అవసరమైన తోడుగా కొనసాగే పుస్తకపఠనంపై ఆధారపడే వారి సంఖ్య క్రమంగా తగ్గిపోతోంది. యాభై అరవై ఏళ్ల క్రితం కాసింత చదువరులైన వారి ప్రతి ఇంట్లో దినపత్రికలూ, ఆర్థిక వెసులుబాటును బట్టి వారపత్రికలూ, మాసపత్రికలు సైతం కనబడేవి. తెలుగు రాష్ట్రాలలో ప్రతి ఇంట్లో పెద్ద బాలశిక్షతోపాటు ఇంగ్లీష్ తెలుగు భాషలకు సంబంధించిన శబ్దకోశాలు, వ్యాకరణ పుస్తకాలు, పురాణాలు, ఇతిహాస గ్రంథాలు, నవలలతోపాటు వారు అవలంభిస్తున్న మతానికి సంబంధించిన పవిత్ర మత గ్రంథాలు సైతం బుక్ షెల్ఫ్‌లలో కనపడితమ దర్పాన్ని ప్రదర్శించేవి. చివరకు ఆ రోజుల్లో ప్రయాణాలు చేసేటప్పుడు సైతం ప్రతి చదువరి చేతిలో అనివార్యంగా దినపత్రిక లేదా మరోమ్యాగజైన్ లేదా పుస్తకం హస్త భూషణంగా కొనసాగేది. మానజీవనం నుండి పుస్తకాలు కనుమరుగయ్యే పెనుప్రమాదం ముంచుకొస్తోంది. వాటి స్థానంలో వచ్చిన ఇంటర్‌నెట్ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఊపిరిగా ఐదుగెగా బెట్లూ, అంతకు మించిన వేగంగా ఆండ్రాయిడ్ ఫోన్లూ, ట్యాబులూ, కంప్యూటర్లూ, ల్యాప్‌టాప్‌లోనికి చొరబడి పుస్తక పఠనం అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. మొబైల్ ఫోన్లే హస్తభూషణంగా మారి ముఖపుస్తకం మోజు పడుతున్న మెజార్టీ రీడర్ల అసలు పుస్తకాలను కాదని ఆన్‌లైన్ వలలోపడి విలవిల్లాడుతున్న వైనం ఆందోళన కలిగిస్తుంది. పిల్లల జీవితాల్లో తొలి బడిగా భావించే అమ్మబడిలోనే నాన్నతోడుగా అక్షరాభ్యాసం ప్రారంభమైన క్షణం నుండి అత్యున్నత మానవీయ, నైతిక విలువలను అందించే బొమ్మల కథలతో కూడిన చందమామ, బాలమిత్ర, బొమ్మరిల్లు లాంటి మ్యాగజైన్‌లను బాల్యం నుండే పిల్లలు చదివేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ముందుగా తల్లిదండ్రులదే. ఆ తర్వాత పాఠశాలల్లో ఉపాధ్యాయులదేనని చెప్పక తప్పదు. మనో విజ్ఞానశాస్త్ర నియమాల ప్రకారం పుస్తక పఠనం ఐదు జ్ఞానేంద్రియాలను ఉత్తేజపరిచి చదువరుల మేధోవికాసానికి, మనోవికాసానికి బాటలు వేస్తుంది. మానవ జీవన పరిణామ క్రమంలోతుల్లోకి తొంగి చూసి గత చరిత్రను అధ్యయనం చేయడం ద్వారా వర్తమానంలో అత్యుత్తమ మానవులుగా ఎలా జీవించాలో తెలియజేస్తూ భవిష్యత్‌లో మరింత గొప్ప ఆదర్శవంతమైన జీవితాలను గడవడానికి అవసరమైన పునాదులను వేసే శక్తి పుస్తక పఠనానిదే. వినోదం కోసం, విజ్ఞానం కోసం, మానసిక ఉల్లాసం కోసం గతంలో పుస్తక పఠనమే ఏకైక ఆధారంగా వుండేది. కాని ఇప్పుడా స్థానాన్ని ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్‌లు పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకున్నాయనే సత్యాన్ని అంగీకరించక తప్పదు. సోవియట్ యూనియన్లో ఓ వినూత్న మార్పుకు శ్రీకారం చుట్టిన అమ్మ నవలా రచయిత మక్సీమ్ గోర్కీ మాటల్లో నేను చదివిన పుస్తకాలు నా మనస్సుకూ, హృదయానికి రెక్కల నిచ్చాయి. నేను బురద నుండి బయట పడడానికి ఎంతో తోడ్పడ్డాయి. పుస్తకాలు చదవకపోతే నాచుట్టూ వున్న మౌఢ్యంలోనూ, నీచంలోనూ మునిగిపోయి వుండే వాడిని, విశాలమైన ప్రపంచ దృశ్యాలను నా ముందు పరిచాయి కాబట్టే ఆ పుస్తక పఠనం ద్వారానే నేను స్థాయికి ఎదిగానని చెప్పడం పుస్తకపఠనం సామాన్య వ్యక్తులను సైతం గొప్ప మేధావులుగా తీర్చిదిద్దుతుందనే సత్యం తేటతెల్లమౌతోంది. మానవ నాగరికత పరిణామ క్రమంలో అడుగడుగునా ఆ కాలపు మానవులు తమ మనుగడను సుస్థిరం చేసుకోవడానికి ఉపయోగించుకున్న ఆచారవ్యవహారాలు, సంస్కృతీ సాంప్రదాయాలతో పాటు తమ వికాసానికి అవరోధంగా నిలిచిన అనేక సామాజిక రుగ్మతలపై పోరాడిన తీరు తెన్నులను, అందుకు ఎంపిక చేసుకున్న విధానాలను చరిత్ర అధ్యయనం ద్వారానే తెలుసుకునే అవకాశమున్న నేపథ్యంలో చరిత్ర గతిని తెలుసుకోవడం కోసం పుస్తక పఠనం అనివార్యంగా భావించక తప్పదు. భారతీయ వారసత్వం, సంస్కృతీ సాంప్రదాయాల ఔన్నత్యంతో పాటు శాస్త్రీయ విజ్ఞానంలో సాధించిన అద్భుత చారిత్రక విజయాలను సింహావలోకం చేసి రేపటి తరానికి వెలకట్టలేని వారసత్వ సంపదగా అందించాలంటే బుక్ రీడింగ్ ఏకైన మార్గంగా భావించ తప్పదు. బ్రిటీష్ పాలకుల సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో ఐరోపా, యూరప్ దేశాలలో జరిగిన స్వాతంత్ర్య పోరాటాలను, తద్వారా సాధించిన విజయగాథలనూ గ్రంథాలయ ఉద్యమం ద్వారా దేశ ప్రజలకు తెలియజేసి వారిని చైతన్యవంతులుగా మార్చి స్వాతంత్ర్య సాధన కోసం సంసిద్ధులను చేసిన క్రమం బహిరంగ రహస్యమే. మానవ మేధస్సుచే ఆవిష్కరించబడిన శాస్త్రీయ విజ్ఞానాన్ని, ద్వారా సృష్టించబడిన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, దాని అద్భుత సృష్టిగా రూపుదాల్చుకున్న ఆర్టీ ఫీషియల్ ఇంటలీజెన్స్‌ని గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోవడం ద్వారా సామాజిక నిర్మితినీ, నాగరికత పరిణామక్రమంలో భాగంగా మానవాళి తమను తాము మరింత మంచి మానవులుగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన మేరకు విద్యా సముపార్జన కోసం, అద్భుతమైన కెరీర్‌ని ఎంపిక చేసుకొని దానిని సాధించడం కోసం, పరిశోధనల కోసం సదరు సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో సమాచార సేకరణ, విశ్లేషణ ద్వారా సమగ్ర ప్రణాళికల రూపకల్పన జరగాల్సిందేననే దానిపై భిన్నాభిప్రాయాలకు ఆస్కారమేలేదు. అయితే ఈ నేపథ్యంలో ప్రపంచంలో అనేక అభివృద్ధి చెందిన దేశాలలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అభివృద్ధిచెంది గదికో ప్లాస్మా టి.వి. మనిషికోఐఫోన్, అత్యంత వేగవంతమైన ఇంటర్‌నెట్ సదుపాయం అందుబాటులో వున్నప్పటికీ పుస్తక పఠనంపట్ల వారిఆసక్తి చెక్కుచెదరలేదనడానికి వారింట్లో షెల్ఫ్‌లలో కుప్పలు కుప్పలుగా కొలువు తీరిన పుస్తకాలే ఉదాహరణగా చెప్పక తప్పదు. ప్రతి విషయంలో వేలం వెర్రిలా ప్రాచ్య, పాశ్చాత్య నాగరికతలను అనుకరించే భారతీయులు పుస్తకపఠనం విషయంలో వారు చూపుతున్న శ్రద్ధాసక్తులను గమనించి ఆచరిస్తే మంచిదనే బుద్ధి జీవుల అభిప్రాయంతో ఏకీభవించక తప్పదు. ఆధునిక ప్రపంచంలో పుస్తక పఠన ప్రయోజనాలు ఈతరం పిల్లలకు చేరాల్సిన బాధ్యతలో భాగంగా పాలకులు పుస్తక పఠనాన్ని అనివార్యంగా పాఠ్యప్రణాళికలో చేరాల్సిందే. అదే విధంగా దేవాలయాలకు మించి గ్రంథాలయాల సమగ్ర అభివృద్ధి కోసం సమృద్ధిగా నిధులను కేటాయించాలి. అన్ని విద్యా సంస్థల్లోనవిద్యార్థుల్లో బుక్ రీడింగ్‌నీ, విశ్లేషణనూ, రివ్యూ రైటింగ్‌ను ప్రోత్సహిస్తూ విజేతలకు బహుమతులుగా మంచి పుస్తకాలనే అందించాలి. •



# వివాదానికి అతీతంగా పౌరసత్వ సవరణ చట్టం

## ఒక స్వతంత్ర దృక్పథం

పౌరసత్వ (సవరణ) చట్టం డిసెంబర్ 2019లో ఆమోదించబడినప్పటి నుంచి భారతదేశంలో కీలకమైన చర్చనీయాంశమైన చట్టంగా ఉద్భవించింది. ఇది తీవ్రమైన చర్చలను రేకెత్తించింది. విస్తృతమైన నిరసనలకు దారి తీసింది. పొరు గున ఉన్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్ నుంచి హింసించబడిన మైనారిటీలకు భారత పౌరసత్వాన్ని వేగవంతం చేయడానికి రూపొం దించిన ఈ చట్టం మద్దతు మరియు వ్యతిరేక తను ఎదుర్కొంది. నేషనల్ రిజిస్ట్రర్ ఆఫ్ సిటీ జన్స్ నుంచి విడదీయబడిన సిఎఎ ని స్వతం త్రంగా చూడటం, దానికి వ్యతిరేకంగా నిరసనలతో ముడిపడి ఉన్న తప్పుడు సమాచారాన్ని గుర్తించడం చాలా కీలకం. సిఎఎలో ఎన్ఆర్‌సికి సంబంధించి ఎటువంటి నియమాలు లేనందున, ఈ చట్టం చుట్టూ ఉన్న సంక్లిష్టతలను విప్పడానికి సమాచార చర్చలను ప్రోత్సహించడం చాలా అవసరం.

పౌరసత్వ సవరణ చట్టాన్ని అర్థం చేసుకోవడంలో ప్రాథమిక అంశం ఏమిటంటే దానిని జాతీయ పౌరుల రిజిస్టర్ నుంచి విడిగా పరిగణించడం. 2019 గందరగోళ సంఘటనలతో తప్పుడు సమాచారం ముఖ్యమైన పాత్ర పోషించింది. అపోహల ఆధారంగా ప్రజలను వీధుల్లోకి నడిపించింది. సిఎఎ, ఎన్ఆర్‌సిలు విభిన్నమైన అంశాలు అని గుర్తించడం చాలా అవసరం. వాటిని కలపడం వాటి యొక్క సారాంశాన్ని అస్పష్టం చేయడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అవగాహనతో కూడిన చర్చల కోసం వాదించడం, అపోహలను తొలగించడం, నిరసనలు ఖచ్చితమైన అవగాహనతో ఉండేలా చూసుకోవడంలో కీలకం. భారతదేశం బలమైన హిందూ మెజారిటీ దేశంగా, పొరుగు దేశాల నుంచి హింసించడబడిన మతపరమైన మైనారిటీలకు అభయారణ్యంగా నిలిచింది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలో తీవ్రమైన హింసను ఎదుర్కొంటున్న హిందువులు, సిక్కులు. బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రైస్తవులు సిఎఎ ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుంది. ముస్లింలను మినహాయించడం భారతీయ సమాజంలో వారిని అట్టడుగున ఉంచే ప్రయత్నం కాదు. అయితే పొరుగు దేశాలలో అదేస్థాయిలో హింసను మెజారిటీ ముస్లిం జనాభా ఎదుర్కోలేదు అని గుర్తిస్తుంది. ముస్లింకు పౌరసత్వాన్ని సహజీకరణతో సహా ప్రత్యామ్నాయ మార్గాలు అందించబడ్డాయి.

పొరుగు దేశాలలో ప్రత్యేకించి పాకిస్థాన్‌లో మైనారిటీలను హింసించడం వల్ల ఉత్పన్నమయ్యే సంభావ్య సంక్షోభాల గురించిన ఆందోళన చెందవలసి ఉంది. ఈ సమస్యను మానవతా దృక్పదతో సంప్రదించడం చాలా అవసరం, మత మార్పిడి, మహిళలపై దౌర్జన్యాలు ఆ దేశాలలో ప్రబలంగా ఉన్నాయి. సిఎఎ మత మార్పిడి సంబంధిత అఘాయిత్యాలను ఎదుర్కొన్న వారికి ముఖ్యంగా మహిళలకు ఒక మార్గాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. వారికి భారతదేశంలో ఆశ్రయం మెరుగైన జీవితానికి అవకాశం కల్పిస్తుంది.

భారతదేశం పౌరసత్వ సవరణ చట్టం సంక్లిష్టతలతో పోరాడుతున్నందున దానికి సూక్ష్మంగా సంప్రదించడం చాలాముఖ్యం. చట్టాన్ని ఎన్ఆర్‌సి నుంచి స్వతంత్రంగా చూడాలి. తప్పుడు సమాచారం వెదజల్లకుండా సమిష్టి ప్రయత్నాలు చేయాలి. హింసించబడుతున్న హిందూ మైనారిటీలకు స్వర్గధామంగా భారతదేశం పాత్రను గుర్తించడం, సంభావ్య సంక్షోభాల ఆందోళనలను మావతా దృక్పథంతో పరిష్కరించడం చాలా అవసరం. సమాచార చర్చలను ప్రోత్సహించడం ద్వారా విలువలు, సానుభూతితో దేశం సిఎఎ అమలును ముందుకు జరిపించవచ్చు.

**- ఇన్షా వార్సీ**
**ఫ్రాంకోఫోన్ మరియు జర్నలిజం అధ్యయనం**
**జామియా మిలియా ఇస్లామియా**



## గాజాలో ఆహారం అర్థిస్తున్న వారిపై కాల్పులు: 28 మంది మృతి!

**జెరూసలెం, మార్చి 15:** గాజాపై ఇజ్రాయెల్ దాడి నేపథ్యంలో తీవ్రగడ్డు పరిస్థితులు నెలకొన్నాయి. కనీస వసతులు లేక అనేకమంది అల్లాడుతున్నట్లు ఐరాస చెబుతోంది. వారంతా సాయం కోసం వేచి చూస్తున్నారని తెలిపింది. ఈ క్రమంలో ఆహారం కోసం ఎదురు చూస్తున్న ఓ సమూహంపైకాల్పులు జరిగినట్లు సీఎన్ఎన్ పేర్కొంది. ఈ ఘటనలో కనీసం 28 మంది మరణించారని తెలుస్తోంది. మరో 155మంది తీవ్రంగా గాయపడ్డట్టు సమాచారం. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గాజా లోని అల్‌ఫిషా ఆసుపత్రి అత్యవసర విభాగంలో పనిచేసే వైద్యుడు మొహమ్మద్ ఘ్రాబ్ వెల్ల డించారు. ఆసుపత్రికి వస్తున్న క్షతగాత్రులను పర్యవేక్షించడం సాధ్యం కావడం లేదని గాజా ఆరోగ్య శాఖ తెలిపింది. సరైన వసతులు, ఉంటారని ప్రత్యక్ష సాక్షుల అనుమానం వ్యక్తం చేసినట్లు సీఎన్ఎన్ తెలిపింది. గాజా ఉత్తరభాగంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని సివిల్ డిఫెన్స్ అధికార ప్రతినిధి తెలిపారు. అలాంటి వారి ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసు కుంటోందని ఆరోపించారు. ఫిబ్రవరి 29న సైతం గాజాలో ఇదే తరహాలోని దాడి జరిగిన విషయం తెలిసిందే. మానవతా సాయం కోసం ఎదురు చూస్తున్న వారిపై ఇజ్రాయెల్ వైమానిక దాడి జరపడంతోపాటు కాల్పులకు దిగడంతో 104మంది మరణించారు. 760 మంది గాయ పడ్డారు. తొలుత వైమానిక దాడి జరిపిన ఇజ్రా యెల్ సైన్యం ఆ తరువాత ట్రక్కుల వద్ద ఆహారపదార్థాల కోసం ఎగబడిన వారిపై కాల్పులు జరిపిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మరోవైపు దాదాపు200టన్నుల ఆహార పదార్థాలతో సిప్రస్ నుంచి ఓ భారీనౌక బయలు దేరినట్లు ఎన్‌జీఓ వరల్డ్ కిచెన్‌సెంటర్ తెలిపింది. దాదాపు 60గంటల్లో అది గాజాకు చేరుకుంటుందని పేర్కొంది. స్వయంగా తమసిబ్బందే వాటిని పంచి పెడతారని చెప్పింది. 2023 అక్టోబర్ 7దాడికి ప్రతికారంగా ఇజ్రాయెల్ చేపట్టిన పోరువల్ల గాజాలో వేలాది భవనాలు ధ్వంసమైనట్లు ఐరాస తెలిపింది. వాటి శిథిలాలను తొలగించేందుకు ఏళ్లు పట్టే అవకాశం ఉందని అంచనా వేసింది. మరోవైపు ఆయుధ ప్రయోగాలవల్ల శిథిలమైన భవనాల నుంచి ప్రమాదం పొంచి వుంటుందని ప్రజలను అప్రమత్తం చేసింది.

# కొత్త ఓటర్లు,యువ జనాభాపై బిజెపి ఫోకస్

## పెహలా వోట్ మోడీకో వెబ్ సైట్‌ప్రారంభం



**న్యూఢిల్లీ, మార్చి 15:** సార్వత్రిక ఎన్నికల్లో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువకులు, ఇప్పటికే ఓటుహక్కుపొందినయువతకు బిజెపి గాలం వేస్తోంది. వీరికోసం ప్రత్యేకించి లఘు విడియోలను రూపొందించి మోడీ ప్రభుత్వ కార్యాచరణలు, కొత్తకార్యాచరణలను వారికి అవగా హన పెంచేందుకు ప్రచారాస్త్రాలుగా వినియోగిస్తోంది. విద్య, ఆరోగ్యం, కమ్యూనికేషన్, స్టార్టప్స్ వంటి వాటికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు పార్టీ నాయకులు చెపుతున్నారు. అధికార పార్టీ ఇందుకోసం సోషల్‌మీడియాను విస్తృతంగా వినియోగిస్తోంది. ఇందుకోసం పార్టీ వరం "పెహలావోట్‌మోడీకో" డాట్ బిజెపి డాట్ ఆర్గ్" అన్న వెబ్‌సైట్‌ను కూడా ప్రారంభించింది. ఎన్నికల్లో యువత మద్దతును సాధించేందుకు ఎక్కువ కృషిచేస్తోంది. దేశంలో యువజనాభాయే 44కోట్లకుపైగా ఉంది. మరీ ముఖ్యంగా 45 ఏళ్లలోపు ఉన్నవారంతా మూడొంతులవరకూ ఉన్నారు. వీరిలో ఓటు హక్కు పొందినవారు కూడా 50శాతానికిపైగా ఉన్నట్లు అంచనా. వీరి ఓట్లను కూడా రాబట్టుకోగలిగితే అబ్‌కీబార్ చార్ సౌపార్ అన్న నినాదానికి సార్థకత చేకూరుతుందని బిజెపి బలంగా విశ్వసిస్తోంది. పైగా శనివారమే ఎన్నికల షెడ్యూలు విడుదలవుతుండటంతో ఎన్నికల్లో మరింత విస్తృత ప్రచారానికి బిజెపి ఎన్డీయే కూటమి పార్టీలు శ్రీకారం చుట్టాయి. మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్టార్టప్ ఇండియాను ప్రధానంగా ప్రచారంచేస్తోంది. దేశంలో ఇప్పటివరకూ లక్షకుపైగా స్టార్టప్‌లు వచ్చాయని, 100కుపైగా యూనికార్న్‌లు ఏర్పడ్డాయన్న అంశం ప్రజల్లోకి తీసుకెళుతోంది. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీతో మొత్తం విద్యా వ్యవస్థనుప్రక్షాళన చేసామన్న సంకేతాలు పంపిస్తోంది. అలాగే 390 కొత్త యూనివర్శిటీలు, ఏడు ఐఐఎంలు, ఏడు ఐఐటీలు, 15 ఎయిమ్స్ ఎంలు గడచినపదేళ్లలోనే సాధించామన్న అంశాన్ని యువ ఓటర్లలోకి తీసుకెళుతోంది. క్రీడా కారులను ప్రోత్సహించేందుకు వీలుగా ఖేలో ఇండియాను తీసుకొచ్చామని, అలాగే టార్గెట్ ఒలింపిక్ పోడియమ్ స్కీమ్ (టాప్స్)ను ప్రవేశపెట్టామని, ఎక్స్‌ప్రెస్‌వేలు, వందేభారత్ రైళ్లు, వివిధ విదేశీ ఓడరేవులతో లింకులు వంటి వాటితో భారత మౌలికవసతుల రంగం పూర్తిగా ప్రక్షాళన చేసినట్లు చెపుతోంది. సౌరవిద్యుత్ కెపాసిటీలో గడచిన పదేళ్లలోనే 2300శాతం వృద్ధిని సాధించామని, జి20 సదస్సును విజయవంతంగా నిర్వహించగలిగిన అంశాన్ని ప్రచారాస్త్రంగా చెపుతోంది. చంద్రయాన్3, మంగళయాన్, ఆదిత్య ఎల్‌వన్ స్పేస్ మిషన్లు కూడా యువతను కట్టిపడేసే విధంగా ఎన్డీయే కూటమి ప్రచారాస్త్రాలుగా మారుస్తోంది. ఆరునెలల ప్రసూతి సెలవులు,33శాతం మహిళా రిజర్వేషన్, బేటీ బచావో, బేటీ పఢావో వంటిపథకాలను హైలైట్‌చేస్తూ ప్రచారంలోనిమగ్నమవుతోంది. వీటన్నింటితోనూ యువతను,మొదటిసారి ఓటుహక్కు వినియోగించుకునేవారిపై బిజెపి ఫోకస్ పెంచింది.

## ఆర్థిక సలహాదారుడికి పాలస్తీనా ప్రధాని పదవి!



**రామల్లా(వెస్ట్‌బ్యాంక్), మార్చి 15:** పాలస్తీనా అధ్యక్షుడు మహ్మద్ అబ్బాస్ తనకు సుదీర్ఘకాలంగా ఆర్థిక సలహాదారుగా చేసిన సన్నిహితుడిని తదుపరి ప్రధానిగా నియమించారు. అమెరికా ఇప్పటికే పాలస్తీనాలో సంస్కరణలు రావాలన్న ఒత్తిళ్లను అనుసరించి ఆర్థికరంగంలో అపారమైన అనుభవం ఉన్న మహమ్మద్ ముస్తఫాను నియమించింది. అమెరికాలో ఉన్నత చదువులు చదువుకున్న ఆర్థికవేత్త, రాజకీయ స్వతంత్ర నేత ఇపుడు ఇజ్రాయిల్ ఆక్రమించిన వెస్ట్‌బ్యాంక్ గాజాపాలనా వ్యవహారాలు చూస్తారు. రాష్ట్ర హోదా ఏర్పడేముందు పాలస్తీనా అధ్యక్షుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. పాలస్తీనా లిబరేషన్ ఆర్గనైజేషన్‌లో సభ్యుడిగా ఉన్న ముస్తఫాకు ఉన్న అపారం అనుభవం కారణంగానే ఆయన్ను నియమించారని తెలుస్తోంది. ఇజ్రాయిల్‌పై దాడి అనంతరం ప్రధానిగా ఉన్న మహ్మద్ గత ఫిబ్రవరిలో తన పదవికి రాజీనామా చేసారు. మరోవైపు యుద్ధానంతరం గాజాలో ఎలాంటి పరిస్థితులు ఎంటాయోనని అమెరికా ఎప్పటి నుంచో అంచనా వేస్తోంది. అమెరికా ఒత్తిళ్లతోనే అధ్యక్షుడు ఈ నిర్ణయం తీసుకున్నారని అంచనా. అయితే కొత్తప్రధాని అధికారాలు ఇజ్రాయిల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లో చాలాపరిమితంగానే ఉంటాయి. ధ్వంసం అయిన గాజాస్ట్రిప్ పునర్నిర్మాణం, పలు వ్యవస్థల్లో సంస్కరణల బాధ్యతలను ప్రధానికి అప్పగించనున్నట్లు తెలుస్తోంది. 2014లో గాజాపై ఇజ్రాయిల్ దాడి తర్వాత పునిర్నర్మాణ పనుల్లో ముస్తఫా భాగం అయ్యారు. 2007 నుంచి గాజాస్ట్రిప్ హమాస్ నియంత్రణలోకి వెళ్లింది. వెస్ట్‌బ్యాంక్ పాలస్తీనా అథారిటీ అధికారంలో ఉంది. ఇక గత అక్టోబరు ఏడున ఇజ్రాయిల్‌పై హమాస్‌జరిపిన మారణకాండలో 1200 మంది చనిపోయారు. సుమారు 250 మందిని మిలిటెంట్లు బందీలుగా చేసుకున్నారు. దీనితో గాజాపైఇజ్రాయిల్ భీకరంగా విరుచుకుపడుతోంది. ఇప్పటివరకూ ఆదేశ బలగాలు జరిపిన దాడుల్లో 31వేలమందికిపైగా పాలస్తీనా ప్రజలు మృతి చెందారు.

# ఎన్నికల బాండ్ల పూర్తి డేటా ఎందుకివ్వలేదు?

## ఎస్‌బిఐపై సుప్రీం ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 15:** ఎన్నికల బాండ్ల వ్యవహారంలో భారతీయ స్టేట్ బ్యాంక్‌పై సుప్రీంకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల పూర్తి వివరాలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించింది. దీనిపై ఆ బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఎన్నికల బాండ్లపై కేంద్ర ఎన్నికల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై సిజెఐ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. బాండ్ల ఆల్ఫా న్యూమరిక్ నంబర్లను ఎస్‌బిఐ తమకు సమర్పించలదేని ఇసి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో బ్యాంకుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్ల నంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికి ఎంత ఇచ్చారన్నది స్పష్టంగా తెలియడంలేదు. అన్ని వివరాలను వెల్లడించాలని మేం తీర్పులోనే పేర్కొన్నాం. మీరు ఎందుకు ఇవ్వలేదు అని కోర్టు ప్రశ్నించింది. దీనిపై బ్యాంక్‌కు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది. ఆలోగా తమ ఆదేశాలు ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ప్రశ్నించింది. ఎన్నికల బాండ్లకు సంబంధించిన అన్ని వివరాలను సోమవారం నాటికి ఇసికి అందచేయాలని స్పష్టం చేసింది. బాండ్ల నంబర్లతో రాజకీయ పార్టీలకు ఏ దాత ఎంత విరాళం ఇచ్చారనేది తెలుస్తుంది. ఎన్నికల బాండ్లపై మార్చి 11న ఇచ్చిన తీర్పును కొంత సవరించాలని కోరుతూ ఎన్నికల సంఘం ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. 2019 ఏప్రిల్ 12వ తేదీకి ముందు జారీ అయిన బాండ్లు, వాటిని ఎన్‌క్యాష్ చేసుకున్న రాజకీయ పార్టీల వివరాలను సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు ఇసి గతంలో రెండుసార్లు సీల్డ్‌కవర్‌లో సమర్పించింది. అయితే ఇటీవల ఏప్రిల్ 19 నుంచి ఫిబ్రవరి 15 వరకు గత అయిదేళ్లలో జారీ చేసిన బాండ్ల వివరాలను ఇసికి అందచేయాలని ఎస్‌బిఐని ఆదేశించిన సుప్రీం అంతకంటే ముందు నాటి బాండ్ల వివరాలను కూడా బహిర్గతం చేయాలని ఇసికి సూచించింది. ఈ క్రమంలోనే ఎన్నికల సంఘం కోర్టును ఆశ్రయించింది. గోప్యతను పాటించేందుకు నాటి బాండ్ల డాక్యుమెంట్లను మేం సీల్డ్ కవర్‌లో సమర్పించాం. వాటికి సంబంధించి ఇప్పుడు మా వద్ద ఎలాంటి కాపీలు లేవు. వాటిని తిరిగి ఇవ్వండి అని అభ్యర్థించింది. ఇందుకు ధర్మాసనం అంగీకరించింది. గతంలో ఇసి ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రిని ఆదేశించింది. ఈ తర్వాత ఒరిజినల్ డాక్యుమెంట్లను ఇసికి ఇవ్వాలని సూచించింది. వాటిని శనివారం సాయంత్రం 5 గంటల్లోపు వెబ్‌సైట్‌లో బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

## ప్రధాని మోడీ కోయబంత్తూరు ర్యాలీకి అనుమతి



**చెన్నై, మార్చి 15:** కోయంబత్తూరులో ప్రధాని మోడీ ఎన్నికల రాలీకి అనుమతించని తమిళనాడు పోలీసులకు మద్రాసు హైకోర్టు ర్యాలీకి అనుమతించాలని ఆదేశించింది. ప్రధానిమోడీ సాయంత్రం నాలుగు గంటలకు కోయంబత్తూరులో సోమవారం ర్యాలీ నిర్వహించాల్సి ఉంది. శాంతిభద్రతల సమస్యలు వస్తాయని పోలీసులు శుక్రవారం ఉదయం ర్యాలీకి అనుమతిని నిరాకరించారు. అంతేకాకుండా పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నాయని అందువల్ల అనుమతించడం సాధ్యంకాదని తెలిపారు. ఇతర రాజకీయ పార్టీలకు కూడా అనుమతి ఇవ్వలేదని, ఎవరినీ టార్గెట్ చేసుకుని ఇలా అనుమతులు నిరాకరించడంలేదని ఎవ్వరికీ అనుమతించలేదని స్పష్టం చేసింది. అయితే ప్రధాని మోడీ నిర్వహించే ర్యాలీలకు రాష్ట్ర పోలీసులపాత్ర తక్కువే ఉంటుందని,ప్రధానికి స్పెషల్ ప్రొటెక్షన్‌గ్రూప్ భద్రత పర్యవేక్షణలో ఉంటారని కోర్టు ప్రశ్నించింది. అయితే ఎస్పీజీతోపాటే రాష్ట్ర పోలీసులకు కూడా సమాన బాధ్యత ఉంటుందని స్పష్టం చేసినప్పటికీ ర్యాలీకి అనుమతించాలని హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలదృష్ట్యా ప్రధాని మోడీ దక్షిణాది రాష్ట్రాలపై ఎక్కువ దృష్టి పెట్టారు. ఒక్క బిజెపి పార్టీకే 370 సీట్లు రావాలని అదే ఎన్డీయే కూటమికి 400 సీట్లకుపైగా సాధించాలన్న లక్ష్యంతో ఉన్న ప్రధాని మోడీ, బిజెపిలు రెండూ కూడా దక్షిణాది రాష్ట్రాలపై ఫోకస్ పెంచాయి.



## మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు

### కర్ణాటక మాజీ సిఎంపై పోక్సో కేసు నమోదు

**బెంగళూరు, మార్చి 15:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యడ్యూరప్పపై పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. గత నెలలో బెంగళూరులోని తన నివాసంలో మైనర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న అభియోగాలపై అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు. 81 యేళ్ల యడ్యూరప్ప తన కుమార్తెపై అత్యాచారం చేశారని, తమకు న్యాయం చేయాలని, పూర్తి విచారణ కోరుతూ సిట్‌ను ఏర్పాటు చేయాలంటూ ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అత్యాచారం జరిగిన తర్వాత యడ్యూరప్ప క్షమాపణలు చెప్పారని, ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని కోరినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదుతో అధికారులు యడ్యూరప్పపై కేసు పెట్టారు. బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టంలోని సెక్షన్ 8 (లైంగిక వేధింపులకు పాల్పడటం), ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 354(ఎ) (లైంగిక వేధింపు) కింద కేసు నమోదు చేశారు. ఈ ఆరోపణలపై మాజీ సిఎం స్పందించారు. కొద్ది రోజుల క్రితం ఓ మహిళ తన కూతురిని తీసుకొని తన వద్ద వచ్చారని చెప్పారు. వారు సమస్యను పరిష్కరించాలని కోరినట్లు చెప్పారు. దీంతో తాను ఆ సమస్యను పరిష్కరించాలని కోరుతూ నగర పోలీసు కమిషనర్‌కు ఫోన్ చేసినట్లు తెలిపారు. ఇంత జరిగినా వారు తనకు వ్యతిరేకంగా ఎందుకు మాట్లాడుతున్నారో ఇప్పటికీ అర్థంకావడంలేదని యడ్యూరప్ప అన్నారు. వారి ఇబ్బందులు చూడలేక కొంత డబ్బు కూడా ఇచ్చినట్లు వివరించారు.

## బెంగాల్‌లో తృణమూల్‌కు షాక్: ఇద్దరు సిట్టింగ్ ఎంపిలు బిజెపిలోకి



**కోల్‌కత్తా, మార్చి 15:** లోక్‌సభ ఎన్నికలకు వివిధ పార్టీల్లో టికెట్లు రాని అభ్యర్థులు,సిట్టింగ్‌లు వెనకాముందూ చూడకుండా పార్టీలు మారిపోతున్నారు. ప్రస్తుతం కోల్‌కత్తాలో ఇదే కొనసాగుతోంది. తృణమూల్ కాంగ్రెస్‌కు ఒక్కసారిగా షాక్ తగులుతోంది. ప్రతిపక్ష నాయకుడు సువేందు అధికారి తమ్ముడు దివ్యేందు అధికారి బిజెపిలో చేరుతున్నట్లుప్రకటించారు. సువేందు సోదరునితోపాటు టిఎంసి బారక్‌పూర్ ఎంపి అర్జున్ సింగ్ సైతం అధికారపార్టీని వీడి బిజెపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. 2021 అసెంబ్లీఎన్నికల్లోనే సింగ్ టిఎంసిలోలో చేరారు. ఇక దివ్యేందు అయదితే ప్రస్తుతం టిఎంసి ఎంపిగా తమ్లుక్ లోక్‌సభ నియోజకవర్గంనుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నరు. అంతకుముందు టిఎంసి సీనియర్ నాయకుడు సిట్టింగ్ ఎమ్మెల్యే తపస్ రాయ్ కూడా బిజెపిగూటికి చేరిపోయారు. పార్టీలోని అన్ని పదవులకు రాజీనామాచేసి బిజెపిలో చేరుతూ తాను పార్టీ మారడానికి కారణం టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ, ఆపార్టీ అనుసరిస్తున్న విధానాలేనని విమర్శించారు. ఇడి అధికారులు తపై చేసిన దాడిలో తనను ఎంతమాత్రం టిఎంసి పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఉత్తర బెంగాల్ పర్యటనలో ప్రతిపక్ష నేత సువేందు అధికారి ఈప్రాంతాలన్నింటిపైనా మంచిపట్టు ఉన్న వారు కావడం వల్లనే ఇద్దరు సోదరులను బిజెపి తనవైపు లాక్కుంటున్నది. ఉత్తర బెంగాల్ ప్రజలు నిరంతరం ప్రధాని మోడీతోనే ఉంటారని సువేందు ఈ సందర్భంగా ప్రకటించారు. మొత్తం 20 నియోజకవర్గాలకు అభ్యర్థులపేర్లను ప్రకటించిన టిఎంసి బారక్‌పూర్ స్థానానికి మాత్రం ప్రకటించలేదు. దీనితో నిరాశచెందిన సింగ్ తన సోషల్ మీడియా ఖాతా ప్రొఫైల్‌ను కూడా మార్చేసి మళ్లీ మోడీయే తథ్యం అన్న నినాదాన్ని పోస్టుచేసారు.

## రష్యా అధ్యక్ష ఎన్నికల కోసం కేరళలో పోలింగ్!

**తిరువనంతపురం, మార్చి 15:** రష్యా అధ్యక్ష ఎన్నికల్లో భాగంగా కేరళలోనూ పోలింగ్ కొనసాగుతోంది. రష్యా అధ్యక్ష ఎన్నికలకు శుక్రవారం పోలింగ్ ప్రరాంభమైంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రక్రియలో ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే ఎన్నికల కోసం మనదేశంలో కేరళలోపోలింగ్ ఏర్పాట్లు చేశారు. ఈ రాష్ట్రంలో నివసించే రష్యన్ పౌరులు ఇక్కడి నుంచి అధ్యక్ష ఎన్నికల్లో తమ ఓటు హక్కు వేసేందకు వీలుగా దీన్ని ఏర్పాటు చేశారు. తిరువంతపురంలోని రష్యన్ హౌస్ (ఆనరరీ కాన్సులేట్ ఆఫ్ రష్యన్ ఫెడరేషన్‌లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తమ పౌరులు ఈ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవచ్చని హౌస్ డైరెక్టర్ రతీశ్ నాయర్ తెలిపారు. 'రష్యా అధ్యక్ష ఎన్నికలకు కాన్సులేట్‌లో పోలింగ్ నిర్వహించడం ఇది మూడోసారి. ఇక్కడ స్థిరపడిన రష్యన్ పౌరులు, పర్యటకుల కోసం దీన్ని ఏర్పాటు చేశాం. ఇక్కడి నుంచే కొత్త అధ్యక్షుడిని ఎన్నుకునేందుకు పౌరులు ఉత్సాహం చూపిస్తుండటం ఆనందంగా ఉంది' అని ఆయన వెల్లడించారు. మార్చి 17 వరకు రష్యా అధ్యక్ష ఎన్నికలు జరుగనున్నాయి. ఆ తర్వాత కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు. ఈఎన్నికల్లో అధ్యక్షుడు పుతిన్‌కు ప్రత్యర్థులుగా కేవలం ముగ్గురు అభ్యర్థులనే అక్కడి కేంద్ర ఎన్నికల కమిషన్ అనుమతించింది. లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందిన లియోనిడ్ స్లట్ స్కీ, న్యూ పీపుల్ పార్టీ వ్లాడిస్లవ్ దవాంకోవ్, కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన నికోలయ్ ఖరితోనోవ్ పోటీలో ఉన్నారు. ఈ ముగ్గురూ క్రెమ్లిన్ అనుకూలురే అని తెలుస్తోంది. వ్లాదిమిర్ పుతిన్ రెండు దశాబ్దాలకు పైగా అధికారంలో కొనసాగుతున్నారు.

## దేశంలోనే తొలి అండర్ వాటర్ రివర్ మెట్రో ప్రారంభించిన ప్రధాని



**కలకత్తా, మార్చి 15:** దేశంలోనే నీటి అడుగున నడిచే తొలి మెట్రో మార్గాన్ని ప్రధాని మోడీ ప్రారంభించారు. కోల్‌కత్తా లోని ఎస్ప్లానేడ్ నుంచి హౌరా మైదాన్ వరకు దేశంలోనే తొలి అండర్ రివర్ మెట్రో సర్వీసు ప్రారంభమైంది. ఈ మార్గంతో పాటు రూబీ-గారియా, తరటాలా-మజెర్ హట్ అనే మరో రెండు మార్గాలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి అండర్ వాటర్ మెట్రోలో ప్రయాణించారు. ప్రధానిని చూసేందుకు ఉదయం నుంచే ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ వద్ద గుమి గూడారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సీవీ ఆనంద్ బోస్, ప్రతిపక్షనేత సువేందు అధికారి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సుకాంత్ మంజుదార్ పాల్గొన్నారు. ఎస్ప్లానేడ్ మెట్రో స్టేషన్ నుంచి అనేక మెట్రో ప్రాజెక్టులను ప్రారంభించిన తర్వాత విద్యార్థులతో హుషారుగా, ఉల్లాసంగా సంభాషించారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ప్రధాన మంత్రి ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

'ఇది కలకత్తా ప్రజలకు చాలా ప్రత్యేకమైన రోజు. నగరంలో మెట్రో బాగా అభివృద్ధి చెందింది. ఇది కమ్యూనికేషన్ వ్యవస్థను వేగవంతం చేస్తుంది. ట్రాఫిక్ రద్దీని తగ్గి స్తుంది.' అని అన్నారు.

## పౌరసత్వ సవరణ చట్టంపై అమెరికా ప్రకటన తీవ్రంగా తప్పుబట్టిన భారత్



**న్యూఢిల్లీ, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) విషయంలో అగ్రరాజ్యం అమెరికా ప్రకటనపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయం భారత అంతర్గత విషయమని స్పష్టం చేసింది. ఈ మేరకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ మాట్లాడుతూ 2019కుచెందిన పౌరసత్వ సవరణ చట్టం దేశానికి సంబంధించిన అంతర్గత విషయమని, ఇది దేశసమగ్ర సంప్రదాయాలకు, మానవ హక్కుల విషయంలో తమ దీర్ఘకాల నిబద్ధతకు అనుగుణంగా రూపొందించినట్లు వెల్లడించారు. అఫ్గానిస్థాన్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో హింసకు గురై 2014 వరకు భారత్‌కు వలస వచ్చిన హిందూ, సిక్కు, జైన, బౌద్ధ, పార్శీ, క్రైస్తవ వర్గాలకు చెందిన మైనారిటీలకు భారత పౌరసత్వం, భద్రతకల్పించే ఉద్దేశంతో ఈ చట్టం తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. ఈచట్టం ఏ పౌరుడి హక్కులను తొలగించదని అన్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. పౌరసత్వ సవరణ చట్టం పౌరసత్వం ఇవ్వడం, పౌరసత్వం తీసివేయడం గురించి కాదని అన్నారు. ఇది అందరికీ అర్థం కావాలన్నారు.

'ఇది ఏ దేశపు జాతీయత లేని వ్యక్తి సమస్యను పరిష్కరిస్తుంది. మానవ హక్కులకు మద్దతు ఇస్తుంది. మానవ గౌరవాన్ని అందిస్తుంది' అని పేర్కొన్నారు.

# ఆందోళనకు గురిచేస్తోన్న భారత పౌరసత్వ సవరణ చట్టం

## నిశితంగా పరిశీలిస్తున్నాం: అమెరికా కీలక వ్యాఖ్యలు

**వాషింగ్టన్, మార్చి 15:** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) అమలు కోసం భారత్ ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌పై అగ్రరాజ్యం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశం తమను ఆందోళనకు గురిచేస్తోందని పేర్కొంది. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగశాఖ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ గురువారం అన్నారు. 'మార్చి 11న వచ్చిన సిఎఎ నోటిఫికేషన్‌పై మే ఆందోళన చెందుతున్నాం. దీన్ని ఎలా అమలు చేయనున్నారో నిశితంగా గమనిస్తున్నాం. మత స్వేచ్ఛ, చట్ట ప్రకారం అన్ని వర్గాల వారిని సమానంగా చూడడం ప్రజాస్వామ్య మూలసూత్రం' అని విలేకరులుఅడిగిన ఒప్రశ్నకు మిల్లర్ సమాధానమిచ్చారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గానిస్థాన్‌ల నుంచి వలస వచ్చిన ముస్లిమేతర శరణార్థుల వద్ద తగిన పత్రాలు లేకపోయినా వారికి సత్వరం మన పౌరసత్వాన్ని ఇచ్చేందుకు వీలుగా కేంద్రం సిఎఎ-2019ను తీసుకొచ్చిన విషయం తెలిసిందే.

దీనికి 2019లోనే పార్లమెంట్, రాష్ట్రపతి ఆమోదం కూడా లభించాయి. కానీ, విపక్షాల ఆందోళనలు, దేశ్యాప్తంగా నిరసనల కారణంతో దీన్ని వెంటనే అమల్లోకి తీసుకురాలేదు. తాజాగా సార్వత్రిక ఎన్నికలకు ముందు దీని అమలు విధివిధానాలను పేర్కొంటూ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని వల్ల ముస్లింల పౌరసత్వం పోదని కేంద్రం స్పష్టం చేసింది.

## జపాన్‌లో భూకంపం.. అణు ప్లాంట్ మూసివేత

**టోక్యో, మార్చి 15:** జపాన్‌లోని ఫుకుషిమాలో భూకంపం వచ్చింది. దీంతో అప్రమత్తమైన అధికారులు అణుకేంద్రాన్ని మూసివేశారు. జపాన్ అణుకేంద్రం ఉన్న ఫుకుషిమా ప్రాంతంలో మరో సారి భూకంపం వచ్చింది. దీని తీవ్రత 5.8గా నమోదైంది. ఫలితంగా అక్కడ ఉన్న అణు విద్యుత్ప్లాంట్‌ను తాత్కాలికంగామూసివేశారు. 2011లో వచ్చిన సునామీ కారణంగా ఇది తీవ్రంగా దెబ్బతిన్న విషయం తెలిసిందే. 'ప్రస్తుతం ఏఎల్‌పీఎస్ ట్రీటెడ్ వాటర్ డిశ్చార్జ్ కేంద్రంలో ఎటువంటి సమస్య తలెత్తలేదు. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్లాంట్‌ను మూసి వేశాం' అని టోక్యో ఎలక్ట్రిక్ పవర్ కంపెనీ (టెప్కో)శుక్రవారం ఎక్స్ వేదికగా వెల్ల డించింది. ఈ నిర్ణయంతో దైచీ అణు విద్యుత్తు కేంద్రం నుంచి వ్యర్థ జలాలను సముద్రంలోకి విడుదలచేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. ఇక్కడ ఎటువంటి రేడి యేషన్ లీకులను గుర్తించలేదని టెప్కో చెబు తోంది. మానిటరింగ్ పోస్టుల్లో రీడింగ్స్ కూడాసాధారణంగా ఉన్నట్లు పేర్కొంది. గతేడాది ఆగస్టులో టెప్కో ఇక్కడినుంచి శుద్ధి చేసిన వ్యర్థజలాలను మెల్లగా పసిఫిక్‌సముద్రంలోకి విడుదలచేయడం మొదలు పెట్టింది. ఈకేంద్రంలో 540ఒలింపిక్ స్విమ్మింగ్ పూల్స్‌కు సమానమైన జలాలుఉన్నాయి. 2011 ప్రమాదం తర్వాత దైచీ అణుకేంద్రం నుంచి వీటిని సేకరించారు.

# ఆర్తమురు లో సుదర్శన హెూమం వైభవంగా బ్రహ్మోత్సవం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త**

మండపేట మండలం అర్తమూరులో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 16వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఐదో రోజు ఉదయం నిత్య పూజలు సుదర్శన హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళలచే అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. పూజలో పాల్గొన్న మహిళలకు సత్తి మాణిక్యం జ్ఞాపకార్థం వారి కుమారులు వీర రాఘవరెడ్డి సత్యవేణి దంపతులు లక్ష్మణ రెడ్డి అపరంజి దంపతులచే లక్ష్మీ వస్త్రాలు బహూకరించారు. ద్వారపూడి సాయిబాబా ఆలయ వ్యవస్థకు చైర్మన్ నాగబాబు పర్యవేక్షణలో ఆలయ భక్త మండలి చైర్మన్ సత్తి బుల్లి స్వామి రెడ్డి, శ్రీదేవి దంపతులు,కన్వీనర్ కర్రీ బాపిరెడ్డి శ్రీ మహాలక్ష్మి దంపతులు చే స్వామివారికి సహస్ర దీపాలంకరణ సేవ కన్నుల పండుగ నిర్వహించారు. కర్రి శ్రీ మహాలక్ష్మి, కోనాల కమల సిరంగు వాణి బృందం ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తి గీతాలాపన కోలాట నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు ఆధ్వర్యంలో చోరోత్సవం దీపోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ప్రధాన భక్త ప్రతినిధిగా ఆలమూరుకు చెందిన ముకుందేశ్వర స్వామి, రావులపాలెం శ్రీ విజయ ఎమర్జెన్సీ ఆర్థోపెడిక్ ఆసుపత్రి వైద్యులు కొవ్వూరి వీర్రెడ్డి శ్రీ లక్ష్మీ దంపతులు పాల్గొన్నారు. కన్వీనర్ కర్రీ బాపిరెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, వెలగల శివారెడ్డి, శివయ్య, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.






తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
16 శనివారం, మార్చి 2024




# మార్చి 17 వ తేదీన జిల్లాలో గ్రూప్ వన్ పరీక్షలకు హాజరు కానున్న 8 వేల 258 మంది అభ్యర్థులు

## జిల్లాలో ఏపిపిఎస్సి గ్రూప్ -1 పరీక్షలకు 25 కేంద్రాలు : జేసి తేజ్ భరత్






**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త**

జిల్లా పరిధిలో మార్చి 17 వ తేదీ ఆదివారం 25 పరీక్షా కేంద్రాలలో ఏపిపిఎస్సి గ్రూప్ 1 పరీక్షలు అత్యంత పకడ్బందీ గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎపీపి ఎస్సి నోడల్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ అన్నారు.సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో గ్రూప్ 1 పరిక్షల నిర్వహణ నేపథ్యంలో గ్రూప్ వన్ పరీక్షల నిర్వహణ పై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ మాట్లాడుతూ, మార్చి 17 వ తేదీ ఆదివారం తూర్పు గోదావరీ జిల్లా పరిధిలోని 25 పరీక్షా కేంద్రాలలో గ్రూప్ 1 ఎపిపిఎస్సి పరీక్షల నిర్వహణా కోసం అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వ సర్వీసులల్లో గ్రూప్ వన్ పరీక్షలు అత్యంత ప్రాధాన్యత కలిగిన పరీక్షగా పేర్కొ న్నారు. పరీక్షలకు సంసిద్ధం అయిన అభ్యర్థులు అధిక శాతం హాజరు కానున్న ట్లు తెలిపారు. ఆయా కేంద్రాలలో హాజరయ్యే అభ్యర్థులకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలన్నా రు. విద్యుత్, త్రాగునీటి, తది తర కనీస అవసరాలు, మెడికల్ క్యాంపులు అందుబాటులో ఉంచడం జరిగిందని స్పష్టం చేశారు. ఉదయం పేపర్ 1 పరిక్ష ఉదయం 10.00 నుంచి మ.12.00 గంటల వరకు , మధ్యహ్నం పేపర్ 2 పరీక్ష మ.2.00 గంటల నుంచి సా.4.00 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షా కేంద్రాలలోనికి ఆయా కేంద్రాల కళాశాలల చీఫ్ సూపరిం టెండెంట్లు , ఇన్విజిలేటర్లు , రూట్ ఆఫీసర్లు , లైజన్ ఆఫీసర్లు , పరిశీలకులు తగిన మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు భద్రపరిచెందుకి తగిన ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆర్టిసి, రవాణా శాఖ అధికారులు ఆయా రూట్లలో బస్సు లు, ఆటోలని అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతీ కేంద్రం వద్ద మెడి కల్ క్యాంపు ఉంచాలన్నారు. 25 కాలేజీల్లో 25 జిల్లా స్థాయి అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చెయ్యాలని , పగడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ఒక్క పెన్ను తప్ప ఏమి తీసుకు రాకుండా జాగ్రత్త తీసుకోవాలని కాలేజి యాజమాన్యాలను, అధికారులను, పోలీసులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించడానికి 25 కాలేజీల్లో 353 రూములు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు , నిరంతర విద్యుత్ , ఇతర అనుబంధ ఏర్పాట్లు చేయాలన్నారు.

**అభ్యర్థులకు సూచనలు:-**

పేపర్ -1 పరీక్ష ఉదయం 10.గంటల నుండి మద్యాహ్నం 12.గంటల వరకు నిర్వహిస్తామని, అభ్యర్థులను పరీక్షా కేంద్రములోనికి ఉదయం 9.00 నుండి 9.45 వరకు అభ్యరులను అనుమతించబడును.ఉ.9.45 గంటల తరువాత పరీక్ష హాలు లోనికి అభ్యర్థులను అనుమతించడం జరుగదు.పేపర్ -2 పరీక్ష మ.2.గంట నుండి 4.గంటవరకు జరుగును. అభ్యర్థులను పరీక్షా కేంద్రములోనికి మ.1గంట నుండి 1.45 వరకు అభ్యరులను అనుమతించబడును. మ.1.45 గంటల తరువాత పరీక్ష హాలు లోనికి అభ్యర్థులను అనుమతించడం జరుగదు .అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటుగా ఒక ఒరిజినల్ ఫోటో (పాస్ పోర్టు, పాన్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, ప్రభుత్వ గుర్తకింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఆధార్ కార్డు తో హాజరు కావలెను. హాల్ టికెట్ నందు ఫోటో లేక పోయినా, ఫోటో సరిగా లేని అభ్యర్థులు గెజిటెడ్ అధికారి సంతకముతో 3 పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటో లతో హాజరు కావలెను పరీక్షా కేంద్రము లోపలకు సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్, స్మార్ట్ వాచ్ లతో పాటు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరములు అనుమతించబడవు.ఈ సమావేశంలోనే డి ఆర్వో జి. నరసింహులు, అదనపు ఎస్పీ పి. అనిల్ కుమార్ , ఏపీపీఎస్సీ అసిస్టెంట్ సెక్రటరీ సందు సాయి ప్రకాష్, సెక్షన్ ఆఫీసర్ పీ. దిల్లేశ్వరరావు , కాలేజి ప్రిన్సిపల్స్, ప్రతినిథులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ డాక్టర్ మాధవీలతను మర్యాదపూర్వంగా కలిసిన పశు సంవర్ధక అధికారి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చు 15 ప్రభాతవార్త**

జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాసరావు బాధ్యత లు స్వీకరించిన అనంతరము గురువారము జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత ను ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత అభినందనలు తెలియజేశారు. మాట్లాడుతూ, జిల్లాలో పెద్ద ఎత్తున అమూల్ బల్క్ మిల్క్ %౦%యూనిట్స్ కు పాల వెల్లువ సేకరణ కేంద్రాల ద్వారా పాల సేకరణ లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. ఆమేరకు ప్రతి రోజు ఆయా కేంద్రల నుంచి 160 లీటర్లు మేర పాలను సేకరించాలనీ అన్నారు.గుంటూరు జిల్లా తాడికొండ ఏరియా వెటర్నిటీ ఆసుపత్రిలో సహాయ సంచాలకులుగా పనిచేస్తున్న టి. శ్రీనివాస రావు ఉప సంచాలకులు గా పదోన్నతి పొంది తూర్పు గోదావరీ జిల్లా పశు సంవర్ధక అధికారిగా లో విధులకు హాజరు కావడం జరిగింది. 1993 లో చిలకలూరి పేట మండలము పశువుల ఆసుపత్రిలో సహాయ పశు వైద్యులు గా జాయిన్ అయ్యారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డి ఎ హెచ్ వో డా టి. శ్రీనివాస రావు, కొవ్వూరు డివిజన్ పశు సంవర్ధక అధికారి జీ. రాధాకృష్ణ లు ఉన్నారు.



# ఏ. మల్లవరం కళాశాల ప్రిన్సిపాల్ సస్పెండ్

**రౌతులపూడి, మార్చి 15 ( ప్రభాతవార్త):**

మండలంలోనిఏ.మల్లవరంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్, జూనియర్ తెలుగు లెక్చరర్ డి ప్రసాదానమును ఏపీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఇ ఐ ఎస్ సెక్రటరీ డాక్టర్ మహేష్ కుమార్ రావిలాల సస్పెండ్ చేస్తూ ఆర్ సి నెంబర్. డి ఐ ఎస్ సి. కేస్/ జెడ్-11/2375068/2024 ఉత్తర్వులు జారీ చేశారు. కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఎదురుగా బీరు త్రాగడంతో పాటు ఆ బాటిళ్లను విద్యార్థులకు ఇచ్చిన వీడియో ఉన్నతాధికారుల దృష్టికి వెళ్ళింది. అంతేకాకుండా ప్రిన్సిపాల్ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం పైన చర్యలు చేపట్టినట్లు ఆ ఉత్తర్వులో పేర్కొన్నారు. సెక్రటరీ అనుమతి లేకుండా ప్రిన్సిపాల్ హెడ్ క్వార్టర్ దాటి వెళ్లరాదన్నారు. మరొకరిని ఇన్చార్జి ప్రిన్సిపల్ గా నియమించాలని జిల్లా కోఆర్డినేటర్ ను ఆదేశించారు.




# అగ్నిస్టోమ యాగం..పరిసమాప్తం..

## సకల మానవాళి శ్రేయస్సుకే యాగం నిర్వహణ..







**అంబాజీపేట,మార్చి 15,ప్రభాతవార్త..**

కఠోరమైన దీక్ష, నియమ నిష్ఠలు, ఉద్దండులైన వేద పండితులతో మండలంలోని పుల్లేటికుర్రు శివారు వ్యాఘ్రేశ్వర స్వామి వారి ఆలయ వద్ద గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న అగ్నిస్టోమ యాగం శుక్రవారం నాటి క్రతువుతో సమాప్తమైయింది. యాగ విశిష్టతపై తిరుపతికి చెందిన శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ వేదిక్ డీన్ దువ్వూరి ఫణి యజ్ఞేశ్వర యాజులు, రాజమహేంద్రవరంలోని దత్తాత్రేయ గురుకుల పాఠశాల వ్యవస్థాపకులు గుళ్ళపల్లి సీతారామచంద్ర ఘనాపాఠీ, కోనసీమలోని ప్రముఖ వేద పండితులు ఆకెళ్ళ సూర్యనారాయణ అవధాని( మేఘనాథ్)లు మాట్లాడుతూ నేటి సమకాలంలో అగ్నిస్టోమయాగం చేయటం ఎంతో వ్యయ ప్రయాసలతో కూడుకున్నదన్నారు.యాగ నిర్వహణకు కోటి రూపాయలు పైబడి ఖర్చయిందని, ఇలాంటి యజ్ఞ యాగాలు వల్ల సకల మానవాళికి మంచి జరుగుతుందన్నారు.గత ఐదు రోజులుగా ప్రత్యేక క్రతువులు నిర్వహిస్తున్నారని,సుబ్రహ్మణ్యుని ద్వారా ఇంద్రాది దేవతలను ఆహ్వానించి హవిస్సును అందించారన్నారు. ఈ అగ్నిస్టోమ యాగం వేదంలో ఎలా చెప్పబడిందో తూచా తప్పకుండా నిర్వహించామని మానవాలందరికీ మంచి ఫలితాలు అందుతాయన్నారు. యాగ కర్త యజమానులైన ఆకెళ్ళ వ్యాఘ్రేశ్వర వెంకట రామ సూర్య సుబ్రహ్మణ్య నరసింహ హవిర్యాజి శర్మ, సీతానాగ మహాలక్ష్మి దంపతులు ఇకపై సోమయాజి శర్మ, సోమ పేధిని సీతా నాగమహాలక్ష్మిలుగా పిలవబడతారని పేర్కొన్నారు. ముఖ్యంగా వైదిక కర్మలైన యజ్ఞ నిర్వహణతో పాటు గో సంరక్షణ చేయాలని, వేదవిద్యకు ప్రోత్సాహం ఇవ్వాలని, పండితులు పేర్కొన్నారు. యాగ నిర్వహణలో ఆఖరి రోజు అయిన శుక్రవారం మహారాత్రం, మార్జనం, సవనీయ యాగం, ప్రాతస్సవనము, స్తుత శస్త్రములు,మాద్యందిన,తృతీయ సవనములు,యజ్ఞ పాయస మహా ప్రసాదం,ఉదయనీయామిక్షలు, వైష్ణవి పూర్ణాహుతి, మహాదాశీర్వచనము, నిర్వహించారు. గత ఐదు రోజులుగా సుమారు 25వేల మందికి భారీ అన్నప్రసాద వితరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ ఆహారాన్ని రెండుపూటలా ఒరిస్సా కు చెందిన రమేష్ మిత్ర బృందం తయారు చేశారు.అగ్నిస్టోమ యాగంను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మానేపల్లి అయ్యాజీ వేమ దర్శించారు.

# జీవరాశిలోను పరమాత్ముని చూసే ప్రయత్నమే ఆధ్యాత్మిక మార్గం

## వ్యాసాశ్రమ పీఠాధిపతి.



**అమలాపురం,మార్చి15,ప్రభాతవార్త**

నల్లమిల్లి శ్రీ సద్గురు గీతాశ్రంలో గల శ్రీ మురళీకృష్ణ మందిరంలో ఏర్పేడు వ్యాసాశ్రమ వ్యాసపీఠ పీఠాధిపతి పూజ్యశ్రీ శ్రీ శ్రీ పరిపూర్ణానంద గిరి అనుగ్రహ భాషణ చేశారు.జరిగిన కార్యక్రమం లో శ్రీ స్వామి వారు మాట్లాడుతూ యజ్ఞయాగాదులు నిర్వహించటం, దానధర్మాలు చేయటం,మంత్ర జపం,తపస్సు,సేవ చేయటం వలన జ్ఞానవైరాగ్యాలు కలుగు తాయని శ్రీకృష్ణ పరమాత్మ భోధించారని ఆయన తెలిపారు. కేవలం మానవులలో మాత్రమే కాదు,సమస్త జీవరాశిలోను భగవంతున్ని చూడాలని ఆయన అన్నారు.ఏ జీవికి మనవల్ల అపకారం జరగకుండా, చేతనైనంత ఉపకారం జరిగేలా జీవించటమే జీవిత పరమార్ధమని, అదే అసలైన ధార్మిక మార్గమనిఉపదేశించారు.ఈ సందర్భంగా శ్రీ స్వామి వారికి పాదపూజలు, తులాభారం నిర్వహించారు. కార్యక్రమంలో మాతా బ్రహ్మానంద గిరి, మాతా ప్రవానంద గిరి, మాతా పరబ్రహ్మానంద గిరి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

## - ఆలయ వ్యవస్థాపక చైర్మన్

**ఆత్రేయపురం, మార్చి 15( ప్రభాత వార్త )**

మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి నవమి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు) శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులు, సోదరులు పాతపాటి రామాంజనేయ రాజు దంపతులు పాల్గొని పూజా కార్యక్రమాలనుప్రారంభించారు. ఉదయం సంకల్పం, విశ్వక్సేన పూజ, పుణ్యాహ వచనం, దీక్షా ధారణ, అకల్మష హోమం, బిగ్ దేవత ప్రార్థన, పుట్టమన్ను సంగ్రహణం, అంకురార్పణ, అగ్ని మధనం, అగ్ని ప్రతిష్టాపన, వాస్తు పూజ, హోమము, ధ్వజారోహణ కార్యక్రమాలను ఆగమ శాస్త్ర ప్రకారం గా శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు ( రమణ బాబు ), సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్యసాయి గార్ల పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, కుమార్, వేద పండితుల బృందం సభ్యులు నిర్వహించారు. కాగా ఈ మొదటిరోజు బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి హాజరయ్యారు. ఈయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, వేద ఆశీస్సులు తీర్థప్రసాదాలు అందజేశారు. రాత్రి వైభవంగా శేష వాహనోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులకు ఉచిత అన్న ప్రసాదాల పంపిణీకార్యక్రమాలు నిర్వహించారు.





# మాదిగ సామాజిక వర్గంనకు సముచిత స్థానం కల్పించాలి..

**అంబాజీపేట,మార్చి 15, ప్రభాతవార్త..**

పి.గన్నవరం నియోజవర్గంనకు చెందిన మాదిగ సామాజిక వర్గానికి తెలుగుదేశం పార్టీలో రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని ఆ వర్గానికి చెందిన ముఖ్య నాయకులు టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు, శాసనమండలి ప్రతిపక్ష నేత యనమల రామకృష్ణుడుకి వినతిపత్రం సమర్పించారు. కాకినాడ జిల్లా తుని (తేటగుంట)లో రామకృష్ణుడుని టిడిపి హెచ్ఆర్డి సభ్యులు,దళితరత్న నేదునూరి వీర్రాజు, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు,యువ నాయకుడు మంద రాజేష్ లు శుక్రవారం కలిశారు. కోనసీమలో ఉన్న మూడు అసెంబ్లీ ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గాలలో ఎస్సీలలో మాల సామాజిక వర్గానికే ప్రాధాన్యత కల్పిస్తున్నారని, మాదిగ సమాజిక వర్గానికి రాజ్యాంగబద్ధ పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మాదిగ సామాజిక వర్గీయులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేస్తానని యనమల రామకృష్ణుడు తెలిపారని వారు చెప్పారు. అనంతరం రామకృష్ణుడుకి పూలబొకేను అందించి కృతజ్ఞతలు తెలిపారు.



# రొయ్యల మేత వ్యాన్ బోల్తా..

**అంబాజీపేట,మార్చి 15, ప్రభాతవార్త..**

ముక్కామల-అమలాపురం బైపాస్ రోడ్డులో రొయ్యల మేతతో వెళుతున్న వ్యాన్ శుక్రవారంఉదయం అదుపుతప్పి పక్కనే ఉన్న పంట బోదెలో బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపినవివరాలు ఇలా ఉన్నాయి. కొవ్వూరు నుంచి అమలాపురం వైపు రొయ్యల మేతతో వెళుతున్నవ్యాను మొసలపల్లి సమీపంలో అదుపుతప్పి పల్టీకొట్టింది. వ్యానులో ప్రయాణిస్తున్న డ్రైవర్తోపాటు మరొకరు సురక్షితంగా బయటపడ్డారన్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రధానరహదారిలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.



# మొబైల్ అన్న క్యాంటీన్ తో ఆకలి తీరుస్తున్న కటకంశెట్టి బాబీ

**కాకినాడ రూరల్ ,మార్చి15(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ కాకినాడ రూరల్ కో కో ఆర్డినేటర్ , మాజీ తెలుగు యువత అధ్యక్షుడు కటకం శెట్టి వెంకట ప్రభాకర్ (బాబి ) ఆధ్వర్యంలో గత 295 రోజులుగా మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు భోజన సదుపాయాన్ని కల్పించి ఆకలి తీరుస్తున్నారు. గతంలోతెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన అన్నా క్యాంటీన్ ద్వారా పేద ప్రజలకు, బాటసారిలకు నామమాత్రపు రుసుముతో ఆకలి తీర్చే వారు. శుక్రవారం రూరల్ మండలం ఇంద్ర పాలెం జెడ్ బ్రిడ్జి సమీపంలో అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 200 మందికి భోజనాన్ని అందించారు. కటకంశెట్టి ఆధ్వర్యంలో ప్రారంభించిన అన్న క్యాంటీన్ నియోజకవర్గం లో ప్రతిరోజు వివిధ ప్రాంతాల్లో భోజనాలను అందిస్తున్నారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్లు మూతపడ్డాయి . తన సొంత ఖర్చుల తో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్న కటకం శెట్టి బాబి సేవలను పలువురు కొనియాడారు.



# అభివృద్దే లక్ష్యంగా పనిచేశా

## పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు

**పిఠాపురం, మార్చి 15, ప్రభాతవార్త :**

పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం కష్టపడి పనిచేశానని ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులలో భాగంగా ఏపీవివిపి నిధుల నుండి రూ. 98.80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆసుపత్రి ప్రాంగణంలో దాతల సహకారంతో ఏర్పాటుచేసిన ఆరో ప్లాంటును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొరబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టానన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్నారని, అడిగిన వెంటనే నిధులను నియోజకవర్గానికి మంజూరు చేసి అభివృద్ధికి సహకరించారని తెలిపారు. ప్రజలకు అవసరమైన విద్య, వైద్యం ప్రభుత్వ పాలనలో రెండూ తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత విద్య, వైద్య వ్యవస్థలలో అనేక మార్పులు తీసుకొచ్చారన్నారు. కరోనా వంటి కష్టకాలంలో కూడా అధికారులు, వైద్య సిబ్బంది ఎంతో శ్రమించి పని చేశారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా అనేక రకాల వైద్య సేవలు అందుతున్నాయన్నారు. సమర్థవంతంగా పనిచేస్తున్న వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గండేపల్లి రామారావు (బాబీ), వైస్ చైర్మన్లు పచ్చిమల్ల జ్యోతి అప్పలరాజు, కొత్తపల్లి పద్మ బుజ్జి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ బొజ్జ దొరబాబు, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి డాక్టర్. పి సుజాత మరియు ఇతర వైద్య సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయకులు మటన్ లావరాజు, బాలిపల్లి రాంబాబు, సోమరౌతు లలిత, చింతాడ నేలవేణి మరియు ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి

## రూ.83.61లక్షల వ్యయంతో

## రోడ్లు, డ్రైయిన్లు నిర్మాణం......

**యానాం, మార్చి15, ప్రభాతవార్త:**

యానాం నియోజకవర్గం యానాంలో పలు గ్రామాలలో ఆది ద్రావిడ సంక్షేమ శాఖ, అలాగే ఎమ్మెల్యే నిధులతో సుమారు రూ. 83.61 లక్షల రూపాయల వ్యయంతో ఆయా గ్రామాల్లో రోడ్లు , డ్రెయిన్లు, అలాగే స్మశానవాటికల మరామత్తు పనులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ శుక్రవారం భూమి పూజ చేశారు. బెజవాడ గార్డెన్లోని మూడవ వీదిలో రూ. 14.94 లక్షలు, నాలుగవ వీదిలో రూ. 20.44 లక్షల తో రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. కురసాంపేట హిందూ స్మశానవాటికలో రూ. 18.54 లక్షలు, అలాగే క్రైస్తవ స్మశానవాటికలో రూ. 4.96 లక్షలతో మరమ్మత్తు పనులకు,మెట్టకూరులోని గణపతినగర్లో రూ. 4.68 లక్షలతో రోడ్లు, ఫరంపేట సొసైటీ భూములకు రూ. 16.08 లక్షలతో రోడ్లు, అన్యంగార్డెన్లో రూ. 3.93 లక్షలతో ఆయా అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గొల్లపల్లి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి ఆర్. మునిస్వామి, మున్సిపల్ ఇంచార్జీ కమీషనర్ ఖండవల్లి రామకృష్ణ,సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎ.ఈ. కుమార్,పోలిశెట్టి ఆదినారాయణ, చెల్లి గోఫి,ఎస్.ఐ. నూకరాజు, నాయకులు , కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి

## ప్రత్తిపాడు సిఐ శేఖర్ బాబు

## కత్తపూడి శంకవరం మల్లాపురంలో పోలీసులు కవాతు

**శంఖవరం మార్చి 15ప్రభాతవార్త**

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలంతా సహకరించాలనిప్రత్తిపాడు సిఐ శేఖర్ బాబు కోరారు. శంఖవరం మండలంలో సమస్యాత్మక గ్రామాలుగా గుర్తింపు పొందినపెద మల్లాపురం, శంఖవరం, కత్తిపూడి గ్రామాల్లో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సిఐశేఖర్ బాబు నేతృత్వంలో అన్నవరం పోలీసులు, కేంద్ర బలగాలు శుక్రవారం పోలీసు కవాతు నిర్వహించారు. శంఖవరంలోని ముఖ్య కూడలైన బస్టాండ్ ఆవరణలో ఎన్నికల నిర్వహణపై సిఐ శేఖర్ బాబు ప్రజలకుఅవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ మన ప్రజాస్వామ్యవ్యవస్థలో స్వేచ్ఛాయుతంగా జరిగే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతీ పౌరుని బాధ్యత అన్నారు. దానికి అనుగుణంగానే ప్రతీ ఒక్కరు ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలన్నారు. ఎన్నికల్లో ఎవ్వరు అలజడులు సృష్టించినా చట్టపరమైన చర్యలు తప్పవని, సంఘ విద్రోహ శక్తులు, అలజడులు సృష్టించే వారిపై పోలీసులు సాధారణ దుస్తుల్లో ఉండి నిఘా కొనసాగిస్తారని, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడినా, ప్రోత్సాహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకుని సమస్యాత్మక గ్రామాలను ప్రశాంత గ్రామాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఆయా గ్రామాల ప్రజలపైనే ఉందన్నారు. కార్యక్రమంలో అన్నవరం ఎస్ఐ కిశోర్, ఏఎస్ఐ రాజు, అన్నవరం పోలీసులు, కేంద్ర బలగాలు పాల్గొన్నారు




# జనసేన పార్టీలో భారీ చేరికలు

**కాకినాడ రూరల్,మార్చి 15(ప్రభాతవార్త):**

రూరల్ నియోజకవర్గ పరిధిలోని తూరంగి, 48వ డివిజన్ల నుండి సుమారు 300 మంది జనసేన పార్టీలో చేరారు. తూరంగి గ్రామంలోని డైవర్స్ కాలనీ జనసేన పార్టీ ఉపాధ్యక్షుడు పుప్పాల గోవిందు, జయప్రకాష్, రూరల్ నియోజకవర్గం టిడిపి కో కోఆర్డినేటర్ కటకం శెట్టి బాబి, టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొల్లా బత్తుల అప్పారావు ఆధ్వర్యంలో 48వ డివిజన్ వైసీపీ ఎస్సీ సెల్ నాయకుడు ఆనంద్ పాల్ టిడిపి ,బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ సమక్షంలో జనసేన పార్టీ తీర్థం తీసుకున్నారు. వారందరికీ పార్టీ కండువాలు వేసి నానాజీ ఆహ్వానం పలికారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి పార్టీలోకి రావడం జరిగిందని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి నానాజీ విజయానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలిక రమణ,మాగపు మహేష్, మ్మమ్మిడి వాసు, బొబ్బిలి గోవిందు, మామిడాల వెంకటేష్, గరికన పెద్దరాజు, చొక్కా సత్తిరాజు, సూర్య ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.




# కడియం మండలం గ్రామంలో రూ . 2.53 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం శంకుస్థాపన చేసిన: మంత్రి వేణుగోపాలకృష్ణ

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త**

పాలన సంస్కరణలో వ్యవస్థీకృత మార్పులను తీసుకురావడం వలన పేదవాడు పేదరికంపై జయించి ఆర్థికంగా బలోపేతం చెందుతాడనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని జిల్లా ఇన్చార్జి మంత్రి, బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం కడియం మండలంలో రు.2.53 కోట్ల రూపాయలతో వెంకాయమ్మ పేట, కడియపులంక, దోసాలమ్మ కాలనీ, జేగురుపాడు, మురగొండ గ్రామాలలో మంత్రి వేణుగోపాలకృష్ణ స్థానిక నాయకులు అధికారులతో కలిసి పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రజా అవసరాలను గుర్తించి వాటిని అమలు చేసే క్రమంలో పారదర్శకతతో ప్రామాణికంగా తీసుకొని సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రాలు, వెల్నెస్ సెంటర్లను ఈ గ్రామాల్లోనే అందుబాటులో ఉంచడం జరిగింది అన్నారు నేడు రాజమండ్రి రూరల్ నియోజక వర్గం కడియం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 2.53 కోట్ల రూపాయలతో పలు ప్రారంభోత్సవాలు శంకు స్థాపన చేయడం జరిగిందని పేర్కొన్నారు. పాలన సంస్కరణలో వ్యవస్థీకృత మార్పులను తీసుకురావడం వలన పేదవాడు పేదరికంపై జయించి ఆర్థికంగా బలోపేతం చెందుతాడు అనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి సీఎం జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా కష్టాల్లో, పేదరికంలో, వివక్షత లోనైన ప్రతి ఒక్కరికి సముచిత స్థానాన్ని కల్పించి చిత్తశుద్ధితో రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వ ఫలాలను సీఎం జగన్మోహన్ రెడ్డి అంకితభావంతో అందజేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. వెంకాయమ్మ పేట గ్రామంలో రు. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రు. 20.80లక్షలతో విలేజ్ హెల్త్ సెంటర్, రు. 40 లక్షలతో గ్రామ సచివాలయం, కడియపులంకలో రు. 40 లక్షలతో గ్రామ సచివాలయం, దోసాలమ్మ కాలనీలో రు. 21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం, మురమండ గ్రామంలో 23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రు. 60 లక్షల రూపాయలతో పాఠశాల అదనపు తరగతి గది ప్రారంభించుకున్నామని,అదేవిధంగా జేగురుపాడు గ్రామంలో రూడా నిధులు రు. 25 లక్షలతో మల్టీపర్పస్ యాక్టివిటీస్ సెంటర్ ను శంకుస్థాపన చేయడం జరిగిందని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. అనంతరం మంత్రి వేణుగోపాలకృష్ణ రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు బాలాజీ పేట నవభారత్ నగర్ లో గల పార్కులో రు. 11.60 లక్షల రుడా నిధులతో పిల్లల ఆట పరికరాలు, వాకింగ్ ట్రాక్ పనులను శంకుస్థాపన చేసి ప్రారంభించుకున్నామన్నారు ఈ కార్యక్రమంలో మంత్రి వెంట మండల సహకార సొసైటీ అధ్యక్షులు, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఈలి గోపాలం, జై గురు పాడు సర్పంచ్ యాదల సతీష్ చంద్ర స్టాలిన్, కడియం ఎంపీడీవో జి రాజు మనోజ్, రాజమండ్రి రూరల్ ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, పి ఆర్ ఎ ఈ లు సిహెచ్ త్రిమూర్తులు, సంపత్కుమార్,మండల వ్యవసాయాధికారి కే ద్వారక దేవి, స్థానిక నాయకులు కొత్తపల్లి శివాజీ ఊటుకూరు శైలజ, దాసరి శ్రీను, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దేవరపల్లి కి అగ్ని మాపక కేంద్రం మంజూరు

## కొత్తగా 18 పోస్టులో భర్తీకీ ఉత్తర్వులు

## - హెూం మంత్రి తానేటి వనిత

**పశ్చిమగోదావరి జిల్లా**

దేవరపల్లి మండలం, గోపాలపురం నియోజకవర్గంలో రు. 2 కోట్ల 74 లక్షలతో కొత్త అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడం , 18 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు హెూమ్ మంత్రి తానేటి వనీత శుక్రవారము తెలిపారు. దేవరపల్లి లో ఫైర్ స్టేషను ఏర్పాటు, అనుబంధ సిబ్బంది ని మంజూరు చేయాలని కోరడం తో సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గోపాలపురం నియోజకవర్గం ప్రజల తరపున హెూమ్ మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. తాము పంపిన ప్రతిపాదనను నిశితంగా పరిశీలించిన రూ .2 కోట్ల 74 లక్షల 33 ల ను రికరింగ్ నాన్ రికరింగ్ డిపాజిట్లు కింద నిధులు మంజూరు చెయ్యడం జరిగిందన్నారు. ఫైర్ స్టేషను లో 18 పోస్టులను భర్తీ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ 1, లీడింగ్ ఫైర్మెన్ 3, ఫైర్మెన్-13 మరియు స్వీపర్లతో కూడిన కొత్త ఫైర్ స్టేషన్ను పశ్చిమ గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలంలో త్వరలో అందుబాటులోకి రానున్నట్లు హెూమ్ మంత్రి తెలియ చేశారు.

# ఆత్రేయపురంలో గడపగడపకు వైయస్సార్సీపి.

## - పూతరేకులు రుచి చూస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, మార్చి 15( ప్రభాతవార్త )**

మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి గడపగడపకు వైఎస్ఆర్సిపి కార్యక్రమాన్ని అశేష ప్రజల మధ్య కోలాహలంగా నిర్వహించారు. పలుచోట్ల మహిళలు హారతులు ఇచ్చి ఆయనకు స్వాగతం పలికారు. ఆయన నాయకులు కార్యకర్తలు ప్రజలతో మమేకమై గడపగడపకు పర్యటించి, వారిచ్చిన పూతరేకులు రుచులుచూస్తూ మొత్తం గ్రామాన్ని చుట్టేశారు. ప్రజలు అడిగిన సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగడానికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని, సీఎం జగన్ మోహన్ రెడ్డిని,తనను గెలిపించాల్సిందిగా నమస్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ కుండ అన్నపూర్ణ, వైయస్సార్సీపి నాయకులు ముదునూరి రామరాజు, చిలువూరి రామకృష్ణంరాజు, కనుమూరి శ్రీను రాజు, సఖినేటి వాకుల రాజు, గారపాటి మునిరెడ్డి, కె నాగిరెడ్డి, బండ కృష్ణంరాజు, గొట్టుముక్కల గోపి, వేగేశ్న గోపాల్ రాజు, నాటి స్వామి, రొట్టె దావీదు, మండలం వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలుపాల్గొన్నారు.



# భక్తి శ్రద్ధలతో శుక్రవారం నమాజులు

**మామిడికుదురు.మార్చి15 ప్రభాతవార్త.**

ముస్లింల పవిత్ర మాసం రంజాన్ సందర్భంగా మొదటి శుక్రవారం మండల పరిధిలోని పలు మసీదుల్లో ప్రత్యేక నమాజులు (ప్రార్థనలు)జరిగాయి. ఈ సందర్భంగా మామిడికుదురు నస్రుమ్ మినల్లా షియ్యా మసీదు లో మత ప్రభోదకులు షబ్బర్ అలీ జైదీ,సున్నీ జామియా మసీదులో సాదిక్ అన్వర్ రజ్వి లు ప్రత్యేక నమాజులు చేయించారు.తొలుత భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ రంజాన్ పండుగ ప్రాముఖ్యతను వివరించారు.



# సర్వేలతో అభ్యర్థుల్లో అలజడి

**అమలాపురం,మార్చి15,ప్రభాతవార్త**

కూటమి పేరుతో టిడిపి,జనసేన, బిజెపి పార్టీల కలయిక తో అభ్యర్థుల ఎంపిక, సీట్లు కేటాయింపులలో గందరగోళం పరిస్థితులు నెలకొన్నాయి. శుక్రవారం అమలాపురం,పి గన్నవరం నియోజకవర్గాలకు సంబంధించి కూటమి వర్గంలో ఎవరికి వారు వ్యూహాత్మకంగా పావులు కదిపారు.దీంతో ఎప్పుడు ఏ క్షణంలో ఏ పార్టీ అభ్యర్థిని ప్రకటిస్తుందోనన్న ఊహాగానాలు జోరుగా సాగాయి.ఇంతవరకు అమలాపురం అసెంబ్లీ సీటుపై జనసేన, టిడిపి ఎవరికీ వారు గట్టిగా పట్టుబట్టగా ఇప్పటివరకు జనసేన వైపు అదిష్టానం మొగ్గు చూపిందన్న ప్రచారం సాగింది. అయితే శుక్రవారం పి గన్నవరం అసెంబ్లీకి జనసేన అభ్యర్థిగా గిడ్డి సత్యనారాయణ ఐ వి ఆర్ ఎస్ సర్వే నిర్వహించారు.గతంలో టిడిపి మహాసేన రాజేష్ ను అభ్యర్థిగా ప్రకటించింది. నియోజకవర్గ వ్యతిరేకతో అధిష్టానం సూచన మేరకు అభ్యర్థిగా వైదొలగినట్లు రాజేష్ వర్గం చెబుతోంది. అయితే ఇప్పటివరకు అభ్యర్థిని టిడిపి ప్రకటించలేకపోయింది. అమలాపురం,రామచంద్రపురం అసెంబ్లీ సెగ్మెంట్లు పార్లమెంటులతో పి గన్నవరం తో ముడిపడి ఉంది. రామచంద్రపురానికి అమలాపురంకి చెందిన వాసంశెట్టి సుభాష్ ని అభ్యర్థిగా ప్రకటించడంతో ఇప్పుడు పి గన్నవరం పై జనసేనకు, అమలాపురం టిడిపికి పరిశీలిస్తున్నట్లు సర్వేలు నిర్వహించారు. అమలాపురం అసెంబ్లీకి అయితాబత్తుల ఆనందరావు పేరు పై ఈ సర్వే నిర్వహించారు.శుక్రవారం అమలాపురం, పి గన్నవరం అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు అమలాపురం పార్లమెంట్ కి మాజీ ఎంపీ అయితాబత్తుల బుచ్చిమహేశ్వర్రావు కుమార్తె సత్యశ్రీ పేరుతో టీడీపీ సర్వే జరిపింది.అలాగే సర్వేలు విషయం బయటకు పొక్కడంతో ఈ సీటు ను ఆశిస్తున్న జనసేన లోని శెట్టిబత్తుల రాజబాబు వర్గం స్థానిక గడియారస్థంభం సెంటర్లో సీటు జనసేన కేటాయించాలంటూ ఆందోళన చేపట్టారు.ఇదిలా వుండగా పి గన్నవరం ను తమకు కేటాయించాలంటూ బిజెపి తాజా ప్రతిపాదనలు చేసింది. ఇప్పటివరకూ టీడీపీ నుంచి పార్లమెంట్ కి బాలయోగి తనయుడు హరీష్ మాధూర్ పేరు ప్రతిపాదనలు వుండగా ఇప్పుడు సత్యశ్రీ తెరపైకి వచ్చింది. ఇలా ఓ పక్క ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందు ఈ పరిస్థితులు మరింత ఉత్కంఠకు దారితీసింది.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**యు.కొత్తపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :**

మండలంలోని కుతుకుడు మిల్లిలో సర్పంచి కర్రీ చిన్నారావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ పరిధిలోని నిదానందొడ్డి రహదారిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు .రూ 30 లక్షలతో నిర్మించబోయే సిసి రోడ్డు, జల్ జీవన్ మిషన్ నిధులు రూ. 20.70 లక్షలతో ఇంటింటికి కుళాయి పథకానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సహకారంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వాకతిప్ప సర్పంచి పాలాని దొరబాబు, ఎంపీటీసీ రాయుడు విష్ణు, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన కార్యదర్శి సానా నాగు, మాజీ సర్పంచ్ కర్రి ఏసుబాబు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హేచరీలో ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**యు.కొత్తపల్లి, మార్చి 15ప్రభాతవార్త :**

హేచరీలో ఉరేసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు శుక్రవారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం పొన్నాడ శివారు కోనపాపపేట సమీపంలో ఉన్న బ్లూ పార్కు హేచరీలో సూపర్ వైజర్ గా పని చేస్తున్న తొండంగి మండలం ఏవీ నగరానికి చెందిన పోలవరపు రాజ(29) కుటుంబ కలహాలు కారణంగా గురువారం రాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు అన్నయ్య వీరబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ఎస్సై స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నేడు డయల్ యువర్ డిఏం

**అమలాపురం,మార్చి15,ప్రభాతవార్త**

అమలాపురం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణీకులకు అందిస్తున్న సేవలపై16వ తేదీ శనివారం డయల్ యువర్ డిఏం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ చల్లా సత్య నారాయణమూర్తి తెలియ జేశారు.ఉదయం11:00 నుండి12:00 వరకు ఈకార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రయాణికులు తమ సలహాలు సూచనలను ఫోన్ చేసి తెలియ జేయవచ్చునని ఆయన తెలిపారు.డిపో పరిధి లోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# యువత సత్ప్రవర్తనతోనే ఉజ్వల భవిష్యత్తు

## ఏ ఈ ఎస్ రంగా దొర

**శంఖవరం మార్చి 15 ప్రభాతవార్త**

యువత చెడు అలవాటులకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో నడుచుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు పొందవచ్చని అసిస్టెంట్ ఎన్ఫోర్స్ సూపర్డెంట్ రంగా దొర పేర్కొన్నారు.కాకినాడ జిల్లా ఎస్.పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు శంకవరం మండలం కత్తిపూడి కొండ వారి పేట లో ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ సంయుక్తంగా యువత పరివర్తన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఈ ఎస్ రంగా దొర మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్లు, క్రికెట్ బెట్టింగులు, సైబర్ నేరాల వలలో చిక్కుకోవద్దని, మత్తు పదార్థాలకు, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూనే... ఊహించని విపత్తులను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలను, వారి అనుభవాల నుంచి వివరించారు.ప్రత్తిపాడు ఎక్సైజ్ సిఐ చిరంజీవి మాట్లాడుతూ... సెల్ ఫోన్ అతిగా వాడడం, గేమ్ ఆడుతూ... ఫోనుల నిమిత్తం పెద్దవారిని ఇబ్బంది పెట్టడం తగదని చెబుతూ, వాని పర్యవాసనాల ప్రభావం ఏ మేర ఉంటుందో అర్థమయ్యే విధంగా వివరించారు,ఎక్సైజ్ పోలీస్ శాఖ విద్యార్థులకు,యువతి యువకులకు చెడు పర్యావసనాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలిగిన వాటిని వారి దృష్టికి తీసుకొస్తే మరుక్షణమే వాటికి పరిష్కారం చూపగలమని హామీ ఇచ్చినారు.తదుపరి శంఖవరం మండల తాసిల్దార్ రాజకుమారి మాట్లాడుతూ ... "విద్య రేపటి ఉన్నతికి పునాది" అని... కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విద్య ఉన్నత శిఖరాలను ఎక్కిస్తుందని, మంచిగా చదివి వారు పై అధికారులుగా రావాలని ఆశపడుతున్నట్లు విద్యార్థులతో చెప్పారు. విద్యాపరంగా ఏ సమస్య వచ్చినా, ఏ సలహాలు- సూచనలు కావాలన్నా మేము ముందు ఉంటామని భరోసా ఇచ్చారుఈ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థులకు కత్తిపూడి గ్రామ వైసిపి నాయకులైన గాబు గంగ విద్యార్థులకు పరీక్ష నిమిత్తం కావలసిన ప్లాంక్స్, నోట్ బుక్స్, పెన్స్, బహుకరించి ఆశీస్సులు అందించినారు. ఈ కార్యక్రమంలో వర్మ లక్ష్మణరావు పెద్దకాపు శ్రీనుయువత గ్రామస్తులు పాల్గొన్నారు



# షాది ఖానా పనులు ప్రారంభం ప్రార్థనలు నిర్వహించిన ముస్లింలు.

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త**

మండపేట గాంధీనగర్ రైతు బజార్ వద్ద అసంపూర్తిగా ఉన్న ముస్లిం మైనారిటీ షాదీఖాన నిర్మాణ పనులు శుక్రవారం ఆరభించారు. పవిత్ర రంజాన్ మాసం తొలి శుక్రవారం కావడంతో పనులు ఆరంభించినట్లు మునిసిపల్ కో అప్షన్ సభ్యులు సయ్యద్ రబ్బానీ, షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్ ఆలీ ఖాన్ బాబా లు మీడియా కు తెలిపారు. మునిసిపల్ నిధులు కేటాయించిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చొరవ తో పనులు పూర్తి చేస్తామని చెప్పారు. తొలుత మండపేట జామియా మస్జీద్ ఇమాం గులాం మొహమ్మద్ ముర్షిద్ రజ్వి ఫాతిహా ప్రార్థనలు చేశారు. అనంతరం కాంట్రాక్టర్ పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా కార్యదర్శి సహస్తే హుస్సేన్, టౌన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ షేక్ గౌస్ మోహిద్దీన్, వైసీపీ నాయకులు అన్సారీ, సర్కార్, మస్తాన్, సయ్యద్ సల్మాన్, ఖాజా, వలి,అర్షద్ మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.



# గిరిజనుల సంక్షేమానికి కృషి ప్రత్తిపాడు అభ్యర్థి సత్య ప్రభ

**శంకవరం మార్చి 15 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో గల గిరిజనుల గ్రామాల్లోని సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని ప్రతిపాడు బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.రహదారి సౌకర్యం లేక, సామాన్య ప్రజానీకం నకు అత్యంత దూరంగా జీవనం కొనసాగిస్తూ, ఎలాంటి సౌకర్యాలు లేక పండుగ వచ్చిన, కష్టం వచ్చిన నిలువ నీడ లేక ఇబ్బంది పడుతున్న గిరిజన గ్రామాల ప్రజల కష్టాలను తెలుసుకొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి వరుపుల సత్య ప్రభ రాజా శంఖవరం మండలం, ఒంద్రేగుల అవేల్తి, అనుమర్తి గ్రామస్తులకు టెంట్ సామాన్లు అందజేశారు. రానున్న రోజుల్లో మరిన్ని సౌకర్యాలు సదుపాయాలు కల్పిస్తానని గిరిజలంతా ఆశీర్వదించాలని ఆమె కోరారు



# వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా నక్కా సింహాచలం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 15 ప్రభాతవార్త**

మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ప్రముఖ దళిత నాయకుడు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు నక్కా సింహాచలం శుక్రవారం ద్వారపూడి మార్కెట్ కమిటీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ప్రభుత్వం జీవోను విడుదల చేసింది.

వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులుగా ప్రముఖ దళిత నాయకులుగా నియోజకవర్గలో అందరికీ సుపరిచితులుగా పేరుగాంచిన నక్క సింహాచలం కు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వడం పట్ల నియోజవర్గ వైసిపి కేడర్ అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.తనకు ఈ పదవినిచ్చిన ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులుకి అభినందనలు తెలియజేశారు. ఆ రానున్న ఎన్నికల్లో తోట విజయానికి కృషి చేస్తానని ముఖ్యంగా కపిలేశ్వరం మండలంలో భారీ మెజార్టీ తీసుకురావడానికి విశ్వ ప్రయత్నం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ వైస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, కొప్పిరెడ్డి పద్మావతి, సాధనాల శివ భగవాన్, జెడ్పిటిసి కురుపుడి భవాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# భేటీ తర్వాతే తుది నిర్ణయం

**కచ్చితంగా పోటీకి సిద్ధం కావాలని అభిమానులు పిలుపు...**

**టిడిపి అధిష్టానం నిర్ణయం సరికాదు.. వర్మ వెంటే మేము..**

**నాయకులు కార్యకర్తలు అడుగుల్లోనే... అడుగులు... వేస్తా..**

**పిఠాపురం, మార్చి 15, ప్రభాతవార్త :**

కొద్ది రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నజరానా మోగనుంది. తాజా రాజకీయ పరిణామాల దృష్ట్యా పిఠాపురంలో ఎన్నికల హడావిడి మొదలైపోయింది. దీనిలో భాగంగానే పిఠాపురం నుండి పోటీకి జనసేన అధినాయకుడు పోటీ చేస్తున్నట్లుగా ప్రకటించడం ఆపై టీడీపీ తమ్ముల్లు తిరుగుబాటుబావుట ఎగరవేయడం పాఠకులకు విధితమే. గురువారం స్థానిక పాత తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పిఠాపురం నుండి పార్టీ తరపున ప్రాతినిధ్యం వహించేందుకు వర్మకి టికెట్ ఇవ్వలేదని నాయకులు కార్యకర్తలు అభిమానులు ఎన్నికలను ఉద్దేశించి సమావేశ మయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా వర్మను ఆహ్వానించగా వర్మ కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తొలిత నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం అనాలోచితంగా నిర్ణయం తీసుకుని ఒత్తులో భాగంగా వర్మకి టికెట్ లేకుండా చేశారన్నారు. ఎంతో ప్రజాధరణ ఉన్న



వర్మకు నియోజకవర్గ ప్రజల మద్దతు పూర్తిగా ఉంటుందని పెద్దలు నిర్ణయం ఎలా ఉన్నప్పటికీ పోటీలో కచ్చితంగా ఉండాలని సభా వేదిక ద్వారా వర్మను పట్టుబట్టారు. వర్మ వెంటే మేమంతా అంటూ సభలో మద్దతును తెలిపారు. అనంతరం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి వర్మ మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా వర్మ సొంత కుటుంబం కంటే పిఠాపురం నియోజకవర్గ ప్రజలే తన కుటుంబంగా భావించి పనిచేశారన్నారు. ప్రజలు చూపించే ఆదా భిమానాలు రానున్న ఎన్నికలలో వర్మ విజయానికి అవసరమని



తెలుపుతున్నానన్నారు. అదేవిధంగా పిఠాపురం నియోజకవర్గం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు మీ వెంట ఉన్న వర్మ ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఆయన వెంట మనమందరం ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు ఎస్ వి ఎస్ ఎన్ వర్మ మాట్లాడుతూ వ్యాపారాలు, కుటుంబాలు, బంధుత్వాలు, బాంధవ్యాలు వదులుకొని తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవ చేశానని అధిష్టానం నిర్ణయం మేరకు అభివృద్ధి పనులు పాలుపంచుకున్నానన్నారు. రూ కోట్లలో నిధులు తెచ్చి పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి చేయడమే తన తప్పా అని... ప్రజల పక్షాన నిలబడి పార్టీని కొమ్ము కాయడం చేసిన నేరమా అని వర్మ తెలిపాదిస్తానని సూటిగా ప్రశ్నిస్తున్నానన్నారు. నాయకులు ఎవరైనా ప్రజాభిప్రాయం మేరకే పని చేయాలని ప్రజల నిర్ణయం మేరకే ముందుకు నడవాలన్న విషయాన్ని గుర్తు చేస్తున్నానన్నారు. గురువారం జరిగిన సంఘటనపై తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ఫోన్ వచ్చిందని దానిపై కార్యకర్తల సమావేశం అనంతరం కలుస్తానని చెప్పడం జరిగిందన్నారు. పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఆయనను కలిసి మాట్లాడాలని చెప్పారు. ఇందుకోసం శనివారం చంద్రబాబుతో సమావేశమైన తర్వాత ఎన్నికలలో పోటీ నిర్ణయాన్ని తానే స్వయంగా ప్రకటిస్తానన్నారు. నాయకులు కార్యకర్తలు కాస్త సంయమనం పాటిస్తూ భేటీ తర్వాత వచ్చే పెద్దల నిర్ణయం కోసం వేచి చూడాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలు అడుగుజాడల్లోనే ముందుకు నడుస్తానని ఎవరు అధైర్యపడవద్దని రానున్న రోజుల్లో అంతా మంచే జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అన్నిరంగాల్లో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు

## పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్



విజేతలకు బహుమతులు అందిస్తున్న వాణీమోహన్

**విజయవాడ, మార్చి 15, ప్రభాతవార్త :** మారుతున్న సమాజానికి అనుగుణంగా పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిం చటం శుభపరిణామమని పురావస్తు, మ్యూజియంశాఖ ముఖ్యకార్యదర్శి వాణీమోహన్ అన్నారు. అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ఏపి ఎన్‌జిఓ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఈనెల 13, 14తేదీల్లో రాష్ట్రప్రభుత్వ మహిళా ఉద్యోగులకు సాంస్కృతిక, క్రీడాపోటీలు నిర్వహించారు. ఈపోటీల విజేతలకు శుక్రవారం బహుమతి ప్రధానం చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన వాణీమోహన్ ప్రసంగిస్తూ గత మూడు దశాబ్దాలుగా అవకాశాలను అందిపుచ్చుకుని మహిళలు ఆర్ధికంగా సామాజికంగా ఎంతో అభివృద్ధి సాధించారని కొనియాడారు. గతంలో ఉన్న లింగబేధాలు ఇప్పుడు లేవని, ప్రస్తుత తరం మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో పోటీపడుతున్నారని తెలిపారు. విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగంలో మహిళాశక్తికి తిరుగులేదని నిరూపిస్తున్నారని ప్రశంసించారు. గతంలో మహిలళకు వివాహం చేయాలంటే తల్లిదండ్రులు ఎంతో ఇబ్బంది పడేవారని ప్రస్తుతం పరిస్థితి అందుకు

పూర్తి భిన్నంగా మరిందని గుర్తుచేసారు. యువతులకు వివాహం విషయంలోనూ తల్లిదండ్రులు స్వేచ్ఛనిస్తుండటం శుభపరిణామమన్నారు. మగపిల్లలను సమాజానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాల్సిన బాద్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏపిఎన్‌జిఓ మహిళా విభాగం అధ్యక్షులు వి.నిర్మలకుమారి, ఏపిఎన్‌జిఓ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు కె.వి.శివారెడ్డి, రాష్ట్రప్రభుత్వ సలహాదారు ఎన్.చంద్రశేఖరరెడ్డి, అసోసియేషన్ జిల్లాఅధ్యక్షులు ఏ.విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి యం.డి.ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# వేదోక్తంగా శ్రీ వల్లీదేవసేనసమేత సుబ్రహ్మాణ్యస్వామివార్ల కళ్యాణోత్సవం



దుర్గమ్మకు శ్రీచక్రానికి కుంకుమ పూజ నిర్వహిస్తున్న పండితులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 15, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మ ఆలయంలో వేంచేసియున్న శ్రీ వల్లీసదేవసేన సమేత సుబ్రహ్మాణ్య స్వామివార్ల కళ్యాణోత్సవాన్ని శుక్రవారం అర్చకస్వాములు వేదోక్తంగా నిర్వహించారు. మార్గశిరమాసం శుద్ధ షష్ఠి సందర్భంగా నిర్వహించిన ఈ కళ్యాణోత్సవంలో ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను నూతన వధూవరులుగా ముస్తాబు చేసిన అనంతరం అప్పటికే చక్కటి పూల అలంకరణతో చూడముచ్చటగా వున్న వేదికపై శ్రీ స్వామి అమ్మవార్లను వేంచేపు చేసి కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం మాంగళ్యధారణ, తలంబ్రాల వేడుక తదితర కళ్యాణ కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ చేశారు.

**- దుర్గమ్మ సేవలో ఉపముఖ్యమంత్రి:** దుర్గమ మ్మను శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దర్శించుకున్నారు. ఆయన దుర్గమ్మ దర్శనం చేసుకున్న తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఒ, ఛైర్మన్‌లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు బంగారు కాసులపేరు కానుక:** అమ్మలగన్నయమ్మ బెజవాడ దుర్గమ్మకు విజయవాడకు చెందిన గంధం రాకేష్, ఆయన కుటుంబసభ్యులు శుక్రవారం 43 గ్రాముల బరువైన బంగారు కాసుల పేరును ఆలయ ఛైర్మన్ కర్నాటి రాంబాబు, ఇఒ కెఎస్ రామారావులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మ ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలను ఇఒ, ఛైర్మన్‌లు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- వేదపాఠశాలలో మెరుగైన సౌకర్యాలు:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేదపాఠశాలను ఇఒ కెఎస్ రామారావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వేదపాఠశాలలో వేదవిద్య అభ్యాసం, విద్యార్ధులకందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ చలువ పందిళ్ళు, తదితర మెరుగైన వసతులు కల్పించడానికి అవసరమైన పనులు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వేదపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

**- శుక్రవారం భక్తుల రద్దీ:** శుక్రవారం సందర్భంగా దుర్గమ్మను పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి దరి ్శంచుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అందుతున్న సౌకర్యాలను ఇఒ పరిశీలించారు. నిత్య ఆర్జితసేవలైన శ్రీ స్వామివారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, తదితర సేవల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదరికం లేని మంగళగిరి నా కల: గెలిచాక పేదలకు 20 వేల ఇళ్లు

## ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి పూర్తి హక్కులతో పట్టాలు

## నేను ఉండవల్లిలోనే ఉంటా.. మా ఇంటి తలుపులు ఎపుడూ తెరిచేఉంటాయి: లోకేష్

## పార్టీలోకి భారీగా చేరికలు: మంగళగిరిలో కొనసాగుతున్న వలసలు



**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** మంగళగిరిని నెం:1గా తీర్చిదిద్దటమే లక్ష్యమని టిడిపి జాతీయ ప్రధానకార్యదరిశ నారా లోకేష్ అన్నారు.. నియోజకవర్గంలో తాజాగా వలసలు ఊపందుకున్నారు. తాజాగా మంగళటిరి పట్టణం, 16,19,20 వార్డులు చెందిన 75కుటుంబాలు, ఆత్మకూరుకుచెందిన 25 కుటుంఆలు టిడిపిలోచేరాయి.. వీరందరికీ లోకేష్ పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంగళగిరికి చెందిన కొదమల సైమన్ ఆధ్వర్యంలో జొన్నాదుల శివశంకర్, సాయి ప్రసాద్, చిక్కా బాలసూర్య కుమార్, వాకా మాధవ్ ఆధ్వరనయంలో 70కుటుంబాలు, బట్టు శివానందశాస్త్రి , చెల్లూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో దామర్ల శివశంకర్, వీరస్వామితోపాటు 25కుటుంబాలు, ఆత్మకూరు నుంచి పులివర్తి సుందరయ్య ఆధ్వర్యంలో వేమూరి మోహన్, కంభంపాటి చందు, కుపంటి ప్రేమ్‌కుమార్‌ప, వేమూరి ప్రభుదాస్‌తోపాటు 30కుటుంబాలు శుక్రవారం లోకేష్ సమక్షంలో పార్టీలోచేరాయి. ఈ కార్యక్రమంలో నియోజకవరనగ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షుడు దామర్ల రాజు, మంగళగిరి రూరల్ అధ్యక్షుడు తోట పార్ధసారధి, మంగళగిరి పట్టణ, రూరల్ ప్రధాన కార్యదర్శులు రియాజ్,మల్లవరపు వెంకట్, మంగళగిరి పట్టణ పార్టీ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

**ఓడినా ప్రజల్లోనే ఉండి సేవచేస్తున్నా: లోకేష్** ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో నేను 18 రోజుల ముందు మంగళగిరికి వచ్చానని, ఓడిపోయినా ప్రజల్లోనూ ఉంటూ సొంత నిధులు వెచినచంది సేవ చేస్తున్నానని అన్నారు. మంగళగిరిలో వరుసగా రెండుసార్లు వైసిపిని గెలిపించినా కనీసం మంచినీళ్లు కూడ ఇవ్వలేదన్నారు. నేను చిరు వ్యాపారులకు నాలుగేళ్లుగా తోపుడు బండ్లు ఇస్తుంటే, వారు ఎన్నికల కెసం ఇపుడు ఇస్తున్నారని అన్నారు. పాదయాత్ర చేసే సమయంలో కూడ నా మనసు మంగళగిరిలోనే ఉందన్నారు. చంద్రబాబు 'జయహో బిసి' సభలోహామీ ఇవ్వగానే ఇపుడు యు1 జోన్‌ను ఎత్తేశారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఇళ్లుకట్టుకున్న వారికి పట్టాలు ఇవ్వాల్సి ఉందని, రెండు నెలల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారందరికీ ఇళ్లపట్టాలు ఇవ్వటమే కాకుండా నియోజకవర్గవంలో ఇల్లులేని పేదలకు 20 వేల పక్కాఇళ్లునిర్మిస్తామని లోకేష్ తెలిపారు.. రెండుసార్లు ప్రజలు, ఆర్కేను గెలిపించారని, కానీ ఆయన ఇల్లు ఎక్కడుందో ఎవరికీ తెలియదు అని అన్నారు. నేను ఉండవల్లిలోనే ఉంటా అని, మా ఇంటి తలుపులు ఎపుడు తీసే ఉంటాయన్నారు.మన నాయకులు కూడ అందుబాటులోఉంటారని లోకేష్ తెలిపారు. మంగళగిరిని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దే మాస్టర్ ప్లాన్ నా వద్ద ఉందన్నారు. ఈ సారి నాకు అవకాశం ఇవ్వండి , మీ రుణం తీర్చుకుంటానని లోకేష్ పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నిత్యావసర వస్తువుల ధరలన్నీ విపరీతంగా పెరిగిపోయానని, బులుగు బటన్ నొక్కి 10 రూపాయలు అకౌంట్‌లో వేసి ఎర్రబటన్‌తో వంద కొట్టేయటం ఆయనకు వెన్నతోపెట్టిన విద్య అని అన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దేందుకే మూడు పార్టీల కలయిక

## - టిడిపి, జనసేన, బిజెపి నేతల స్పష్టీకరణ

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ప్రభుత్వ యంత్రాంగంలోని అన్ని వ్యవస్థలను నాశనంచేసిన జగన్మోహనరెడ్డి పరిపాలనను సాగనంపేందుకు, రాష్ట్ర భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతాపార్టీలు ఈ ఎన్నికల్లో కలిసి పోటీచేస్తున్నట్లు ఆయా పార్టీల నేతలు స్పష్టంచేశారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీశేషాచల వెంకటేశ్వరస్వామి కళ్యాణ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన మూడు పార్టీల సమాయత్త, సంఘీభావ సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్, టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ, జగ్గయ్యపేట ఇన్‌ఛార్జి శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), బిజెపి సీనియర్ నేతలు కీసర రాంబాబు, మన్నె శ్రీనివాసరావు, జనసేన నేతలు ఈమని కిషోర్, బాడిశ మురళీకృష్ణ, టిడిపి నేతలు మేకా వెంకటేశ్వర్లు, ముల్లంగి రామకృష్ణారెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈనెల 17వ తేదీన పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం బొప్పూడిలో జరుగనున్న ఉమ్మడి సభకు భారీ ఎత్తున కార్యకర్తలు తరలిరావాలని విజ్ఞప్తిచేశారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తుండటంతో తాడేపల్లి ప్యాలెస్‌లోవున్న వారి వెన్నులో వణుకు మొదలైందన్నారు. జగన్మోహనరెడ్డి అక్రమ, అవినీతిపాలన ముగింపు దశకు చేరిందన్నారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు కట్టా వెంకటనరసింహారావు, వడ్లమూడి రాంబాబు, అమ్మనబోయిన రాణి, నాయని రజిని, టిడిపి కౌన్సిలర్లు, నాయకులు, జనసేన, బిజెపి నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డ్రాగన్ సాగుకు రూ.2.50 లక్షలు

## రైతులకు కేంద్ర ప్రోత్సాహం

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** తెలంగాణలో డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహకాన్ని కేంద్రం అమలు చేస్తోంది. ఔషధ గుణాలు ఉన్న డ్రాగన్ పంట సాగును ప్రోత్సహించడంపై కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ దృష్టి సారించింది. ఇందుకు గాను డ్రాగన్ పండ్లను సాగు చేసే రైతులకు ప్రోత్సాహం అందించనుంది. ఉపాధి హామీ పథకం ద్వారా మూడేళ్ల పాటు 2.50 లక్షల రూపాయల చొప్పున రైతులకు ప్రోత్సాహం ఇస్తోంది. అంతేకాకుండా ఈ పథకంపై రైతులకు అన్ని విధాలుగాను అవగాహన కల్పించేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తోంది. కాగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను ఇటీవల విడుదల చేసింది.



# అండగా ఉండాల్సిన అన్నే హంతకులకు రక్షణగా ఉన్నాడు

## చెల్లెళ్ల మీద ఎన్ని అభాండాలు వేసినా తట్టుకున్నాం

## సునీత చేస్తున్న న్యాయ, ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటా

## ఆస్తి కోసం, అంతస్తు కోసం కాదు న్యాయం కోసం జరుగుతున్న పోరాటం : పిసిసి చీఫ్ షర్మిల

**కడప, ప్రభాతవార్తబ్యూరో, మార్చి 15:** చెల్లెళ్లకు అండగా ఉండాల్సిన అన్ననే హంతకులకు రక్షణగా ఉన్నాడని, కానీ సునీత చేస్తున్న న్యాయ ధర్మ పోరాటానికి నేను అండగా ఉంటానని వైఎస్ షర్మిల అన్నారు.కడప కేంద్రంలోని జయరాజ్ గార్డెన్ నందు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా జరిగిన స్మారకోత్సవ, జ్ఞాపకార్థ సభకు ముఖ్య అతిథిగా హాజరై ఎపిసిసి చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి హాజరు అయ్యారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్, తేదేపా, భాజాపా నాయకులు, వివేక అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి వైఎస్ షర్మిల మాట్లాడుతూ వైఎస్ వివేకా ఒక మంచి మనిషి అని వివేకాది అద్భుతమైన వ్యక్తిత్వం అని అందరికీ సహాయపడే గుణం వున్న వారని, సునీత నేను కలిసే పెరిగామని, సహాయం అని అడిగితే వెంట పెట్టుకుని మరి తీసుకొని సమస్య పరిష్కారం అయ్యే వరకు అండగా ఉండేవారని అన్నారు. చిన్నాన్న నన్ను ఆఖరిగా కలిసినప్పుడు ఎంపీగా పోటీ చేయాలని అడిగాడని, నేను వద్దు అన్నా వినకుండా నన్ను ఒప్పించుకొని మరి వెళ్ళాడనీ షర్మిల అన్నారు. చిన్నాన్న చనిపోయి ఐదేళ్ళు గడిచిందనీ ఇప్పటికీ చిన్నాన్న మరణం నమ్మలేని నిజం అని రాజకీయ విష సర్పాల కోరల్లో చిక్కుకున్నారని అన్నారు. క్రూరాతి క్రూరంగా హత్య చేశారని, దారుణం నరికి చంపారని, వివేకా సమాజంలో పెద్ద మనిషి, వైఎస్ఆర్‌కి ప్రియమైన తమ్ముడు, అలాంటి వ్యక్తి హత్య విషయంలో ఇప్పటికీ న్యాయం జరగలేదనీ, ఈనాటికీ శిక్ష పడలేదని, అంతటి వ్యక్తికే న్యాయం జరగలేదు అంటే సమాజంలో మిగతా వారి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటి వరకు దోషులను గుర్తించలేదని, చిన్నాన్న హార్ట్ ఎటాక్‌తో చనిపోయారు అని చెప్పారని, సాక్షి కూడా ఇదే విధంగా కవరేజ్ ఇచ్చింది అని ఇక్కడకు వస్తేగాని అసలు విషయం తెలియలేదు అన్నారు. హత్య ఎవరు చేశారో అప్పుడు తెలియదు, కానీ ఇప్పుడు అన్ని విషయాలు తెలుసు, బంధువులే హత్య చేశారు అని అందరికీ తెలుసు, అందరూ వేలు ఎత్తి వీళ్ళే అని చూపుతున్నా చర్యలు లేకపోగా కేసు ముందడుగు పడలేదన్నారు.

అన్న అని పిలిపించుకున్న వాడే హంతకులకు రక్షణగా ఉన్నాడనీ, అందుకే ఇవ్వాళ్టి వరకు చిన్నాన్న విషయంలో న్యాయం జరగలేదన్నారు. వివేకా హత్యతో సునీత, సౌభాగ్యమ్మ ఇద్దరికీ నష్టం జరిగిందని వారికి న్యాయం చేయాల్సింది పోయి సునీత హత్య చేసింది అని చెప్తున్నారన్నారు. మీరు ఒకసారి అద్దం ముందు నిలబడండి మీ మనస్సాక్షి ఏం చెప్తుంది చూడండి అన్నారు.



# ప్రచార రథంపై సొమ్మసిల్లిన పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, మార్చి 15 ప్రభాతవార్త** పుట్టపర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి శుక్రవారం మండల కేంద్రమైన కొత్తచెరువులో మధ్యహ్నాం ప్రచార రథంపై ఎండ తీవ్రతకు సొమ్మసిల్లి పడిపోయింది.మొదటి రోజు ప్రచారంలో భాగంగా కేశాపురం సరిహద్దులో నుండి ప్రచార రథం పై కొత్తచెరువు చేరుకున్న ఆమె సొమ్మసిల్లి పడిపోవడంతో పక్కనే ఉన్న మామ పల్లె రఘునాథ్‌రెడ్డి సూచన మేరకు భర్త వెంకట కృష్ణకిషోర్ రెడ్డి తన చేతుల మీదకు తీసుకున్నారు. విద్యాసంస్థలు,ఇంటికే పరిమితమైన ఆమె ఒక్కసారిగా ఎన్నికల ప్రచారం చేసి ఎంత తీవ్రతను తట్టుకోలేని స్థితిలో నిరసించి సొమ్మసిల్లినట్లు తెలుస్తున్నది. సొమ్మసిల్లి పడిపోయిన ఆమె కొంతసేపు విశ్రాంతి తీసేకొన్న వెంటనే ప్రచార రథం ఎక్కి బుక్కపట్నం, జానకంపల్లి, కర్ణాటకనాగేపల్లి. పుట్టపర్తి, బ్రాహ్మణపల్లి మీదుగా సూపర్ సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి సమీపంలో ఉన్న స్వగృహానికి చేరుకున్నారు. సొమ్మసిల్లిన సింధూరరెడ్డి పరిస్థితిని చూపి అక్కడున్న నాయకులు కార్యకర్తలు కొంత అందోనలకు గురైయ్యారు.

# ప్రజలకు అధికారమే.. ప్రజా అధికార పార్టీ లక్ష్యం

## : పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మూలింటి సుదర్శనమ్

**విజయవాడ, మార్చి 15, ప్రభాత'వార్త' :** ప్రజల చేతికి అధికారమిచ్చి వారి అభివృద్ధి, సంక్షేమం కోసం పనిచేస్తూ రాజ్యాంగాన్ని తూచా తప్పకుండా అమలు చేయడమే తమ లక్ష్యంగా ప్రజా అధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మూలింటి సుదర్శనమ్ తెలిపారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని శుక్రవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ నేటి రాజకీయపార్టీల వైఫల్యాలను దృష్టిలో పెట్టుకుని ప్రజా అధికార పార్టీని స్థాపించామని, ఉత్తర ప్రదేశ్‌లోని బహుజన సమాజ్ పార్టీని నిర్మించి అక్కడ బహుజనులకు రాజ్యాధికారం చేతుల్లో పెట్టిన కాన్షీరాం స్ఫూర్తితో ఆయన జయంతి రోజున పార్టీని ఆవిర్భవిస్తున్నా మన్నారు. రాష్ట్రాన్ని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి రెండేరెండు వర్గాలు, రెండు సామాజిక కులాలు మాత్రమే పరిపాలిస్తున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం పుటలకు పరిమితం చేసి, బడుగు, బలహీనవర్గాలవారికి తాయిలాల పేరు చెప్పి మోసగిస్తు రాజకీయాన్ని వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. ఎల్‌కెజి నుండి పిజి వరకు ఉచిత విద్య, ఉచిత వైద్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగసమస్యకు శాశ్వత పరిష్కారం చేపడతామన్నారు. మహిళా సాధికారత, వ్యవసాయ రంగం ఆధునీకరణ, వంటి ప్రజాసంక్షేమంతో పాటు అభివృద్ధి చేసి చూపుతామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రప్రధాన కార్యదర్శి లామ్ జైబాబు, ముప్పసాని సుధాకర్, రత్నప్రదీప్, ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ జయరాం, డా కెఎస్‌ఎంవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మూలింటి సుదర్శనమ్

# బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె శబరి టిడిపిలో చేరిక

## - సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు



బైరెడ్డి శబరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న చంద్రబాబునాయుడు

**అమరావతి, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల జిల్లాకు చెందిన పలువురు నేతలు టిడిపిలో చేరారు. టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కుమార్తె బైరెడ్డి శబరితోపాటు పలువురు టిడిపిలో చేరారు.. వీరికి పసుపు కండువా కప్పి చంద్రబాబు సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో బైరెడ్డితోపాటు నంద్యాల జిల్లా టిడిపి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ హోదా కోసం ఎదురుచూపులు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** గత ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపి ఎళ్లు గడుస్తున్న పశువైద్య పశు సంవర్ధక శాఖ లో పనిచేస్తున్న వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించక పోవడంపై మనోవేదన చెందుతున్నారు. నూతనంగా 2020 పిఆర్సిలో 146 జిఓ ద్వారా మల్టిజోన్ పోస్టుగా ఆమోదం పొంది నటువంటి వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులకు గెజిటెడ్ హోదా కల్పించాలని, వీరు అర్హులేనని పశువైద్య, పశుసంవర్ధశాఖ డైరెక్టర్, పశువైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరికి, మంత్రి వర్యులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే లేక అందజేశారు.

ప్రభుత్వంపై ఎలాంటి భారం పడని సమానవేతన ఫేస్కె లల్లో జీతభత్యాలు పొందినప్పటికి వేరే శాఖలలో గెజిటెడ్ స్థాయి ఉండి ఈ శాఖలో లేక పోవడం వలన ఈ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులు తీవ్ర మనోవేదన చెందుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 211 మంది వెటర్నరి లైవ్ స్టాక్ అధికారులు పశుశైద్య పశుసంవర్ధక శాఖలో విధులు నిర్వహిస్తున్నారు.

# రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓటు నిర్ణయం తీసుకోండి

## ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మున్నెన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు జరిగాయని, విప్లవాత్మక-చారిత్రాత్మక పనులు చేపట్టి వాటిని పూర్తిచేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని తిరిగి సిఎంను చేయాలని, జగ్గయ్యపేట నియోజకవర్గంలో సైతం జరిగిన అభివృద్ధిని చూసిన తర్వాతనే ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ప్రభుత్వవిప్, టిటిడి పాలకమండలి సభ్యులు, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని ఊరచెరు వ్వను దాదాపు రూ.5 కోట్ల నిధులతో ఆధునీకరించి, ట్యాంక్‌బండ్ మాదిరిగా సుందరీకరణచేస్తూ చేపట్టిన పనులను మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో ఉదయభాను ప్రారంభించారు. అలాగే మండలంలోని తిరుమలగిరి, రావిరాల, బూదవాడ గ్రామాల్లో జగనన్న కాలనీ లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల హక్కుపత్రాలను ఉదయభాను పంపిణీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు గ్రామసీమల్లో పట్టాల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరుగుతోందని సంతోషం వ్యక్తంచేశారు. జగ్గయ్యపేట ఊరచెరువును ఆధునీకరించిన అనంతరం దానికి "గౌతమ సరోవరం" అని నామకరణ చేయటం అభినందనీయమని మున్సిపల్ కౌన్సిల్‌ను అభినందించారు. మండలంలోని తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రూ.33 లక్షలతో షెడ్లు, రూ.24 లక్షలతో కళ్యాణ మండపం, రూ.10 లక్షలతో ఘాట్‌రోడ్డు ముఖద్వార నిర్మాణం ఆలయ ఛైర్మన్ కొమరగిరి భరద్వాజ్ ఆధ్వర్యంలో కొనసాగుతాయంటూ ఆయా పనులకు శుక్రవారం శంకుస్థాపనచేశారు. కాగా మునేటి ముంపుతో పంటలు నష్టపోయిన తెలంగాణా రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు తాను చేసిన కృషి ఫలించిందని, పోలంపల్లి డ్యామ్ వద్ద వర్షాల, వరదల వల్ల నష్టాలు రాకుండా రూ.1.82 కోట్లతో చేపట్టిన పనులకు తెలంగాణా రైతులు అడ్డుపడుతుంటే గత టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదని వివరించారు. పెద్దమండవ గ్రామానికి చెందిన 51 మంది తెలంగాణా రైతులకు రూ.55 లక్షల పరిహారం చెక్కును సిఎం జగన్మోహనరెడ్డి తోడ్పాటుతో బ్యాంక్‌లో జమచేయటం జరిగిందన్నారు. రూ.3.50 కోట్లతో చేపట్టిన టిటిడి కళ్యాణ మండపం పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయని ఇది జగ్గయ్యపేట పట్టణవాసులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.



తిరుమలగిరిలో జగనన్న ఇండ్ల పట్టాలు పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను.

**రాంకో సిమెంట్స్ మంచినీటి ప్లాంట్ ప్రారంభోత్సవం :** జగ్గయ్యపేట మండలం రావిరాల గ్రామ ఎస్‌సి కాలనీలో రాంకో సిమెంట్స్ సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటుచేసిన మంచినీటి ప్లాంట్, మూడు కిలోమీటర్ల డొంకరోడ్డును ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, యువనేత వెంకటకృష్ణప్రసాదు ప్రారంభించారు. కార్యక్రమంలో రాంకో యాజమాన్య ప్రతినిధులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని రామచంద్రునిపేట గ్రామంలో రూ.75 లక్షలతో షేర్‌మహ్మద్‌పేట గ్రామం నుండి నిర్మించిన రోడ్డు, రూ.3.60 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ, పంచాయితీ భవనాలను ఉదయభాను ప్రారంభించారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

# ఖమ్మంను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు: మంత్రి తుమ్మల

**కార్పొరేషన్, మార్చి 15, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శనగరంగా తీర్చిదిద్దుతామని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరాన్ని ప్రణాళికబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దివ్యాంగుల కాలనీ వద్ద జరిగిన సిసిరోడ్డు సైడ్‌కాలువల శంకుస్థాపన సందర్భంగా నగర పాలక సంస్థ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. నగర పాలక సంస్థకు చెందిన లిక్విడ్‌వేస్ట్‌పై పనిచేసేవారికి మాన్యువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేటట్లుగా నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్సియల్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీపై రుణసౌకర్యం అందించారు. ఈ యూనిట్ విలువ రూ.19.34లక్షలు కాగా సబ్సిడి మొత్తం రూ.8.50లక్షలు సబ్సిడీపోగా మిగతా మొత్తం వాయిదాల్లో చెల్లించాల్సి ఉం టుంది. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ పునకొల్లు నీరజ, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ సురభి, ఆర్అండ్‌బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పిఆర్ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్ కుమార్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ముస్తాఫా తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఆర్‌జెసి సెట్ దరఖాస్తు గడువు 31

## ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ లో అడ్మిషన్ల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2024కి సంబంధించిన దరఖాస్తు గడు వును పెంచారు. దరఖాస్తులను ఈ నెల 31 వరకు స్వీకరించనున్నట్టు టీఎస్ఆర్‌జేసీ సెట్- 2024 కన్వీనర్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 35 రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం ఈ సెట్ ను నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు 60వేల దరఖాస్తులు వచ్చినట్టు కన్వీనర్ తెలిపారు. తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు వచ్చిన నేపథ్యంలో దరఖాస్తు గడువును ఈ నెల 31 వరకు పొడిగించినట్టు తెలిపారు. 35 కాలేజీల్లో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి ఇంగ్లీష్ మీడియం కోర్సు ల్లో ప్రేశాలను తీసుకోనున్నారు. 2023-24లో 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే వారు అర్హులని కన్వీనర్ పేర్కొన్నారు.

# ధాన్యం టెండర్లలోరూ. 1,110.51 కోట్ల లాభం

## ప్రభుత్వం చొరవతో భారీగా రాబడి

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం సేకరించిన ధాన్యం విక్రయించగా పౌరసరఫరాల కార్పొరేషన్‌కు రూ. 1110.51కోట్లు లాభం వచ్చింది. అకాలవర్షం కారణంగా తడిచిన ధాన్యంను తెలంగాణ ప్రభుత్వం సేకరణ చేయగా పౌరసరఫరాల కార్పొరేషన్ దానిని గత సంవత్సరం విక్రయించేందుకు టెండర్లను ఆహ్వానించింది. గత ప్రభుత్వం సివిల్‌సప్లయ్ కార్పొరేషన్‌కు వెయ్యి కోట్ల నష్టం కలిగేలా ప్రైవేట్ వ్యాపారులకు లాభంచేసేలా ప్రయత్నించింది. మెట్రిక్ టన్నుకు మూడు వేలకు పైగా తక్కువ టెంరడ్‌కు కట్టబెట్టారు. కొనుగోలుదారు టెండర్‌లో కోట్ చేసిన టన్నుకు వరిధాన్యం ధర రూ.1,7015.19 చెల్లించడానికి సకాలంలో ముందుకు రాలేదు. దీనితో ఎన్నికల తరువాత కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పాలకులు మళ్ళీ టెండర్ ప్రక్రియ జరుపగా టన్నుకు రూ. 20,225.67 కోట్లు చెల్లించడానికి కొత్తగా కొనుగోలుదారులు ఆసక్తి చూపారు. 34.59లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ కోసం పౌరసరఫరాలశాఖ రూ.5,885.55 కోట్లు వెచ్చించినది. కనీస మద్దతు ధర మెట్రిక్ టన్నుకు 20,660 రూపాయలు రైతులకు పౌరసరఫరాలశాఖ చెల్చించినది. పాత టెండర్ తోపోలిస్తే 3,210.48 రూపాయలు అదనంగా వచ్చింది. తాజా టెండర్ ప్రకారం రూ.6,996.06 కోట్లు వ్యయంచేసి ధాన్యం కొనుగోలు చేయడానికి పార్టీ ముందుకు వచ్చింది. గత పాలకులు చేసుకున్న టెండర్ ప్రకారం విక్రయిస్తే 1,239.99 కోట్లు సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ నష్టపోయేదన్నారు.

# రికార్డుస్థాయిలో బొగ్గు అమ్మకాలు

## రూ.37వేల కోట్లకు చేరుకోనున్న సింగరేణి టర్నోవర్

## సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాంనాయక్




**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ ఈ నెలతో ముగియనున్న 2023-24 ఆర్థిక సంవత్సరంలో తన చరిత్రలోనే అత్యధికంగా రూ.37వేల కోట్లకు పైగా అమ్మకాలను సాధించబోతుంది. గత ఆర్థిక సంవత్సరం సాధించిన 33వేల కోట్ల రూపాయల టర్నోవర్ కన్నా ఇది 12శాతం అధికమని సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం వివరించారు. ఇందులో బొగ్గు అమ్మకాల ద్వారా రూ.32,500 కోట్లు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి అవుతున్న విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.4500 కోట్ల టర్నోవర్‌ను సాధించనున్నట్లు వెల్లడించారు. దేశంలో నవరత్న కంపెనీల కన్నా మిన్నగా సింగరేణి అద్భుత పని తీరును కనబరిచిందని అన్నారు. గత ఏడాది సాధించిన 33వేల కోట్ల టర్నోవర్‌ను గత ఫిబ్రవరి నాటికే సాధించడం విశేషం. ఈ ఆర్థిక సంవత్సరం 700లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, అదే పరిమాణంలో బొగ్గు రవాణ జరపాలని నిర్ణయించామని, ఈ దిశగా అన్ని ఏరియాలు రోజూ వారీ లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నాయని తెలిపారు. ఇకపై రోజుకు 2లక్షల 45వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడం ద్వారా వార్షిక లక్ష్యాన్ని చేరుకోబోతున్నామని అన్నారు. వార్షిక లక్ష్యం సాధించినట్లయితే గత ఏడాది కన్న ఇంకా ఎక్కువ లాభాలు సాధించే అవకాశం ఉందని వివరించారు. 2017-18 ఆర్థిక సంవత్సరం తర్వాత తొలిసారిగా ఈ ఆర్థిక సంవత్సరంలో కూడా నిర్దేశించుకున్న వంద శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సింగరేణి చేరుకోబోతుందని ఆయన వెల్లడించారు.

# ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలి

## నేటి నుంచి ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ మహాసభలు

## హాజరుకానున్న డిప్యూటీ సిఎం భట్టి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని

**ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** నేటి నుంచి ఖమ్మంలో ఆర్టీసి ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని వాటిని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభి స్తారని ఆ సంఘం రాష్ట్ర,అధ్యక్షులు ఎస్.బాబు చెప్పారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆ సంఘం రాష్ట్ర, అధ్యక్షుడు ఎస్.బాబు చెప్పారు. శుక్రవారం సిపిఐ ఖమ్మంజిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంప్లాయీస్ యూనియన్ నేత బాబు

కార్మికులపై విపరీతమైన పనిభారం పడుతుందని విదుల నిర్వహణ కత్తిమీద సాములా మారిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ఆర్టీసి కార్మికులకు పనిభారాన్ని తగ్గించే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఆర్టీసీలో ట్రేడ్ యూనియన్ల ఉనికి ప్రశ్నార్ధకంగా మారిందన్నారు. 2017 వేతన సవరణను ట్రేడ్ యూనియన్ లేకుండా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించిన బాబు, 21శాతం ఫిట్మెంట్ ప్రకటించడం వలన ఆర్టీసి కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. 21శాతం పెరిగిన తరువాత వేలకు వేలు పెరిగాయని హెచ్ఆర్ఎ తగ్గితే మళ్లీ తగ్గుతాయన్నారు.

**నేటి నుంచి రాష్ట్ర మహాసభలు**

ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ 3వ రాష్ట్ర మహాసభలు ఖమ్మంలో ఈనెల 16,17 తేదిలలో ఖమ్మంలోని ఖమ్మంలోని టిఎన్‌జిఓస్ ఫంక్షన్ హాల్లో జరుగనున్నాయని బాబు తెలిపారు. ఈ మహాసభలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కొత్తగూడెం శాసన సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభిస్తారని ఆయన తెలిపారు.

# ప్రణీత్‌రావుపై విచారణకు కమిటీ

## ఎస్ఐబిలో కాల్‌డేటా, హార్డ్‌డిస్క్‌ల విధ్వంసం కేసు

## కస్టడీ పిటిషన్ సోమవారానికి వాయిదా

## ఎస్ఐబి మాజీ బాస్‌సహా మరికొందరికి తాఖీదులు?

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబి)లో కాల్‌డేటా, హార్డ్ డిస్క్‌ల విధ్వంసంపై పూర్తిస్థాయిలో విచారణకు పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక బృందాన్ని నియమించారు. జూబ్లీహిల్స్ ఎసిబి వరాహగిరి వెంకటగిరి నేతృత్వంలోని ఈ బృందంలో పంజాగుట్ట, మధురానగర్, ఫిలింనగర్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్లు సభ్యులుగా వుంటారు. మరోవైపు ఈ విధ్వంసం కేసులో నేరగాడుగా వున్న ఎస్ఐబి మాజీ డిఎస్‌పి ప్రణీత్‌రావు కస్టడీ పిటి షన్‌పై నాంపల్లి కోర్టు విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో ఇప్పటి వరకు వెలుగుచూసిన సమాచారం ఆధారంగా ఎస్ఐబి నాటి బాస్ పాటు అప్ప ట్లో ఇక్కడ ఎస్‌పిగా పనిచేసిన ఓ అధికారి మరో ఇద్దరు అధికారులకు నోటీసులు ఇచ్చేందుకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నిర్ణయించినట్లు తెలిసింది.

నిఘా విభాగం పరిధిలో వుండే ఎస్ఐబి మావోయిస్టు కార్యకలాపాలపై పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేయగా దీనిని కొంత కాలంగా అక్కడి అధికారులు దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు రావడం తెలిసిందే. ముఖ్యంగా ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగం మావోయిస్టులు, హక్కుల సంఘాల నేతల ఫోన్‌కు బదులు ప్రతిపక్ష నేతలు, వారికి సన్నిహితంగా వున్న వారు, సెలబ్రిటీలు, ప్రభుత్వంపై గుర్రుగా వుండే పోలీసు అధికారుల ఫోన్‌లను ట్యాపింగ్ చేసినట్లు అభియోగాలు వచ్చాయి. ఈ ఆరోప ణలను అప్పట్లో పోలీసులు ఖండించారు.

ఈ నేపథ్యంలో గత నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓడిపోయి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా ఫలితాలు వెలువడిన రోజున ఎస్ఐబిలోని ఫోన్ ట్యాపింగ్ విభాగంలో విధ్వంసం జరిగినట్లు ఇటీవల అక్కడ విధుల్లో చేరిన కొత్త అధికారి గుర్తించారు. దీంతో ఈ విషయం బహిర్గతం అయ్యింది. దీనిపై సర్కారు తీవ్రంగా స్పందించి ఈ విభాగంలో అప్పట్లో డిఎస్‌పిగా వున్న దుగ్యాల ప్రణీత్‌రావు అలియాస్ ప్రణీత్‌కుమార్‌ను సస్పెండ్ చేసి, మొత్తం వ్యవహారంపై విచారణకు ఆదేశించింది. దీని తరువాత గత ఆదివారం నాడు ఈ ఘటనపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు కాగా బుధవారం ఉదయం ప్రణీత్‌రావును అరెస్టు చేసి అదేరోజు రాత్రి న్యాయమూర్తి ఇంట్లో హాజరు పరిచి చంచల్‌గూడ జైలుకు రిమాండుకు తరలించారు. ఇక ప్రణీత్‌రావు రిమాండు రిపోర్టులో ఈ కేసును విచారించిన పోలీసులు సంచలన విషయాలను వెల్లడించారు.

ఇక ఇదే కేసులో ప్రణీత్‌రావును పోలీసులు రెండు రోజుల పాటు అదుపులో తీసుకుని విచారించగా ఈ నేరా నికి తాను ఒక్కడే కారణం కానని, నాటి ఎస్ఐబి బాస్‌తో సహా ఇంకొందరు కూడా కారణమని చెప్పాడని తెలిసింది. మొత్తం 17 కంప్యూటర్లలోని సమాచారాన్ని ప్రణీ త్‌రావు ధ్వంసం చేసినట్లు పోలీసులు తేల్చారు. కాగా ఫోన్ ట్యాపింగ్ కోసం ప్రణీత్‌రావు ఆన్‌లైన్‌లో కనెక్షన్లు తీసుకున్నట్లు తేలింది. పాత హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేశాక కొత్తవాటిని అక్కడ వుంచినట్లు తేలింది. మరోవైపు ప్రణీత్‌రావు తన ఫోన్‌ను ట్యాపింగ్ చేసి తనను తన కు టుంబాన్ని మానసిక క్షోభకు గురిచేశాడని ఓ వ్యాపారి పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేయగా దీనిపై పోలీసులు విచారణ చేబట్టారు.

**ప్రణీత్‌రావు సమక్షంలోనే విచారణ**

ఇదిలావుండగా ఈ కేసులో ఎస్ఐబి నాటి బాస్‌గా వున్న మాజీ ఐపిఎస్ అధికారి సహా మరో ఎస్‌పి ఇంకొందరు అధికారులకు ఈ కేసును విచారిస్తున్న పంజాగుట్ట పోలీసులు నోటీసులు ఇచ్చేందుకు నిర్ణయించారు. ఒకటి రెండు రోజుల్లో వీరికి నోటీసులు అందే వీలుంది. దీని తరువాత వీరిని పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లోనే విచా రించే వీలుంది. ఈలోపు ప్రణీత్‌రావు కస్టడీ పిటిషన్‌పై కోర్టు తీర్పును ఇచ్చి కస్డడీకి ఇస్తే అతని సమక్షంలోనే వీరిని కూడా ఎదురెదురుగా వుంచి విచారించాలని పంజాగుట్ట పోలీసులు భావిస్తున్నారు.

# మహిళా ఆర్థిక స్వావలంబన రాహుల్ ప్రాధాన్యత అంశం

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మహిళా ఆర్థిక స్వావలంబన రాహులుకు అత్యంత ప్రాధాన్యత అంశం అని దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే 50శాతం రిజర్వేషన్ సౌకర్యం మహిళలకు కల్పిస్తామని తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షరాలు మొగిలి సునీతారావు తెలిపారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ భారత్ న్యాయజోడో యాత్రలో భాగంగా ఐదు గ్యారెంటీలను ప్రకటించడంతోపాటు నారీ న్యాయ కింద మహిళకు లక్ష రూపాయలు ఇస్తామని రాహుల్ ప్రకటించారని ఆమె వివరించింది. రాహుల్ మహిళా పక్షపాతి అని ఆమె తెలిపారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికూడా మహిళలు అంటే ఎనలేని గౌరవం వుందని చెప్పారు. తెలంగాణలో 200యూనిట్ల కరెంటు ఫ్రీ, 500వందల రూపాయలకు వంటగ్యాస్ సిలెండర్ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వడం తో మహిళలను ఆర్థికంగా ఎదగడానికి రేవంత్ కృషిచేస్తున్నారని ఆమె తెలిపారు. బిఆర్ఎస్‌కు మహిళా అభ్యుదయంపై చిత్తశుద్దిలేదు,. బిజెపి రాజకీయంగా 33శాతం రిజర్వేషన్ అమలు చేయదు అని ఆమె అన్నారు, బిజెపి మహిళలను చిన్నచూపుచూస్తున్నదని ఆమె అన్నారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కూడా కరువైంది అని సునిత అభిప్రాయపడ్డారు. మోడీప్రభుత్వం ఉన్నవారికి పెద్దపీట వేసి లేనివారిని అనగదొక్కుతుందని ఆమె ఆవేదన చెందారు. రాహుల్ ప్రతి పంచాయతీ నుంచి మహిళకు రక్షణ కల్పించేందుకు మైత్రీ కమిటిలు వేయబోతున్నారని ఆమె తెలిపారు. ప్రతిజిల్లాకు ఒక హాస్టల్ కూడా నిర్మిస్తామని ఆమె తెలిపారు

# నాగర్‌కర్నూల్ నుంచి పోటీ చేస్తా

## బిఆర్ఎస్-బిఎస్పీ మధ్య పొత్తు ఖరారు

## మా పార్టీకి రెండు సీట్లు: ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బీఆర్ఎస్-బీఎస్‌పీ మధ్య పొత్తు ఖరారైనట్టు బీఎస్‌పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని 17 లోక్‌సభ సానాల్లో బీఎస్‌పీకి రెండు స్థానాలను కేటాయించినట్టు తెలిపారు.

నాగర్ కర్నూల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయనున్నట్టు ప్రవీణ్ కుమార్ స్వయంగా ప్రకటించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాన్యశ్రీ కాన్షీరామ్ 90వ జయంతి వేడుకల్లో ఆయన ప్రకటించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, బీఎస్‌పీ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతమ్‌లు చర్చలు జరిపారని తెలిపారు. నాగర్ కర్నూల్, హైదరాబాద్ లోక్‌సభ స్థానాల్లో బీఎస్‌పీ చేయబోతున్నట్టు ప్రకటించారు. తాను నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేస్తానని.. హైదరాబాద్ లోక్‌సభ నుంచి పోటీ చేయబోయే అభ్యర్థిని త్వరలోనే ప్రకటిస్తామని చెప్పారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీఎస్‌పీ- బీఆర్ఎస్ కలిసి సమిష్టిగా గెలుపు దిశగా పనిచేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీఎస్‌పీ పొత్తుకు అవకాశం కల్పించిన పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతితో చర్చించిన అనంతరమే కీలక ప్రకటన చేసినట్టు తెలిపారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి

# చిన్నారెడ్డి నేతృత్వంలో కమిటీ ఏర్పాటు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 15:** రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఇచ్చిన వినతులను పరిశీలించి పరిష్కరించేందుకు ముగ్గురు సభ్యులతో కమిటీ వేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ చిన్నారెడ్డి నేతృత్వంలో జేఏసీ చైర్మన్,రిటైర్డ్ ప్రొఫెసర్ కోదండరామ్,ఐఏఎస్ అధికారి దివ్యను సభ్యులుగా నియమించారు. ఈనెల 10వ తేదీన రాష్ట్రంలోని వివిధ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంసీహెచ్ఆర్డీలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు వినతులన్నింటినీ పరిశీలించి,ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీటిని పరిశీలించి సాధ్యాసాధ్యాలు,పరిష్కార మార్గాలను సూచించే బాధ్యతను త్రిసభ్య కమిటీకి అప్పగించారు.ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని పరిష్కరించే దిశగా సలహాలు సూచనలతో నివేదికను అందజేయాలని కమిటీకి సూచించారు.

# ప్రజల్లో భరోసా నింపిన రేవంత్ పాలన

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్





**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజలు తీవ్ర అణిచివేతతో అభద్రతో గత పదేళ్ళలో దినదినగండగా జీవించారని గత వందరోజులుగా ప్రజాపాలన అభివృద్ధి సంక్షేమంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలలో భరోసా నింపారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చడనికి సిఎం, డిప్యూటీ సిఎంలు రెండుకళ్ళలా ప్రభుత్వంకు వ్యహరించి పాలన సాగిస్తున్నారని ఆయన తెలిపారు. ముప్పైకోట్లకు పైగా మహిళలు ఇప్పటి వరకు ఉచిత ప్రయాణం ఉపయోగించుకున్నారని ఐదు వందలకు వంటగ్యాస్ 200యూనిట్ల ఉచిత కరెంటు అనుభవిస్తున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు త్వరలోనే ఉపాధి కల్పిస్దారని ఆయన తెలిపారు. మెగా డిఎస్‌సి పోస్టులు ఇచ్చామని తెలిపారు. ప్రతిపక్షాలు ఓర్వలేక అనేక విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంను అస్థిర పరిచేందుకు కుట్రలు చేస్తున్నారని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పరిపాలన సాగించాలని సోనియాగాంధీ ఎప్పుడు ప్రభుత్వానికి దిశను నిర్దేశిస్తున్నారని ఆయన తెలిపారు. మహిళకు కెబినెట్‌లో స్థానం కల్పించామని గతంలో బిఆర్ఎస్ ఇవ్వలేదని గుర్తుచేశారు.

# నేవీ మాజీ చీఫ్ లక్ష్మీనారాయణ్ రాందాస్ మృతి

## సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** భారత నౌకాదళం మాజీ ఛీఫ్ అడ్మిరల్ (రిటైర్డ్) అధికారి ఎక్ష్మీనారాయణ్ రాందాస్ (90) కన్నుమూశారు. వయస్సు రిత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న శుక్రవారం హైదరాబాద్‌లోని మిలిటరీ దవాఖానలో తుదిశ్వాస విడిచారు. ఈసందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. 16ఏళ్ల వయస్సులోనే 1949లో సంయుకనత సైనిక దళాల్లో చేరిన అడ్మిరల్ లక్ష్మీనారాయణ్ రాందాస్ తర్వాత నౌకా దళంలో చేరి అంచెలంచెలుగా దళాధిపతిగా ఎదిగారని.. 1971 ఇండియా -పాకిస్తాన్ యుద్ధసమయంలో తూర్పు నౌకాదళంలో ఏర్పాటు చేసిన ఐఎన్ఎస్ బియాస్‌కు నాయత్వం వహించారన్నారు. పాకిస్థాన్‌కు చెందిన 93వేలమంది సైనికులు తప్పించుకుని పోకుండా చేసి వారు లొంగిపోయేలా చేసిన తీరును ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈసందర్భంగా అడ్మిరల్ రాందాస్ కుటుంబసభ్యులకు సిఎం సానుభూతి తెలిపారు.



న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లోకేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్‌జైన్ నుంచి అవార్డు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్

# నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం

## 5 పురస్కారాలు అందుకున్న టిఎస్ఆర్టీసి ఎండి సజ్జనార్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త :** నేషనల్ పబ్లిక్ బస్ ట్రాన్స్‌పోర్ట్ ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం శుక్రవారం న్యూఢిల్లీలో అట్టహాసంగా జరిగింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఫర్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ ప్రతీ యేటా అందించే ప్రతిష్టాత్మకైన ఐదు ఎక్సలెన్స్ అవార్డులను టీఎస్ఆర్టీసీ గెల్చుకున్న విషయం తెలిసిందే. 2022 23కి గాను రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం తదితర కేటగిరీల్లో ఈ జాతీయ స్థాయి పురస్కారాలు టీఎస్ఆర్టీసీకి దక్కాయి. న్యూఢిల్లీలోని ఇండియా హబిటేట్ సెంటర్‌లో జరిగిన ఈ అవార్డుల కార్యక్రమానికి ఏఎస్ఆర్టీయూ అధ్యక్షుడు, కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్ ముఖ్య అతిధిగా హాజరై అవార్డులను టిఎస్ఆర్టీసి ఎండి విసి సజ్జనార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సజ్జన్నర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఐదు జాతీయ స్థాయి అవార్డులు దక్కడం సంస్థకు ఎంతో గర్వకారణమన్నారు. ఈ పురస్కారాలతో టీఎస్ఆర్టీసీ ఖ్యాతి మరింతగా ఇనుమడించిందని పేర్కొన్నారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేయడం వల్లే సంస్థకు ఈ పురస్కారాలు వరించాయని పేర్కొన్నారు. అవార్డులు వచ్చేలా కృషి చేసిన 43 వేల టీఎస్ఆర్టీసీ కుటుంబ సభ్యులకు ఈ పురస్కారాలను అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు.

## రేపు హైదరాబాద్‌లో ఎఐఎస్‌టిఎఫ్ జాతీయ కార్యవర్గం

### సిపిఎస్‌కి వ్యతిరేకంగా తీర్మానం


**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న సెకండరీ టీచర్స్ సమస్యలపై చర్చించడం కోసం ఈ నెల 17న హైదరాబాద్‌లో ఆల్ ఇండియా సెకండరీ టీచర్స్ ఫెడరేషన్(ఏఐఎస్‌టీఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ కార్యవర్గ సమావేశాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసినట్టు ఆలిండియా ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు ఇంద్రశేఖర్ మిశ్రా, జాతీయ జనరల్ సెక్రటరీ జి సదానందం శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌లో జరగనున్న జాతీయ కార్యవర్గ సమావేశానికి తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిషా, జమ్ము కాశ్మీర్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు హాజరు కానున్నట్టు తెలిపారు. సమావేశంలో ప్రధానంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దుతోపాటు, ఇన్‌కమ్ టాక్స్ తదితర అంశాలపై జాతీయ స్థాయిలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్టు జనరల్ సెక్రటరీ సదానందంగౌడ్ తెలిపారు.

# ‘ప్రజావాణి’కి అన్నిరకాల సమస్యలపై దరఖాస్తులు

## బతికుండగానే ఆస్తి కోసం డెత్ సర్టిఫికెట్ తెచ్చిన చిన్నమ్మ: ఓ మహిళ ఫిర్యాదు

**హైదరాబాద్ (బేగంపేట) మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రం నలుమూలల నుంచి మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్‌కు సమస్యలు పరిష్కారం కోసం ప్రజలు తరలివస్తున్నారు. వివిధ రకాలైన సమస్యలపై దరఖాస్తులు అందజేస్తున్నారు. శుక్రవారం ప్రజావాణికి 1,428 దరఖాస్తులు రాగా, ఇందులో రెవెన్యూ సమస్యలపై 350, రేషన్‌కార్డుల కోసం 114, ఇందిరమ్మ ఇళ్ల కోసం 397 దరఖాస్తులతో పాటు ధరణి,పెన్షన్లు తదితరాలపై దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ప్రజావాణి నోడల్ అధికారి దివ్యదేవరాజన్ ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించడంతోపాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదుచేసి వీలైనంత వేగంగా పరిష్కరిస్తామని చిన్నారెడ్డి వారికి హామీ ఇచ్చారు.

కొమ్రురం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ కాగజ్‌నగర్ బట్టుపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ఆరెపల్లి చంటి తన సోదరుడి కుమార్తె ఆరెపల్లి పద్మను దత్తత తీసుకున్నాడు. కాగా, భార్య చనిపోవడంతో చంటి రెండో వివాహం చేసుకున్నాడు. కొద్దిరోజులకే అతను కూడా చనిపోవడంతో ఆస్తిపై కన్నేసిన రెండో భార్య.. తాను బతికి ఉన్నా చనిపోయినట్లు తన చిన్నమ్మ డెత్ సర్టిఫికెట్ తీసుకుందని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదని ఆరెపల్లి పద్మ వాపోయింది. న్యాయం కోసం ఆమె ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదుచేసి పద్మ డెత్ సర్టిఫికెట్‌తోపాటు అన్ని ఆధారాలను వారికి అందజేసారు. కేవలం ఆస్తి కోసమే తన చిన్నమ్మ ఇంత దారుణానికి ఒడిగట్టిందన్నారు. డిఎస్సి-2012 ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక అయినా సవరణల కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళా రిజర్వేషన్ అభ్యర్థులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. తన ఆరెకరాల భూమిని కౌలు సాగుచేసే వారే కబ్జా చేసారని భూపాలపల్లి మండలం ఆదంనగర్ వృద్ధురాలు లక్ష్మి (80) ప్రజావాణిలో దరఖాస్తు చేసారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిదృష్టికి తీసుకెళ్లేవరకు తాను ఇక్కడి నుంచి కదిలేది లేదంటూ భీష్మించడంతో పోలీసులు ఆమెకు నచ్చచెప్పి పంపివేసారు.



ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి

# రక్తపోటు అదుపు తప్పితే !

అధిక రక్తపోటుకు సైలెంట్ కిల్లర్ అని పేరు. నిశ్శబ్దంగా అంతర్గత అవయవాలను నాశనం చేసే ఈ రుగ్మతను వీలైనంత త్వరగా కనిపెట్టి, మందులతో అదుపులో పెట్టుకోవడం అవసరం. లేదంటే అధిక రక్తపోటుతో ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతాయి.

**గుండెకు చేటు..**

హైపర్ టెన్షన్‌తో గుండె మీద భారం పడుతుంది. బలంగా రక్తాన్ని సరఫరా చేయవలసి రావడం మూలంగా గుండె కండరాలు మందంగా మారతాయి. ఫలితంగా హార్ట్ ఫెయిల్యూర్ అవకాశాలు పెరుగుతాయి. నిరంతర ఒత్తిడి మూలంగా రక్తనాళాలు దెబ్బతిని, అథెరోస్క్లె రోసిస్ తలెత్తుతుంది. ఫలితంగా గుండెపోటుకు గురయ్యే పరిస్థితి నెలకొంటుంది.

**మెదడుకు నష్టం...**

సెరెబ్రోవ్యాస్క్యులర్ ఆరోగ్యం మీద కూడా హైపర్‌టెన్షన్ ప్రభావం చూపిస్తుంది. పెరిగిన రక్తపోటు వల్ల మెదడులోని సూక్ష్మ రక్తనాళాలు దెబ్బతిని స్ట్రోక్ అవకాశాలు పెరుగుతాయి. అలాగే వ్యాస్క్యులర్ ఎడీమా తలెత్తి జ్ఞాపకశక్తి కుంటుపడుతుంది.

**మూత్రపిండాల మీద ప్రభావం..**

రక్తపోటును నియంత్రించడంలో మూత్రపిండాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే రక్తపోటు అదుపు తప్పితే,



మూత్రపిండాల పనితీరు దెబ్బతింటుంది. క్రానిక్ కిడ్నీ డిసీజ్‌కు దారి తీసి, వ్యర్థాలను వడకట్టలేని పరిస్థితి తలెత్తి, ఎలక్ట్రోలైట్ సంతులనం దెబ్బతింటుంది.

**కంటి చూపు తగ్గుతుంది..**

అధిక రక్తపోటు కళ్లలోని సూక్ష్మ రక్తనాళాలను దెబ్బ తీస్తుంది. ఫలితంగా హైపర్‌టెన్సివ్ రెటినోపతి తలెత్తి చూపు సమస్యలు మొదలవుతాయి. చికిత్స అందించకపోతే, ఆ సమస్య నరకమేపీ శాశ్వత అంధత్వానికి దారి తీస్తుంది.

**పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ :**

అధిక రక్తపోటు అథెరోస్క్లె రోసిస్‌కు దారి తీస్తుంది. ప్లేక్ పేరుకుపోవడం మూలంగా ధమనులు ఇరుకుగా, గట్టిగా మారిపోయే పరిస్థితి ఇది. ఈ సమస్యతో కరోనరీ ఆర్టెరీలతో పాటు చేతులు, కాళ్లలోకి ప్రయాణించే ధమనులు కూడా దెబ్బతిని పెరిఫెరల్ ఆర్టీరియల్ డిసీజ్ మొదలవుతుంది. అవయవాలకు రక్తసరఫరా తగ్గడం వల్ల నొప్పి మొదలవుతుంది. అలాగే గాయాలు మానే వేగం నెమ్మదిస్తుంది. ఇన్‌ఫెక్షన్ సోకే అవకాశాలు పెరుగుతాయి. □

# స్త్రీ సాధికారత కోసం బాలికల విద్య



**మద్యానికి బానిసై తండ్రి చనిపోయాడు. కష్టాల మధ్య పెరిగిన ప్రవీణ పశువుల కాపరిగా పనిచేసింది. కూలిపనులు చేసింది. చదువు ఆమెకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను 23 సంవత్సరాల వయసులో సర్పంచ్‌ని చేసింది. బాలికల విద్య నుంచి స్త్రీ సాధికారత వరకు ఎన్నో విషయాలపై స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తోంది ప్రవీణ.**

రాజస్థాన్‌లోని పలి జిల్లా సగ్దార గ్రామానికి చెందిన ప్రవీణ తన గ్రామంలోనే కాదు చుట్టుపక్కల ఎన్నో నగ్రామాల ప్రజలకు స్ఫూర్తిదాయక మహిళగా మారింది. మూడోక్లాసులో ఉన్నప్పుడు ప్రవీణను చదువు మానిపించారు. దీంతో తనకు ఇష్టమైన చదువుకు దూరం అయింది.

చదువుకు దూరం అయిన ప్రవీణ పశువులను మేపడం నుంచి కూలిపనుల వరకు ఎన్నో చేసింది. రెండు సంవత్సరాల తరువాత ఆమె జీవితాన్ని మార్చే సంఘటన జరిగింది.

తమ ఊరికి నలబై కిలో మీటర్ల దూరంలో ఉన్న గ్రామంలోని రెసిడెన్షియల్ స్కూల్ కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ (కెజిబివి)లో చదువుకునే అవకాశం వెదుక్కుంటూ వచ్చింది. అయితే మొదట్లో కుటుంబ సభ్యులు ససేమీరా అన్నారు. 'ఎడ్యుకేట్ గర్ల్స్' అనే స్వచ్ఛంద సంస్థకు చెందిన ఒక ఫీల్డ్ వర్కర్ కృషి వల్ల ఎట్టకేలకు బడిలో ప్రవీణను చేర్పించడానికి ఒప్పుకున్నారు. స్కూల్ చదువు వల్ల ఆత్మవిశ్వాసం పెరగడం మాత్రమే కాదు, ఆడపిల్లలు చదువుకోవడం వల్ల ఎంత మేలు జరుగుతుందో ప్రత్యక్షంగా తెలుసుకోగలిగింది ప్రవీణ. చదువు పూర్తయిన తరువాత ఒక కన్‌స్ట్రక్షన్ వర్కర్‌తో ప్రవీణ పెళ్లి జరిగింది. చదువుఉన్న అమ్మాయిగా అత్తగారి ఇంట్లో ప్రవీణకు గౌరవ మర్యాదలు ఇచ్చేవారు. తాను తీసుకునే నిర్ణయాలకు అండగా నిలబడేవారు. సర్పంచ్ ఎలక్షన్‌లో పోటీ చేయాలనుకుంటున్నాను అన్నప్పుడు అందరూ అండగా నిలబడ్డారు. కొంతమంది మాత్రం వెనక్కిలగే ప్రయత్నం చేశారు. అయితే అవేమీ పట్టించు కోకుండా ముందుకు వెళ్లింది. సర్పంచ్‌గా విజయం సాధించింది చదువు విలువ తెలిసిన ప్రవీణ సర్పంచ్ అయిన రోజు నుంచి బాలికల విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇంటింటికి వెళ్లి చదువుకోవడం వల్ల ఆడపిల్లలకు కలిగే ఉపయోగాల గురించి ప్రచారం చేసేది. బాల్య వివాహాలు జరగకుండా అడ్డుకునేది. అప్పుడెప్పుడో మా అమ్మాయిని చదువు మానిపించాం. ఇప్పుడు తిరిగి బడిలో చేర్చాలనుకుంటున్నాం అంటూ ఎంతోమంది తల్లిదండ్రులు ప్రవీణ సలహా కోసం వచ్చేవారు. సర్పంచ్‌గా ఆడపిల్లలకు ప్రత్యేకంగా స్కూలు కట్టించింది ప్రవీణ. బాలికల విద్య కోసం పనిచేస్తున్న సంస్థలతో కలిసి పనిచేస్తోంది. ప్రవీణ ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు ఉపాధ్యాయులు తమ స్కూలుకు తీసుకువెళ్ళి ఆడపిల్లలకు పరిచయం చేసేవారు. చదువుకోకపోతే ప్రవీణ కూలిపనులు చేస్తూ ఉండిపోయేది. చదువుకోవడం వల్ల ఆమెలో ఆత్మవిశ్వాసం వచ్చింది. ఆ ఆత్మవిశ్వాసమే ప్రవీణను సర్పంచ్‌ను చేసి పదిమందికి ఉపయోగపడే మంచి పనులు చేసేలా చేసింది. మీరు బాగా చదువుకుంటే సర్పంచ్ మాత్రమే కాదు కలెక్టర్ కూడా కావచ్చు ఇలాంటి మాటలు ఎన్నో చెప్పేవారు. ఆడపిల్లల చదువు కోసం పనిచేసునతను ఎడ్యుకేట్ గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ తమ ప్రచార చిత్రాలలో ప్రవీణ ఫోటోలను ఉపయోగించుకుంటుంది. దీంతో ఎన్నో గ్రామాలకు ఆమె సుపరిచితం అయింది. ఏదైనా గ్రామానికి వెళ్లినప్పుడు స్కూల్లో చదివే అమ్మాయిలతో మాట్లాడుతుంటాను. మీ గురించి ఫీల్డ్ వర్కర్స్ మా పేరెంట్స్‌కు చెప్పి స్కూల్‌కు పంపించేలా ఒప్పించారు. అని ఎంతోమంది అమ్మాయిలు అన్నప్పుడు గర్వంగా అనిపించేది. ఆడపిల్లల విద్యకు సంబంధించి భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలనుకుంటున్నాను అంటుంది ప్రవీణ. □

# ఫ్లోర్ డిజైనర్ వేర్

ఈవెనింగ్ పార్టీలతో బ్రైట్‌గా వెలిగిపోతుంది. గెటు టు గెదర్ కాన్సెప్ట్లు గెట్ రెడీ అంటుంటాయి. ఇలాంటప్పుడు నలుగురు కలిసే చోట న్యూ లుక్‌తో కనిపించాలని కోరుకుంటుంది నవతరం.









# ఫేస్ మసాజ్ మంచిదే !



ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగిపోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి.

- స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవ్‌లో తుడుచుకోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది.
- బొప్పాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది.
- స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి.
- మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.

□

**చెలి చిట్కా**

కొబ్బరి కాయను ఖచ్చితంగా మధ్యకు పగులకొట్టాలంటే కాయను కాసేపు నీళ్ళలో వుంచి ఆ తర్వాత కొట్టి చూడండి. □

**ఆరోగ్య భాగ్యం**

# పిల్లల్లో దురలవాట్లు -3



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

**ఆరంత్రిఫిల్లం** : ముక్కు బాధగా ఉన్న వ్రేలు పెట్టి త్రిప్పుతారు ముక్కు రంధ్రాలను త్రిప్పుతారు. ముక్కురంధ్రాలు నుండి మంట దుర్వాసన గల స్రావం రావడం ముక్కు నుండి రక్తం వచ్చేవరకు బాధగా ఉన్న వ్రేలు పెట్టి నత్రిప్పేవారికి ఇది ముఖ్య ఔషధం.

**సినా** : ముక్కులో దురద, తుమ్ములు రావడం. రక్తం స్రవించేవరకు వేళ్ళతో ముక్కును పొడుచుకునే వారికిది ఇవ్వాదగ్గమందు.

**సల్ఫర్** : ముక్కు దిబ్బడ, ముక్కు పక్కులు కట్టడం, వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు వాచి ఎర్రగా, నొప్పిగా ఉండేవారికి ఇచ్చే ఆంటి సోరిక్ మందు.

**ట్యూక్రియం మారమ్ వీరమ్** : దుర్వాసనతో ఉండు పెద్ద పక్కులు కట్టడం, స్రావం రావడం, ముక్కులో ముక్కలో వ్రేలు పెట్టి తిప్పడం వల్ల ముక్కు దిబ్బడ ఉండే వారికిది మంచి మందు.

**చిరుతిండ్లు ఎక్కువగా తినడం** : స్ట్రెస్ వల్ల, టెన్షన్ వల్ల, ఒంటరిగా ఫీలవ్వడం వల్ల భోజనం సరిగా చేయరు. ఆకలి ఉండదు. ఎప్పుడూ చిరుతిండ్లు తినడం వల్ల స్థూలకాయం వస్తుంది. పిల్లలకి అస్తమాను జంక్‌ఫుడ్ ఇవ్వకుండా, పోషకాలైన స్నాక్స్, పండ్లు మితంగా ఇవ్వడం వల్ల భోజనం చేయగలరు స్ట్రెస్ తగ్గించాలి.

**కాల్కేరియా కార్బ్** : ఆకలి లేకున్నా ఏదో ఒకటి తినడం, పుల్లని వస్తువులు, గ్రుడ్లు తినేవారిలో గోడలు ఆనకుతునే వారిలో విరేచనాలు, నిస్త్రాణ వున్నప్పుడు ఇవ్వదగ్గమందు.

**అయోడిన్** : పోతపాలు నత్రాగే పిల్లల్లో పోషణ లోపం వల్ల అజీర్ణం కలుగచేసే పిండి పదార్థాలు, ఆహారం తినే వారికి ఇది ఇవ్వవచ్చు. చిరుతిండ్లు ఎంత తిన్నాలా వెక్కరు. సన్నబడి బరువు తగ్గిపోతారు.

**ఆసిడ్ నౌట్రికన్** : ఆకలి ఎక్కువగా ఉండడం వల్ల క్రొవ్వు, ఉప్పటి పదార్థాల్ని మానసికోద్రేకం వల్ల, తీరని ఆతుర్త వల్ల తినేవారికి ఇవ్వదగ్గ మందు.

**నక్స్ వామికా:** ఎక్కువగా తినేవారిలో శారీరక పరిశ్రమ లేనప్పుడు ఇది ఇవ్వదగ్గమందు ఫ్లోరిక్ ఆసిడ్ చిప్స్, జంక్‌ఫుడ్, మసాలాలు వంటి చిరుతిండ్లు ఎక్కువగా తింటారు.

**పెదాలు కొరుక్కోవడం, పీల్చడం** : ఆందోళన, దంతాల అమరిక సరిగా లేకపోవడం వల్ల, ఒత్తిడి, పెదవులు పొడిబారి ఉన్నప్పుడు పెదవుల్ని కొరకడం, లోపలికి పీల్చుకోవడం 5-15 సంవత్సరాల వారిలో ఉండి పెద్దైన తర్వాత కూడా కంటిన్యూ అవుతుంది. పెదవులపై లిప్‌బామ్, పెట్రోలియం జెల్లీ రాయాలి. వీరిలో అసంతృప్తి, నిరాశ, వత్తిడి తగ్గించాలి. నోటి చుట్టూ చర్మం పెదవులు వాచి రక్తం కారడం ఉంటుంది.


**ఎ. పల్సటిల్లా** : పెదవులు పగిలి అర్చుకుపోవడం వల్ల తడి చేయుటకు పెదవుల్ని లోపలికి పీల్చడం, కోరుకోవడం చేస్తే నెమ్మదిగా ఉండే వారికిది మంచి మందు.

**బెల్లడోనా** : పై పెదవి వాచి ఎర్రగా ఉండడం వల్ల నోరు బిగపెట్టి ఉండే వారికిది మంచిమందు.

**ఫైటోలక్కే:** దంతాలు వచ్చే సమయంలో చిగుళ్ళవాపు వల్ల, నోరార్చుకుపోవడం వల్ల పెదవులు ఎండిపోయి కొరుక్కోవడం ఉంటుంది. □

# ఆర్థికంగానూ అడుగేయండి..

ఎన్నో ఆశలతో కొత్త జీవితంలోకి అడుగుపెడుతుంది జంట. అన్యోన్య దాంపత్యానికీ..కలిసి ఆనందంగా సాగడానికీ బోలెడు ప్రణాళికలు వేసుకుంటారు. వాటిలో డబ్బుకీ చోటివ్వండి అంటున్నారు నిపుణులు. అప్పుడే మనస్పర్థలకు తావుండదట.



- ఇల్లు నిర్వహణ నువ్వు.. సంపాదన సంగతి నేను.. ఇలా విభజించుకున్నప్పుడే సమస్యలు. ఇద్దరూ ఉద్యోగాలు చేసినా, చేయపోయినా, పొదుపు, మదుపు, కొనుగోళ్లు వంటి నిర్ణయాలేవైనా ఇద్దరూ కలిసి తీసుకోవాలి. అప్పుడు ప్రతి రూపాయి లెక్క తెలియడమే కాదు. మెరుగైన ప్రణాళికకీ ఆస్కారం ఉంటుంది.
- కొత్తలో కలిసి పర్యటనలు, షాపింగ్ వంటివి సహజమే. అలాగని మరీ ఖర్చు చేసుకుంటూ వెళ్లొద్దు. కొనేది ఏదైనా నిజంగా అవసరమేనా అని ప్రశ్నించుకుంటే దూబారాకి చోటుండదు. అలాగే ఒక పుస్తకాన్ని పెట్టుకోండి. ఎవరు ఎంత ఖర్చు పెడుతున్నారన్నది దానిలో రాయాలనే నియమం పట్టుకోండి. దీని ద్వారా నెలకు ఎంత అవసరం అన్న సంగతే కాదు. అనవసర ఖర్చుల వివరాలూ తెలుస్తాయి. వీలైతే వాటిని తగ్గించుకొని పొదుపుగా మలుచుకోవచ్చు.
- . ఇద్దరూ సంపాదిస్తోంటే.. ఏ బాధ్యతలూ లేక పోతే ఒకరి జీతాన్ని పూర్తిగా పక్కన పెట్టేయొచ్చు. భవిస్యత్తులో సొంతింల్లు స్థలం వంటివి ప్లాన్ చేసుకున్నా డబ్బుపరగా ఇబ్బంది ఉండదు.
- నగరాల్లో ఉండేవారికి కరెంటు కోతలు పెద్దగా పరిచయం ఉండదు. ఇష్టమొచ్చినట్లుగా లైట్లు, ఫ్యాన్లు వేసి వదిలేస్తుంటారు. మీకూ ఆ అలవాటు ఉంటే తగ్గించుకోండి. ఇంట్లోకి వస్తువులు కొనేప్పుడూ కరెంటు ఆదా చేసేరకాలను ఎంచుకోండి. కరెంటు బిల్లు తగ్గుతుంది. ఇంకా ఇలాంటి వృథాలేం చేస్తున్నారో తెలుసుకున్నా చాలావరకూ ఆదా చేయొచ్చు. □

**జ్ఞానప్రదాత**

దత్తాత్రేయుని రూపం అపురూపమైంది. అది సచ్చిదానంద రూపం. జడలు కట్టడం, పులిచర్మాన్ని ధరించటం వైరాగ్యం, తపస్సు, ధ్యానాలకు గుర్తు, భూమాతకు, ధర్మానికి ప్రతీక అయిన గోవు ఆయనను వెన్నంటే ఉంటుంది. అటే దత్తాత్రేయుడు ధర్మరక్షకుడని, గోరక్షకుడని తేటతెల్లమవుతుంది. వారి వెంట ఉండే నాలుగు శునాకాలు చతర్వేదాలకు నిదర్శనం.అలాగే స్వామి భస్మధారణ నిరాడంబరత్వానికి, అక్షమాల జప ప్రాధాన్యానికి చిహ్నాలు. అందుకే ఆ దివ్యమూర్తిని మన మహర్షులు, భక్తులు. సకల ధర్మాలూ అడుగంటిపోయి, ఏం చేయాలో తెలియని అయోమయ స్థితి ఆవరించిన కలియుగంలో దత్తాత్రేయుని ఆశ్రయించి శరణు వేడటమే కర్తవ్యమని గ్రహిస్తారు. పురాణ కథను అనుసరించి ఒకసారి చతుర్ముఖ బ్రహ్మ వేదాలను మర్చిపోతే దత్తాత్రేయుడే ఆయనకు వేదదానం చేశాడు. మరొకప్పుడు జంభాసురుడనే రాక్షసుడి బాధ నుంచి దేవతలను ఆ స్వామే రక్షించాడు. కార్త వీర్యార్జునుడు దత్తుడి కోసం తపస్సు చేసి వెయ్యి చేతులు, నిత్యయౌవనం వరాలుగా పొందాడు. అదే విధంగా ప్రహ్లాదుడికి ముని రూపంలో ప్రత్యక్షమై ఆత్మజ్ఞానాన్ని బోధించాడు. ఇలా అనంత కరుణాసముద్రడై భక్తులకు జ్ఞానం, ఆనందం ప్రసాదించిందే దత్తాత్రేయ అవతారం. అందుకే అన్నమయ్య కూడా తిరుమల కొండపై ఏడుకొండల స్వామిలో దత్తాత్రేయుని దర్శంచుకుని కీర్తనలతో స్తుతించాడు. దత్తాత్రేయుని రెండో అవతారం శ్రీనరసింహ సరస్వతి. అంబ అనే భక్తురాలికి కుమారుడిగా ఆవిర్భవించిన రూపమిది. ఆ మహానుభావుడి మూడో అవతారం మాణిక్‌ప్రభు. దత్తుడి మరో రెండు అవతారాలు అక్కల్‌కోట మహారాజు, శిరిడీ సాయిబాబా. ఈ రెండు అవతారాల నుంచే దత్తావతారులు అవధూత మార్గాన్ని అనుసరించటం ఆరంభమైంది. అవధూత అంటే శరీరం మీద ఆచ్ఛాదనతో సహా లౌకిక బంధాలన్నీ వదిలిన సన్యాసి. అందుకే వీరి తల్లిదండ్రుల వివరాలు, పుట్టిన తేదీ, ప్రదేశం తదితర వివరాలు అలభ్యం. ఇది దత్తాత్రేయస్వామి అవతారలీల. □

ఆధ్యాత్మికం

# స్వీట్ పొటాటో బొబ్బట్లు



**కావలసినవి :** చిలగడదుంపలు-2 (మెత్తగా ఉడికించి, చల్లారాక, తొక్క తీసి.. కొద్దిగా పాలు కలిపి మెత్తటి గుజ్జులా చేసుకోవాలి) గోధుమ పిండి-ఒకటిన్నర కప్పులు, పసుపు-పావు టీ స్పూన్, నెయ్యి- 1 టేబుల్ స్పూన్, నీళ్లు-సరిపడా, బాదం, జీడిపప్పు-15 చొప్పున ఏలకులు-4, నెయ్యి-4 లేదా 5 టేబులన స్పూన్లు, బొంబాయి రవ్వ-పావు కప్పు, బెల్లం తురుము-అర కప్పు, ఉప్పు-చిటికెడు.

తయారీ విధానం : ముందుగా జీడిపప్పు, బాదం, ఏలకులు మిక్సీలో వేసుకుని మెత్తగా పొడిలా చేసుకుని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పెద్దబౌల్ తీసుకుని అందులో గోధుమ పిండి, ఉప్పు, పసుపు

- టేబుల్ స్పూన్ నెయ్యి వేసుకుని బాగా కలిపి కొద్దికొద్దిగా నీళ్లు పోసుకుంటూ చపాతీ ముద్దలా చేసుకుని 10 నిమిషాల పాటు మూతపెట్టాలి. ఇప్పుడు స్టవ్ ఆన్ చేసుకుని పాన్‌లో
- టీ స్పూన్ల నెయ్యి వేసుకుని అందులో రవ్వ వేసుకుని సుమారు 2 నుంచి
- నిమిషాల పాటు గరిటెతో తిప్పుతూ చిన్నమంట మీద దోరగా వేయించాలి.

అందులో చిలగడదుంప పేస్ట్ వేసుకుని గరిటెతో తిప్పుతూ.. మరో 2 నిమిసాలు ఉడకనివ్వాలి. అనంతరం బెల్లం తురుము వేసుకుని కలుపుతూ ఉండాలి. కాస్త దగ్గర పడిన తర్వాత జీడిపప్పు మిశ్రమం వేసుకుని కలపాలి. మరో టీ స్పూన్ నెయ్యి వేసుకుని తిప్పి.. ఒక బౌల్లోకి తీసుకుని చల్లారనివ్వాలి. అనంతరం గోధుమ పిండి ముద్దను చిన్న చిన్న నిమ్మకాయ సైజ్ బాల్స్‌లా తీసుకుని గిన్నెలా ఒత్తుకుని దానిలో కొద్దికొద్దిగా చిలగడదుంప మిశ్రమాన్ని పెట్టుకుని బాల్స్‌లా చుట్టుకోవాలి. వాటిపై కొద్దికొద్దిగా పొడి గోధుమ పిండి చల్లుకుంటూ చపాతీల్లా చేసుకుని నేతిలో దోరగా వేయించుకుంటే సరిపోతుంది. □

# అత్యద్భుతంగా




## 7 సంవత్సరాలలో యు.పి. పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతోంది

**ఉమ్మడి మిషన్‌తో ఏకీకృతం చేయబడి, 'డబుల్-ఇంజిన్' గ్రోత్ మోడల్‌కి నాయకత్వం వహిస్తూ, యు.పి. యొక్క కొత్త ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ మరియు ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ పాలసీ 2022 పెట్టుబడులు మరియు ఆదాయానికి కొత్త తలుపులు తెరుస్తోంది.**

యు.పి. పరిశ్రమలకు అసాధారణమైన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' వాతావరణాన్ని అందించగలిగింది మరియు దేశంలో 'సాధించే' రాష్ట్రంగా ర్యాంక్ పొందింది. ఉత్తరప్రదేశ్ యొక్క కొత్త పారిశ్రామిక విధానం, విధానాలను సరళీకృతం చేయడం. సమయానుకూలంగా మరియు పారదర్శకంగా పని చేయడాన్ని ప్రోత్సహించడానికి డిజిటల్ సిస్టమ్‌లను ప్రభావితం చేయడం మరియు ఉత్తమమైన మరియు అత్యంత ప్రతిస్పందించే సులభతర సేవలతో బెంచ్ మార్క్ చేయబడిన సమయానుకూల అనుమతుల ద్వారా రాష్ట్రంలో అనుకూలమైన వ్యాపార అనుకూల వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉత్తర ప్రదేశ్ నివేష్ మిత్రా యొక్క సింగిల్ విండో పోర్టల్ **(SWP)** ప్రస్తుతం రాష్ట్రాలు/**UT**ల **SWP**లలో అతిపెద్ద సింగిల్ విండో పోర్టల్‌లలో ఒకటి (37 విభాగాలకు చెందిన 454 కంటే ఎక్కువ సేవలను అందిస్తోంది)

2018లో, యోగి ఆదిత్యనాథ్ చర్యతో నడిచే ప్రభుత్వం పెట్టబడిదారుల సదస్సు ద్వారా రూ.4.28 లక్షల కోట్ల కంటే ఎక్కువ విలువైన పెట్టుబడి ప్రాజెక్టులకు పచ్చజెండా ఊపగా, 2023లో గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్ రూ.40 లక్షల కోట్లకు పైగా ప్రతిపాదిత పెట్టుబడిని చూసింది. అందులో రూ.10 లక్షల కోట్లు ఫిబ్రవరి 2024లో జరిగిన గ్రౌండ్ బ్రేకింగ్ వేడుకలో చేసినట్లుగా ఇది ఇప్పటికే మైదానంలోకి వచ్చింది. గత ఏడేళ్లలో, సుపరిపాలన, మౌలిక సదుపాయాల అభివృద్ధి మరియు విధాన సంస్కరణల ఫలితంగా రాష్ట్ర చిత్రం మారిపోయింది. వ్యాపారాలు మరియు పెట్టుబడులకు యు.పి. అగ్ర గమ్యస్థానంగా మారింది. రాష్ట్రంలోని ఫార్చ్యూన్ గ్లోబల్ 500 మరియు ఫార్చ్యూన్ ఇండియా 500 కంపెనీల నుండి ఎఫ్‌డిఐలతో పాటు పెట్టుబడులను ఆకర్షించడానికి రూ.250 కోట్ల తాజా బడ్జెట్ కేటాయింపు చేయబడింది.

## 7 సంవత్సరాలలో శక్తి వంతమైన ఉత్తరప్రదేశ్ 'డబుల్ ఇంజన్' ప్రభుత్వం



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522,.RNI No. 64863. Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act.